*Issued on 24-11-60*

Volume. IV

No. 4

10th March, 1960
(Thursday)
20th Phalguna 1881 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

---

CONTENTS

| | Pages |
|---|---|
| Adjournment Motion | |
| re: Water Scarcity in Ongole Municipality —Disallowed | 283-285 |
| Papers laid on the Table of the House | |
| Amendments to Rule 63 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957 | 285-286 |
| Budget for 1960-61—Voting of Demands for Grants | |
| Demand No. XXXV — Local Administration —Rs. 50,33,400 | |
| Demand No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works —Rs. 4,49,96,000 — Passed | 286-335 |
| Demand No. XXIII — Co-operation —Rs. 1,95,08,700 —Discussion not concluded | 335-379 |

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Fifty-first day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 10th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### ADJOURNMENT MOTION

*re : Water Scarcity in Ongole Municipality*

మిస్టర్ స్పీకర్ : ఒంగోలు నీటిసప్లైకి సంబంధించి ఒక అడ్జర్న్‌మెంటు మోషన్‌ను శ్రీ బి. వి. ఎల్. నారాయణగారు ఇచ్చారు. మంత్రిగారు ఇపుడే చెబుతారా ?

*పరిశ్రమలు, గృహనిర్మాణ, పురపాలకసంఘ శాఖలమంత్రి (శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి): అ ! ఈ నీటిపథకాన్ని గురించి ఎస్ ఇ , పబ్లిక్ హెల్తు గారు డిసెంబరు 18, 19 తారీఖులలో విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుతోసహా ఒంగోలు వెళ్ళి అక్కడ నీరు ఎట్లా సప్లై చేస్తామా అని విచారించారు. అక్కడ రైల్వే క్వారీవెల్ ఒకటి ఉంది. అది రైల్వేవాళ్ళది. వారి పర్మిషన్ కూడా తీసుకున్నాము. అందులోనుంచి ఇంచుమించుగా 20 వేల నుంచి 30 వేల వరకు గాలన్లనీరు పంపుచేయడానికి వీలున్నది అని అంచనా వేసాము. అది ఒకటే కాకుండా పవర్ హౌవుసు దగ్గర ఒక బావి ఉన్నది. దానిని ఇంకా లోతుచేసి 15 అడుగులు హారిజాంటల్‌గా ఓపెన్‌గాలరీ కొడితే కొంత వస్తుందేమో అని ప్రయత్నం చేసాము. పవర్ హౌవుసుదగ్గర బావి ఉపయోగకరంగా అగుపడినట్లు లేదు. అందువల్ల రైల్వేక్వారీ బావినుంచే 20 వేల క్యూసెక్కులనుంచి 30 వేల క్యూసెక్కులవరకు నీటిని సప్లై చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ అపుడే ఇంచుమించుగా 10 వేల అడుగులుగల గొట్టాలు క్రొత్తగా

వేసాము. అందులో 40 కుళాయిలుకూడా అమర్చినాము. ఇంకా ఇపుడు దానికి ఒక ఇంజన్ కావలసివచ్చింది—పంపింగ్ ఇంజన్ ఒకటి కావలసివచ్చింది. దానిని మన రూల్సుప్రకారం పర్చేజ్ డిపార్టుమెంటువారు కొని సప్లైచేయాలి. ఈ విషయం నిన్ననో మొన్ననో నాకు తెలిసింది. ఎమర్జన్సీ, వెంటనే నీరు సప్లై చేయాలి కనుక S. E. గారు quotations పిలిచి కంపెనీనుంచి కొని అమర్చి 20 వేల గాలన్లు సప్లైచేస్తామనే వారి కాగితం నాదగ్గరకు ఇంతవరకు రాలేదు. రానప్పటికీ వారు oral గా చెప్పినతరువాత ఎమర్జన్సీ విషయం కాబట్టి వెంటనే కొని అమర్చి సప్లైచేయాలని మేము oral గా ఉత్తరువు నిన్ననే చేసినాము. ఒంగోలు పట్టణానికి ఈ సంవత్సరమే కాకుండా ప్రతిసంవత్సరమూ కూడా ఎండా కాలంలో నీటి అవస్థ ఉంటూనే ఉంది. అందువల్లనే ప్రభుత్వం శాశ్వతంగా నీళ్ళ అవస్థను తప్పించాలని 34.89 లక్షల ఖర్చుతో ఒక పర్మనెంటు స్కీము, గుండ్లకమ్మనుంచి నీరుతెచ్చి సప్లై చేయడానికి ఒక క్రొత్త స్కీము శాంక్షన్ చేశాము 10½ మైళ్ళ దూరం మంచినీటిని పంపుచేయవలసి వస్తుంది. అందుకు 10½ మైళ్ళ గొట్టాలు సంపాదించాలంటే 5, 6 నెలలు పడుతుంది. దాల్మియా కంపెనీకి, ఐరన్ అండ్ స్టీలు కంపెనీలకు వాటిని సప్లయి చేయాలని ఆర్డర్లు place చేసాము. మేము చేయగలిగింది— గవర్నమెంటు కాని, గవర్నమెంటు సిబ్బంది కాని— అంతా చేస్తున్నాము. అడ్జర్నమెంటు మోషన్‌లో "the Government failed in this regard to take necessary action" అన్నారు. మేము తీసుకోవలసిన action అంతా తీసుకున్నాము. మెంబరుగారికి ఒకటి చెబుతాను. మునిసిపల్ వాటర్ సప్లయి ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. మునిసిపాలిటీవారు చూచుకోవాలి. అయినప్పటికిని ప్రజాసౌకర్యాలు కొంత చూడవలెననే ఉద్దేశంతో. డిసెంబరు 18, 19 వ తారీఖులనుంచే మా ఆఫీసర్లు తనిఖీచేసి ఎండాకాలంలో నీరు సప్లయిచేయడం ఎట్లా, season ను తప్పించడం ఎట్లా అని ఆలోచనలు చేశారు. ఇపుడు ఏదో నీళ్లు లేవని చెబుతారని అంతవరకు ప్రభుత్వం పలక్కుండా ఉందని చెప్పడానికి వీలులేదు. ప్రభుత్వం చాలా శ్రద్ధగా ఉందని మీద్వారా వారికి చెబుతున్నాను. 6 నెలల్లో 34 లక్షల పథకాన్ని complete చేసి అందుకు కావలసిన సామగ్రినంతా తెప్పించడానికి సిద్ధంగా ఉన్నాము. స్కూల్సు మూసివేస్తారని పేపర్లలో వుందని అంటున్నారు కాని నేను డైరక్టరుగారిని నిన్న అడిగితే 'మాకు అటువంటి రిపోర్టులేవీ రాలేదు' అన్నారు. బహుశా త్వరగా పనులు చేయించుకోడానికి ఇది ప్రాపగాండా అనుకుంటాను. ప్రజలు నీళ్ళకొరకు అవస్థపడుతున్నపుడు ప్రభుత్వం ఎప్పుడూ వెనుదీయదు. ఎంత ఖర్చైనా పెట్టి వీలైనంత త్వరగా నీటి బాధ

నుంచి తప్పించడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తామని తమద్వారా చెబుతూ ఈ అడ్జర్నమెంటు మోషన్‌ను నేను వ్యతిరేకిస్తున్నాను.

***Dr. B.V.L. Narayana (Ongole)**: I am not asking anything else. Every effort has been made and every help is being given, but at present, there is no water at all. You cannot get water even by pumps. The only remedy left now is to get water from Gundlakamma by emergency measures. For this, we want to approach the Military authorities. I met Mr. Menon and requested him to take necessary emergency steps. He advised me to ask the Muncipality to meet the expenses. The municipality is very poor. I request the Government to take action about it. The situation is very grave. It is not propoganda that I am saying all this. Even the District Collector has asked the local Tahsildar to go and see all the wells. The Tahsildar has given report. It is not for propoganda that I have brought this motion. It is only to stress the emergency. There is no other measure open except to request the military authorities to help us in this situation.

*Mr. Speaker*: Government have also said that they are as anxious or even more anxious than anybody else to help the people of Ongole. There is no question about it. So we need not go into anything else.

అదనంగా సైనికులచేత చేయించడం గురించి ఏమైనా proposal ఉన్నదేమో మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి: అది కూడా address చేయబడి ఉన్నది.

*Mr. Speaker*: The adjournment motion is disallowed

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### *Amendments to Rule 63 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957.*

**The Minister for Finance (Sri K. Brahamananda Reddy)*: Sir I beg to lay on the Table under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act 1957, a copy of the amendments to rule 63 of the Andhra Pradesh General Sales Tax Rules 1957

published at page 39 of rules supplement to Part I of the Andhra Pradesh Gazette dated the 18th February, 1960.

*Mr. Speaker :* Papers laid on the Table.

సరే. సవరణలు ఉంటే దానికి మామూలు procedure ఉంది.

బడ్జెటు చర్చకు గౌరవనీయులైన మంత్రిగారు సమాధానం ఇచ్చుటకు పూర్వం శ్రీ చౌదరి సత్యనారాయణగారు మాట్లాడతారు. (Pause) వారు లేరు. అడుగుతూఉంటారు, సమయానికి ఉండరు. ఇక గౌరవనీయులైన మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు.

## BUDGET FOR 1960-61—VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. XXXV—Local Administration - Rs 50,33,400*

### *DEMAND No. XXXVI—Community Development Projects, National Extension Service and Local Development Works - Rs. 4,49,96,000*

*ప్రణాళికలశాఖామంత్రి (శ్రీ పి. రంగారెడ్డి): అధ్యక్షా, గత రెండు రోజులుగా సమాజ అభివృద్ధి, స్థానిక స్వపరిపాలన డిమాండులపైన చర్చ జరుగుతున్నది. అన్ని పక్షాలనుంచి 26 మంది సభ్యులు యీ చర్చలో పాల్గొన్నారు. అనేకమైన సముచితమైన సలహాలనుకూడా సభ్యులు ఇవ్వడం జరిగింది. వారందరికి నా కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. ఆఖరున వారు చెప్పిన ప్రత్యేక సమస్యలు ఏవైనా ఉంటే ఒక్కొక్క సమస్యపైన సమాధానం చెబుతాను. కాని దానికంటె ముందుగా ఒక ప్రత్యేకమైన విషయాన్ని, ఆ విషయం ఎక్కువగా ఇప్పుడు చర్చ జరగకపోయినా ప్రశ్నల సందర్భంలోను, సాధారణ చర్చ జరిగిన సందర్భంలో కూడా ఈ సభలో చర్చించడం జరిగింది. అదే మూడవ పంచవర్ష ప్రణాళిక విషయం. సహజంగా సభ్యులు మూడవ పంచవర్ష ప్రణాళిక యొక్క స్వరూపం ఏమిటి? మన ప్రభుత్వంవారు ఏమి ఆలోచనలు చేస్తున్నారు? అనే అంశాలను తెలుసుకోవాలనే కుతూహలం ఉండడం మంచిదే. దానిని వారు పలుమారులు ఇక్కడ వ్యక్తపరచడంకూడా జరిగింది. అందువలన తొలుత నేను ఆ విషయాన్నిగూర్చి ప్రస్తావనచేస్తాను. మూడవ పంచవర్ష ప్రణాళిక స్వరూపమును తీర్చి దిద్దడానికి కేంద్రప్రభుత్వము, ప్లానింగు కమీషను కొన్ని మాసాలక్రితమే 15 working groups గా ఏర్పడి మొత్తం దేశానికి అంతటికీ కూడా మూడవ పంచవర్షప్రణాళిక స్వరూపాన్ని తయారు చేయడానికి

మొదలుపెట్టినారు. వారు అక్కడ ప్రారంభించిన సమయములోనే మన రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు కూడా "మీ రాష్ట్ర ప్రణాళికలు తయారు చేసుకోడానికి ఉపక్రమించవలసినది" అని సలహా చెప్పడం జరిగింది. దానిమీద వివిధ శాఖలకు సంబంధించిన కార్యదర్శులు, వివిధ డిపార్టుమెంటులకు చెందిన Heads of the Departments, వీరందరూ కూర్చుని 13 working groups గా ఏర్పడి ప్లానుయొక్క స్వరూపమును తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేసినారు. మొత్తం అన్ని శాఖలకు సంబంధించిన ప్లాను వారు తయారుచేసినది 560 కోట్ల రూపాయిలవరకు మన రాష్ట్రమునకు సంబంధించినంత వరకు వచ్చింది. తరువాత ఈ560 కోట్ల ప్లానును మన ఆర్థికమంత్రి ఇతరమంత్రులు, కార్యదర్శులతో కూడా చర్చచేయడం జరిగింది జరిగినప్పుడు మన resources ను దృష్టిలో పెట్టుకొని ఇవన్నీ ఆలోచించిన అనంతరము బహుశా మనం 478కోట్లవరకు వెళ్ళడం ఉచితంగాఉంటుందే మోనని వారు అభిప్రాయపడడం జరిగింది. అటుతరువాత 478 కోట్ల ప్లానును రాష్ట్రప్లానింగు అడ్వయిజరీకమిటీ ముందుకు తీసుకొని రావడం జరిగింది. రాష్ట్రప్లానింగు అడ్వయిజరీ కమిటీలో యీ సభలోనుంచి వచ్చిన సభ్యులు ఉన్నారు. అందరు మంత్రులు ఉన్నారు. వారే కాకుండా మన పార్లమెంటు సభ్యులు కొందరు, వారితోపాటు మన రాష్ట్రంలో అనేక విషయాలలో నిపుణులుగా ఉన్నవారిని, అనుభవజ్ఞులుగా ఉన్నవారిని ఆ ప్లానింగు కమిటీలో ఉంచి వారి సలహాలు తీసుకోవడం కూడా జరిగింది. ఆ సలహాలు తీసుకునే సందర్భంలో యీ ప్లానుని నాలుగు సబ్-కమిటీలముందుకు పంపించి మరింత వివరంగా దానిపైన ఆలోచన చేస్తే బాగుంటుందనే సలహా వచ్చింది. ఆ మేరకు నాలుగు సబ్-కమిటీలను ఏర్పాటు చేసుకున్నాము ఆ నాలుగు సబ్-కమిటీలు గత మాసంలో సమావేశమై ఒక నిర్ణయానికి రావడం జరిగింది. అనేక విషయాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు మనప్లాను 509.21 కోట్లవరకు ఉంచవలసి ఉంటుందని వారు అభిప్రాయం చెప్పడము జరిగింది. ఇది ఇంతవరకు ఈ విషయంపై జరిగినటువంటిది. దీనిని దృష్టిలోపెట్టుకుని మన Resources Committee కూడా రేపు సమావేశం అవుతున్నది. వారుకూడా ఆలోచన చేసిన తరువాత తిరిగి మరొక పర్యాయం ప్లానింగు అడ్వయిజరీ కమిటీ ముందుకు కూడా తీసుకొనిరావాలని అనుకుంటున్నాము. ఈలోపుగానే నేను, ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు, మేమందరము కూడా 19 వ తేదీన నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ సమావేశానికి వెళ్ళుతున్నాము. అక్కడికి వెళ్ళినప్పుడు అక్కడవారు ఏవిధంగా ఆలోచిస్తున్నారు, వారు చెప్పబోయే అభిప్రాయాలు కూడా తెలుసుకున్నతరువాత ఇక్కడ అంతిమ నిర్ణయానికి రావడానికి వీలుంటుందేమోనని అభిప్రాయపడుతున్నాను. కాని ఇంతలో కొంతమంది గౌరవ సభ్యులు నేను గాని, ఆర్థికమంత్రి గాని అక్కడక్కడ చేసిన

ఉపన్యాసములను ఇదేదో మన స్టేటు ప్లానును హెచ్చుగా రావలసినదానిని అంటే మనకు resources లేవనో, technical personnel లేరనో మనం ఇవింతా పూర్తిచేసుకోగలుగుతామా అనేటటువంటి భయసందేహాలతో దీనిని తక్కువచేయడానికి ఆలోచనలు చెస్తున్నారేమో అనే విధముగా పొరపాటు అభిప్రాయము కూడా సభ్యులలో కలిగినట్లు ఉంది.

దానికి సంబంధించి కొన్ని figures తమ ముందు పెట్టాలని నేను అనుకొంటున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రైవేటు సెక్టారు, పబ్లిక్ సెక్టారు కలిపి రు. 7,200 కోట్లకు తయారైనది దానిలో మొత్తం దేశానికి అంతా పబ్లిక్ సెక్టార్‌కు రు. 4,800 కోట్లు వుంచబడింది పబ్లిక్ సెక్టారులో సెంట్రల్ సెక్టారుకు స్టేటు సెక్టార్ తీసికొన్నప్పుడు సెంట్రల్ సెక్టారుకు రు. 2,593 కోట్లు వుంచబడింది. అంటే స్టేటు సెక్టారుకు మిగిలింది రు. 2,207 కోట్లు మాత్రమే ఆ రు. 2,207 కోట్ల నుండి మన రాష్ట్రానికి రెండవ పంచవర్షప్రణాళికలో రు 175.74 కోట్లు కేటాయించబడింది. ఆ figures ను దృష్టిలో పెట్టుకొన్నప్పుడుమనమూడవ పంచవర్ష ప్రణాళిక ఏ విధంగా వుంటుందో వూహించుకోవచ్చు. అది అందరకు తెలిసిన విషయమే. పార్లమెంటులో చర్చకు వచ్చింది. మూడవ పంచవర్ష ప్రణాళిక యొక్క స్వరూపము public and private sectors కు కలిసి రు. 9,950 కోట్ల వరకు వుండబోతున్నది దానిలో పబ్లిక్ సెక్టారుకు రు. 5,950 కోట్లవరకు వుండబోతున్నది. పబ్లిక్ సెక్టారుకు రు. 5,950 కోట్లు వున్నప్పుడు దానిని Central sector, State sector గా divide చేసినపుడు Central sector కు రు. 3,500 కోట్ల వరకు వుండబోతున్నది. మిగిలిన మొత్తమును state sector గా తీసికొన్నప్పుడు బహుశా మనం 350 కోట్ల కంటే హెచ్చుపోవటానికి వీలుండదేమోనని అభిప్రాయపడుతున్నాం. Central sector లో మనకు రావలసినది లెక్క వేసినపుడు మన population బట్టికాని, లేదా ఇతర రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని చూచినా కాని మన state కు 1/11 భాగం న్యాయంగా రావలసివుంది. అందువల్ల 320 కోట్ల వరకు రావచ్చును. అంటే state sector లో మన రాష్ట్రానికివచ్చే 350 కోట్లు సెంట్రల్ సెక్టార్ నుండి మనకువచ్చే భాగం— అంటే 320 కోట్లు అంతా కలిపి దాదాపు 650 కోట్లు లేక యింకా కొద్ది ఎక్కువో వచ్చే అవకాశం వున్నది. ఈ విషయం గౌరవసభ్యులు గమనిస్తారని అనుకొంటున్నాను. సెంట్రల్ సెక్టార్‌కు సంబంధించి కూడ ఒక విషయం చెప్పాలి. రెండవ ప్లానులో సెంట్రల్ సెక్టార్‌కు 2,593 కోట్లు వుంది. దానిలో మన state కు న్యాయంగా 243 కోట్లు రావలసి వున్నది. కాని సెంట్రల్ సెక్టారు అన్నప్పుడు అది ప్రతి state కు పంపకం చేయాలనికాదు. మొత్తం దేశం అంతకు

సంబంధించిన అనేక పెద్ద ప్రణాళికలకు- స్టీల్ ఫ్యాక్టరీలకు, ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకి, యాటమిక్ ఎనర్జీకి సంబంధించినవాటికి— అది వినియోగించబడుతుంది. అందువల్ల సెంట్రల్ సెక్టారులో ఇదమిత్థంగా ఇంత మొత్తం వస్తుందని చెప్పటం కష్టం. వారు వేసుకొన్న అనేక పథకాలకు వినియోగింపవలసి వుంటుంది. ఆవిధంగా 243 కోట్ల రూపాయల విలువచేసే పథకాలు మన రాష్ట్రమునకు చెందవలసి యున్నది. కాని మనకు నిజంగా ఇంతవరకు 27 కోట్లకంటె దాటటంలేదు. లేదా 30 కోట్లవరకు రావచ్చు. అంతేకాని మనకు జరగవలసిన న్యాయం, సెంట్రల్ సెక్టారులో మనరాష్ట్రానికి రావలసిన పథకాలకు రావటం లేదేమోననిపిస్తున్నది బహుశా ఇక్కడ వసతులు లోపించాయని అనుకొంటే అనుకోవచ్చు కాని మనకు వున్న మినరల్ రిసోర్సెస్ దృష్టిలో పెట్టుకుంటే వారు ఎన్నో పథకాలు వేసివుండవచ్చు. కాని ఏమైనప్పటికీ మూడవ పంచవర్ష ప్రణాళికలో దానిని కాంపెన్‌సేట్ చేసుకోవటం అవసరమని అనుకొంటున్నాను, మూడవ పంచవర్ష ప్రణాళికలో మనకు state sector లో వచ్చేది కాకుండా Central sector క్రింద 320 కోట్ల వరకూ మనకురావలసివుంది. అందుచేత మనం ముందుగానే జాగ్రత్తగావ్యవహరించి మన రాష్ట్రంలో వున్న raw meterials ను, ఇతర వసతులను వారికి తెలియచేసి దానిని రాబట్టటానికి ప్రయత్నం చేయవలసివుంది.

శ్రీ జి ఎల్లమందారెడ్డి (కవిగిరి): సెంట్రల్ సెక్టార్ నుండి మనరాష్ట్రంలో ఫలానా, ఫలానా వాటిని కేంద్రప్రభుత్వం చేయాలని మన ప్రభుత్వం అడిగితే బాగుంటుందేమో ?

శ్రీ పి రంగారెడ్డి : ఆ విషయానికే వస్తాను. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 140 కోట్లవరకు spill over schemes పూర్తి చేసుకోవలసి వుంది. ఇరిగేషన్‌కు, నీటి పారుదలకు 97.2 కోట్లు మనం spill-over schemes క్రింద ఏర్పాటు చేశాము. Power Schemes క్రింద 19 34 కోట్లు వినియోగింపవలసి ఉన్నది యింకా ఇతరమైన చిన్న విషయాలు వున్నాయి. మనకు వున్న అవసరాలు హెచ్చుగా వున్నాయి. Central sector లో spill-over schemes కు 140 కోట్లు పోయినట్లయితే యింకా ఇరిగేషన్‌కు, పరిశ్రమలకు, వ్యవసాయిక వెల్‌ఫేర్ స్కీమ్సుకు మనం కొంత ఖర్చుపెట్టవలసి ఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టును, ఫలానా ఇండస్ట్రీని, ఫలానా ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని, ఫలానా ప్రాజెక్టును Central Sector లోనికి తీసుకోవాలని కేంద్రానికి చెప్పాలనే అభిప్రాయం మాకు వుంది. ఆహారానికి సంబంధించినంత వరకు మన రాష్ట్రం సర్‌ప్లస్ అనే చెప్పవచ్చును. "30 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలను కల్పించి యింకా ఆహారోత్పత్తి అధికం చేయాలనే

ఉద్దేశం మాకు వున్నది. అప్పుడు ఆహార పదార్థాలకు లోటైన ప్రాంతాలకు పంపటానికి వీలుంటుంది. అలా జరగటానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టును State Project గా కాకుండా National Project గా తీసికోవాలి లేకపోతే మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవటం కష్టమవుతుంది" అనే అభిప్రాయాన్ని ప్లానింగ్ కమిషన్ వారికి, కేంద్రప్రభుత్వానికి తెల్పి వారిని అంగీకరింపచేయాలనే అభిప్రాయం మాకు వున్నది. ఈ విషయాన్ని సభవారు పూర్తిగా ఆమోదిస్తారని నేను విశ్వసిస్తున్నాను.

మరొక విషయము ఉన్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో Central Sector లో మనకు వచ్చేవి రు. 248 కోట్లు. అందులో మనకు actual గా వచ్చింది 30 కోట్లు మాత్రమే. అది దృష్టిలో పెట్టుకున్నప్పటికినీ కనీసము 60 కోట్లు తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద నాగార్జునసాగర్ కోసము ఖర్చు చేసిన విషయాన్ని Central Sector కు తీసుకుని పోవడము న్యాయముగ కనబడుతుంది. అందువల్ల దానికోసము ప్రయత్నము చేయాలని అనుకుంటు న్నాము. ఏమైనప్పటికినీ దానికి అంతిమ స్వరూపము ఇంకా తెలియదు. వచ్చే 19 వ తేదీన National Development Council meet అవుతుంది. అందులో ఈ విషయాలను గురించి చర్చకు రావచ్చును. అప్పుడు ఈ విష యాలు అన్నీ చెప్పి సాధ్యమైనంతవరకు మనకుకూడ ఎలాంటి లోపము రాకుండా చేసుకోగలుగుతాము అని విశ్వాసము ఉన్నది. సభ్యులు ఎక్కడనో, ఏదో మాట్లాడుతూ మనకు reserve లేదు, మనకు technical personnel లేరు అని అనుకుంటున్నారు. అలాంటి అభిప్రాయము ఉండవలసినపనిలేదు. కాని ఒక్క ప్రధానమైన విషయము దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. తృతీయ ప్రణాళికలో మనయొక్క share ఏ విధముగ meet చేయగలము అనే అభిప్రాయముకూడ ఉండాలి. మన share meet చేయవలసివచ్చినప్పుడు మనము పెద్ద plan తెచ్చుకుని మన quota పూర్తిచేసుకోటానికి additional taxation వగైరాలు వేద్దామనే పరిస్థితి రాకుండా మనము ఎంతవరకు వెళ్ళగలమో అప్పుడు ఆలోచించుకోవలసి ఉంటుంది. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకుని సక్రమమైనటువంటి, సంపూర్ణమైనటువంటి న్యాయము కలుగ జేసే తృతీయ ప్రణాళిక తయారు చేసుకోగలమని నేను విశ్వసిస్తున్నాను. ఈ ప్లాను తయారుచేయడములో మన State కు సంబంధించినంతవరకు ఒక అభిప్రాయము కూడ ఉన్నది. అనేక రూపములలో మన State లో Plan తయారు అవుతున్నది. ఒకటి Central Sector Schemes. మన రాష్ట్రములో కేంద్రప్రభుత్వమువారే plan నిర్ణయించి, వారే నేరుగా పనులు చేయించేవి Central Sector scheme అని చెప్పాను. ఇంతే

కాకుండా Central Government వారే కొన్ని schemes ను నిర్ణయించారు. వారే అవి implement చేయబోతున్నారు అవికూడ మనము దృష్టిలో పెట్టుకోవాలి. ఇదిగాక మనకు Central Statutory Board అని ఉన్నది. Khadi Board అని ఉన్నది. Handloom Board అని ఉన్నది. Handicrafts Board అని ఉన్నది ఇలాంటివాటి క్రింద మొత్తముమీద దేశము అంతటికీ ఎంత నిర్ణయించుకోవాలి? దానిలో మనయొక్క అవసరాలకు వారు ఎంత నిర్ణయిస్తారు? అనేదికూడ తెలుసుకోవలసి ఉంటుంది కాని మన State Plan కు సంబంధించినంతవరకు ఈసారి మనకు spill-over schemes కు లేకపోతే ఇంకా హెచ్చుగా Irrigation కు, Electricity కి, Agriculture కు, Social services కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోగా యిప్పుడు కొత్తగా మనము చేసుకున్నటువంటి decentralization programme క్రింద local plan లాంటిది ఒకటి మనము నిర్ణయించుకోవాలి అనే అభిప్రాయము కూడ ఉన్నది. ఇప్పుడు వివిధ గ్రామాలలో పంచాయితీలు ఏర్పడినవి. తృతీయ పంచవర్షప్రణాళికలో జిల్లాపరిషత్తులు, పంచాయితీసమితులు ఏర్పాటు చేసుకున్నాము. అందువల్ల మొత్తముమీద యీ రాష్ట్రములో State Departments వారు implement చేసే schemes కాకుండా మనము జిల్లా స్థాయికి వెళ్ళినప్పటికినీ, జిల్లా పరిషత్తుల తరువాత బ్లాకు స్థాయికి వెళ్లేటప్పటికి ఈ పంచాయితీసమితుల వారు, ఎక్కువగ వారియొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారి ప్లాను వారే తయారుచేసుకునేటట్లుగా, ఈ అయిదు సంవత్సరములు తయారు చేయాలని అభిప్రాయము. మొత్తముమీద ఈ అయిదు సంవత్సరాలలోను మన Stateకు సంబంధించిన ప్లాను క్రింద ఉండే కార్యక్రమాలకు అన్నింటికీ ఒక local plan తయారు చేసుకుని దానికి క్రింద ఇన్నికోట్లు అని నిర్ణయించి పనులు సాగించాలని అభిప్రాయము. ఇదేవిధముగ రాష్ట్రములో ప్రతి జిల్లాకు అక్కడ ఉన్న జనాభాదృష్ట్యా వారికి ఉండే అవసరాలదృష్ట్యా మీరు ఎంత అయితే యివ్వగలుగుతారో దానికి తగినట్లుగా మీయొక్క reserves ను దృష్టిలో పెట్టుకుని దానిని పంచాయితీసమితులు, జిల్లాపరిషత్తులు ప్లాను కార్యక్రమములు ఎవరివి వారే draft చేసుకునే విధముగ చేయాలని ఉద్దేశ్యము. దానికి దాదాపు అరవై, డెబ్బైకోట్లవరకు కూడ ఏర్పడాలని ఒక అభిప్రాయము ఉన్నది. ఇవే మన ప్లానుకు సంబంధించిన విషయాలు.

తరువాత గ్రామాలలో పంచాయతీల విషయము మనవి చేస్తాను. ఇప్పటికి మన రాష్ట్రములో 14,286 పంచాయితీలు ఉన్నవి. వీటి అన్నింటికీ ఎన్నికలు జరుపుకున్నాము. తెలంగాణాలో ఇంకా పాత పంచాయితీలు 1137 యింకా ఎన్నికలు జరగకుండా ఉన్నవి. అధ్యక్షా, అనేక సందర్భాలలో తెలంగాణాలో

కూడ పంచాయితీ ఎన్నికలు జరపవలెనని చెప్పడం మీరు వింటూనే ఉన్నారు దానిపైన ప్రభుత్వం కొంత పరిశీలన, ఆలోచన చేసింది. తెలంగాణాలో ఎన్నికలు జరపకూడదు. ఆలస్యం చేయాలని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యము ఎన్నటికీ కాదు. ఇంతవరకు ఎన్నికలు జరపకుండా ఉంచటానికి వేరే కారణములున్నవని కాదు. దానికి technical గా వచ్చిన యిబ్బందులవల్ల ఆలస్యము జరిగింది ఏమయినప్పటికి అంతిమ నిర్ణయంకోసం Local Administration మంత్రిగారితోను, ఇతర మంత్రులతోను సంప్రదించాను. చిట్టచివరికి సత్వరముగ ఎన్నికలు జరపాలనే నిర్ణయానికి వచ్చాము. కాని తెలంగాణాలో ఎన్నికలు జరపటానికి యాక్టులో కొన్ని చిన్నచిన్న సవరణలు చేయవలసియున్నది అందులో ఎక్కువ వివరాలలోనికి పోకుండా, సవరణచేయటానికి సిద్ధమే. అధ్యక్షులవారు ఒప్పుకొంటే మీ అందరు అనుమతి ఇస్తే, ఈ సెషన్ పూర్తి అయ్యేలోపుగానే దానికి ఒకటి రెండు గంటలు కూర్చుని పూర్తిచేసుకుందాము అది Regional Committee ఎదుటకు కూడ పోవలసి యుంటుంది. కాని తెలంగాణా సభ్యులందరు ఏకీభవిస్తే, Regional Committee ఎదుటకు పోనవసరము లేదని ఒప్పుకుంటే, దానిని పూర్తిచేసుకోవచ్చు. చిన్న సవరణతో అది పూర్తి చేసుకుందామని ప్రభుత్వముయొక్క సంకల్పము. గత ఎన్నికలు జరిగిన సందర్భములో కొంతమందికి disqualifications అనవసరముగా తీసుకుని వచ్చారనే వాదనకూడ వచ్చింది. కనుక ఆ విషయములోకూడ ఒక చిన్న సవరణ తీసుకుని వచ్చేముందు మీ అందరుకూడ ఆలోచించి మీ అభిప్రాయము తెలియజేస్తే మంచిది ఈ disqualifications ఇదివరకు బలూత్‌దార్, సేత్ సింధీ, అసల్‌దార్ అనేవారికి వర్తించాయి. ఇప్పుడు ఈ సవరణతో అవి వారికి కూడ వర్తించకుండా చేయాలని అభిప్రాయము. వారితోబాటు గ్రామాలలో పటేలు, పట్వారీలకు పెత్తందార్లకుకూడ ఈ disqualifications పెట్టారు కాని ఎవరైతే duty చేస్తున్నారో వారికి మాత్రము ఈ disqualifications ఉంటాయి. మిగిలినవారికి లేకుండా చేయాలని ప్రభుత్వముయొక్క సంకల్పము. అందుకు ఒకసమగ్రమైన సవరణతో ఈ సెషన్ పూర్తి అయ్యేలోగానే మనము ఆ సవరణబిల్లును పూర్తిచేసుకోగలిగితే, అది జరిగిన మూడు మాసాల లోగా అన్నిపంచాయితీలకు ఎన్నికలు జరుపుకోగలుగుతాము. వాటికి కావలసిన delimitations తో సహా అన్నికూడ సిద్ధముగ ఉన్నవి. అయితే తెలంగాణాలో కావాలనే పంచాయతీ ఎన్నికలకు ఆలస్యముగ డబ్బు ఖర్చుచేస్తున్నారనే అభిప్రాయము దూరము చేసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : దానికి ఏ మధ్యాహ్నమో చర్చించుకుందాము. మీరు త్వరలో బిల్లును పబ్లిషు చేయండి. చూద్దాము. ఎన్నికలు జరపడము అందరికీ కావలసిన విషయమే కదా.

శ్రీ పి రంగారెడ్డి: అదేనండి చెబుతున్నాను. ఈ ఎన్నికలు జరిపించే విధానమును గురించి ఒక్కవిషయము మనవిచేయవలసి యున్నది. ఎన్నికలు జరపడములో Secret Ballot పద్ధతి అవలంబించాలని గౌ. సభ్యులు కోరుతున్నారు ఈ సంగతి ఒక ప్రతిపక్షమే కాదు. అన్నిపక్షములవారు చెబుతున్నారు అది నిజమే, న్యాయమని కూడ అనుకుంటాను అయితే అందులో కొన్నికష్టములు ఉన్నవి. అదికూడ సభ్యులు తెలుసుకోవడము అవసరము. Secret Ballot పద్ధతి పెట్టేటట్లయితే, ఆ విధానము Class I పంచాయతీలకు Notified Panchayats కు మాత్రమే వర్తించేటట్లు చేశాము. కాని అన్ని రకాల పంచాయతీలకు కూడ ఇదే విధానము అవలంబించాలంటే, డబ్బు ఖర్చు అనేది కూడ ఆలోచించాలి. (Interruption).

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): తెలంగాణాలో Secret Ballot పద్ధతే ఉన్నదని వింటున్నాము

శ్రీ పి రంగారెడ్డి. నిజమే కావచ్చు. Secret Ballot పద్ధతి పెట్టేదానికంటే మరొకవిధముగా Colour Box System గాని, Symbol Box System గాని ఏదో ఒకటి పెట్టి. అన్నివార్డులలోను ఇన్ని candidates అని పెట్టితే ఇది చాలావ్యయముతో కూడుకున్న విషయమేమో అనుకుంటాను. సభ్యులు కూడ కొంత ఆలోచించవలసి ఉంటుంది పంచాయతీలు ఈ వ్యయము పెట్టుకోవడము మంచిదా అనే ఆలోచన ఉన్నది.

*శ్రీ ఎమ్. నాగిరెడ్డి (మాచెర్ల): అధ్యక్షా, మంత్రిగారు ఇది వ్యయముతో కూడుకున్న సమస్య అని అంటున్నారు. కాని ఒక్క ballot papers printing చేయడము తప్ప మరెక్కువ ఖర్చు ఏమి ఉంటుంది. Polling Officers వస్తారు. ఇంతకంటె ఎక్కువఖర్చు చేసేది ఏమివుంటుందో మంత్రిగారువివరిస్తారా?

మిస్టర్ స్పీకర్: అదికాదు. Ballot పెట్టెలు అనేవి లేకుండా ఒక కాగితముమీద క్రాసుమార్కు పెట్టటం, లేనివాటికి పేరుచెప్పడం అనే పద్ధతి పెట్టితే బాగాఉంటుందేమో అనేది మంత్రిగారి ఉద్దేశ్యము. అది discipline కు conducive గా కూడ ఉంటుందేమో!

శ్రీ పి. రంగారెడ్డి: అదే నా అభిప్రాయముకూడా. అట్లా కాకుండా, ఎంత ఖర్చుఅయినా సరే, Secret Ballot System యే ఉండాలి అని అంటే, అందుకు నాకేమి అభ్యంతరము లేదు. దానిని గురించి ఆలోచించాలనే చెబుతున్నాను. కాని ఒక్కవిషయము ప్రతిఒక్క candidate కు కూడ ఒకపెట్టె నేర్పాటుచేసి, ఇక్కడ మన ఎసెంబ్లీలో Parliament by-elections జరిపిన సందర్భములో ఒకేపెట్టెను పెట్టి, ఒక్కొక్క candidate కు ఒక symbol ఇచ్చి

మార్కు చేసే పద్ధతిని అవలంబించేట్లుగా చేస్తే మంచిదేమో ననుకుంటాను. దానికి ఎక్కువ పెట్టెలు అవసరము ఉండవు. ఒకటే పెట్టె చాలు. పైగా అది చాలా simplified method గా కూడా ఉంటుంది. ఆ విధంగా చేసినట్లయితే ఖర్చు తగ్గుతుంది అనుకుంటాను. ఏమైనప్పటికీ జాగ్రత్తగా పునః పరిశీలన చేయించి, రాబోయే Integrated Panchayat Act లో దీనిని గురించి మనం నిర్ణయం చేసుకోవచ్చు. అదే న్యాయమైనదని సభ్యుల యొక్క అభిప్రాయం అయినట్లయితే దానిని సుహృద్భావంతో ఆలోచిస్తానని నేను చెబుతున్నాను. వేలకొలది పంచాయితీలను మనం ఏర్పాటు చేసుకున్నాం. పంచాయితీల యొక్క బాధ్యతలను హెచ్చు చేస్తున్నాము. పంచాయితీలకు ఉన్న financial resources ఏమిటి అని కొంతమంది సభ్యులు అడగడం జరిగింది. Existing revenue resources of the Panchayats ఏమిటి అంటే వారు house tax వేసుకోవచ్చు. Profession tax వేసుకోవచ్చు. Licence fees తీసుకోవచ్చు. Landlord local cess ఉన్నది. Surcharge on stamp duty, or transfer of property ఉన్నది. ఇంకా miscellaneous revenues క్రింద fisheries వల్ల, పోరంబోకులు అక్కడ ఉండేటటువంటి ఫలసాయంమీద కొంత ఆదాయం వస్తూ ఉన్నది. ఇందులో ఎన్ని సక్రమంగా వర్తింప చేస్తున్నాము, వీటన్నిటివల్ల ఆదాయం వస్తున్నదా అన్ని పంచాయితీలకు అంటే అది వేరే విషయం కొన్నిచోట్ల రాకపోవచ్చు. కాని వారు అమలులో పెట్టినట్లయితే వీటన్నిటివల్ల ఆదాయం వచ్చేదానికి వీలు ఉన్నది. పంచాయితీ సమితి, జిల్లా పరిషత్ Act క్రింద ఆ rules క్రింద పంచాయితీలకు, ఆ పంచాయితీలో ఉండే ప్రతి మనిషికి 25న. పై.ల చొప్పున లెక్కవేసి వారి కార్యక్రమంకొరకు అధికంగా యిస్తూ ఉన్నాము. దానికే మొత్తం 65 లక్షలు కాబోతున్నది. Equalisation fund అని ఏర్పాటుచేసి జిల్లాపరిషత్‌లద్వారా ఏ యే పంచాయితీలకు అవసరం ఉంటుందో వాటికి ప్రతి మనిషికి 25 పైసల వంతున లెక్కవేసి యివ్వడానికి ఏర్పాటు చేస్తున్నాము. పంచాయితీ సమితికూడ grants యివ్వవచ్చు. దానిక్రిందకూడ పంచాయితీలకు కొంత ధనం లభిస్తుంది. ఇంకా సభ్యులు చర్చలో నీరా షాప్స్‌కూడ auction వేసి పంచాయితీ సమితులకు యిప్పించండి, వాటియొక్క పరిపాలన వాటిపైన అజమాయిషీ యివన్నీకూడ న్యాయంగా కట్టుదిట్టంగా జరగడానికి వీలు ఉన్నది, దానివల్ల వచ్చే ఆదాయంకూడ స్థానికంగా ఉండే ఆ పంచాయితీ సమితికో, పంచాయితీకో వస్తుంది కనుక అది మంచిది, ఆలోచించండి అని సలహా చెప్పినారు. ఈ విషయమై యిదివరకే ఆర్థికమంత్రిగారు "మేము ఆలోచన చేస్తాము. ఆలోచన చేయవగ్గ విషయమే"నని జవాబు చెప్పినారు.

నేను అంతకంటె యింకొక అడుగు ముందుకుపోయి చెబుతాను. దీనియొక్క సాధకబాధకాలు ఏమిటి? ఎట్లా చేయవలసి ఉంటుందో పరిశీలన చేయవలసిందని ఆ శాఖకు సంబంధించిన Secretaries కు యిదివరకే చెప్పడం జరిగింది. వారు ఆలోచన చేసి త్వరలోనే cabinet కు ఒక report యివ్వబోతారు. దానిని పరిశీలన చేసిన తరువాత ఈ విషయమై అంతిమ నిర్ణయం తీసుకొనడం బాగుంటుందేమో ననుకుంటాను ఏమైనప్పటికి సభ్యులు అదే న్యాయమైనది, ఆ విధంగా జరగాలని అనుకున్నప్పుడు ఆక్షేపణ ఉండనక్కరలేదు. దానిలో ఉండే కష్టనిష్ఠురాలు ఏమిటో ఆలోచించుకుంటాము.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోనగిరి): నీరా సొసైటీలు Prohibition ఉన్న ప్రాంతాలలోనే వర్తిస్తుందనుకుంటాను ఆ విషయం అక్కడ ఆలోచిస్తున్నప్పుడు prohibition లేని ప్రాంతంలో దీనికి బదులుగా ఏమి compensate చేస్తారో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి: అక్కడ చేసినప్పుడు యిక్కడకూడ సహజంగా ఆలోచన చేయవలసి ఉంటుంది.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: అక్కడ నీరా సొసైటీలు యిచ్చినట్లయితే, అబ్కారీ ఆదాయంలో కొంత భాగం యిక్కడ కూడ గ్రామ పంచాయితీలకు యిచ్చే ఏర్పాటు గురించి ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ పి. రంగారెడ్డి: గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్నిగురించి ఆలోచించవలసి ఉన్నది. అక్కడ యిచ్చినప్పుడు యిక్కడ కూడ ఆ claim వస్తుంది. ఆ claim వచ్చినప్పుడు ఏమి చేయవలసి ఉంటుందో, దానిమీద వచ్చే టటువంటి ఆదాయాన్ని వాళ్ళకు యిచ్చినప్పుడు వచ్చే యిబ్బంది ఏమిటో, అవన్నీ సమగ్రంగా ఆలోచించమని సెక్రటరీస్‌కు చెప్పడం జరిగింది. వారు ఆలోచిస్తున్నారు. పోరంబోకులు మొదలైనవన్నీ పంచాయితీలకు transfer చేయడంలేదు. అవి పంచాయితీలకు రావలెనని పంచాయితీ చట్టంలోనే ఉన్నది. ఉన్నవి కూడ వారు ఉపయోగించడానికి వీలులేకుండా అనేక ప్రతిబంధకాలు కల్పిస్తున్నారు అని చెప్పినారు. నేను అది పరిశీలనచేసినాను. ఇది చాల న్యాయమైన వాదన. నిజంగా ఎప్పుడో చేసి ఉండాల్సింది. కొంత ఆలస్యం జరిగిందని నేను అంగీకరిస్తున్నాను. ఇక ముందైనా ఆలస్యంలేకుండా ప్రత్యేక శ్రద్ధతీసుకుని ప్రతి జిల్లానుంచి report తెప్పించి కొద్ది మాసాలలో ఎక్కడెక్కడ transfer చేయవలసి ఉందో అవన్నీ చేయాలని సంకల్పం ఉన్నది. ఇంక ఏమైన యిబ్బంది ఉంటే Integrated Panchayat Act వచ్చినప్పుడు (యిప్పుడు Select Committee stage లో ఉన్నది) transfers అనేదిలేకుండా

automatic గా ఆ పంచాయితిలో ఉన్నటువంటి వన్నీ ఆ పంచాయితీకి vest అయ్యేటట్లుగా provision పెట్టుకోడానికి నా కేమి ఆక్షేపణలేదు. Surcharges విషయం కూడ చెప్పినారు. Registration మొదలైనవన్నీ పంచాయితీలకు రావలసినది రాకుండా చాల ఆలస్యం అవుతున్నదని చెప్పారు. అది కూడ వాస్తవమైన విషయమే. ఇదివరకు పలుసార్లు వెనువెంటనే చేయాలని చెప్పడం జరిగింది. కాని practical గా చాల చోట్ల చాల ఆలస్యం జరుగుతున్నదని నా దృష్టికి వచ్చినది. ఆ విషయాన్ని తెలియజేసినందుకు సభ్యులకు నాకృతజ్ఞత తెలియజేస్తున్నాను. ఇకముందు ప్రతి మూడు మాసాలకు అక్కడి సబ్ రిజిష్ట్రారే లెక్కచేల్చి ఆ area లో ఉండే పంచాయితీలకు జమకట్టేటట్లు ఏర్పాటుచేయాలని సంకల్పం ఉన్నది. దానికి ఎటువంటి rules చేయవలసి ఉంటుందో ఆలోచించమని department వారికి చెప్పడం జరిగింది.

Election deposits విషయం ఉన్నది. ప్రశ్నల కాలంలో, చర్చల సందర్భంలో కూడ చెప్పడం జరిగింది. Election deposits కు ఆ candidates అర్జీపెట్టుకోవడము, తరువాత యివ్వడము జరుగుతున్నది. ఇంతవరకు యివ్వలేదు. చాల చోట్ల ఆలస్యం జరిగింది.

శ్రీ శ్రీనివాసరావు (బోధన్): తెలంగాణాలో registrations జరగకుండా పూర్తిగ ఆగిపోయినాయి పంచాయతీ బోర్డుకు రావలసిన income ఆంధ్ర దేశంలో వచ్చినట్లుగా తెలంగాణాలో రాకుండా ఉన్నది Registrations ఆగిపోయిన కారణంచేత registration కు సంబంధించిన డబ్బు పంచాయతీలకు రావడంలేదు. కనుక registration జరిపించే దానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ పి. రంగారెడ్డి : అది Revenue Minister గారు చెప్పాల్సిన విషయం. ఎందుకు ఆగిపోయిందో, ఎమిటో, వారు ఆలోచిస్తారు. నేను చెబుతున్నది election deposits విషయం. జాప్యాన్ని తొలగించి అర్జీ పెట్టుకొని అడగడం అనెది లేకుండా ఏ ఏ candidate కు ఏమేమి రావలసి ఉంటుందో లెక్కవేసి ఆ returning officer గారో ఎవరో వారే పంపించే ఏర్పాటు చేయాలి. దానివల్ల భవిష్యత్తులో ఈ యిబ్బంది ఉండకుండా పోతుందనుకుంటాను.

ఇప్పుడు మనం స్త్రీ సభ్యురాండ్రను co-opt చేసుకుంటున్నాం. వారికి reservation ఉంటే బాగుంటుందని పెద్దలు సూచన చేసినారు. ఈ విషయం నాకు జ్ఞాపకం ఉన్నది. ఇదివరకు ఈ విషయం వచ్చినప్పుడు గ్రామాలలో చదువుకొన్నవారు ఉండరు. గ్రామాలలో పంచాయతీ election లలో పోటీ చేసే సందర్భంలో గ్రామాలలో ఓటర్లందరిని ప్రాధేయపడటం అదంతా కష్టం,

కో ఆప్షనే మంచిది. After all ఎలక్టెడ్ మెంబర్సేకదా co-opt చేసుకో బోతారు Members elect అయిన తరువాత tension కూడ తగ్గిపోతుంది, అప్పుడు వారు బాగా ఆలోచనచేసి ఎవరు సమర్థవంతంగా సలహాలు యివ్వ గలరని ఆలోచించి ఎన్నుకుంటారు. కనుక కో-ఆప్షనే మంచిది అని చాలమంది గౌరవ సభ్యులాంద్రు సూచన చేశారు. ఏమైనప్పటికి women కు reservation కావాలని సభవారు అభిప్రాయ పడితే ప్రత్యేకంగా స్త్రీ సభ్యురాండ్రతో (M. L. As తో) సంప్రదించి, వారు చెప్పేది విని వచ్చే చట్టములో సవరించు కొనవచ్చును.

మిస్టర్ స్పీకర్ : వారి సంఖ్య ఎక్కువ చేయుమని అడుగుతున్నారు.

శ్రీమతి వై. సీతాకుమారి (బాన్సువాడ) : ఇంకొక అయిదు సంవత్సరాల వరకు co-option ఉంచితేనే బాగుంటుంది.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : సంఖ్య ప్రస్తుతమునకు ఇద్దరు చాలు.

శ్రీ పి. రంగారెడి : ఏమైనప్పటికి వారు ఒక ఏకాభిప్రాయానికి వస్తారని అనుకొంటున్నాను. పంచాయితీలలో encroachment విషయం ఇబ్బందిగా ఉన్నదని చెప్పారు. మనం వేలకొలది పంచాయితీలను ఏర్పరుచుకొన్నాము గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు సాగించే సందర్భములో, అనేక గ్రామా లలో గ్రామ రస్తాలు వేసుకునేటప్పుడు encroachment విషయం ఇబ్బందిగా కనబడుతోంది. అసలు గ్రామం సర్వే అయితేనే తప్ప Act ప్రకారం evict చేయడం అనేది అమలులో పెట్టడానికి వీలులేకుండ ఉన్నది. కాని వేలకొలది గ్రామాలు సర్వే చేయించాలంటే అది త్వరలో సాధ్యంకాదు. ఎటువంటి ఏర్పాటు చేస్తే ఈ బాధనుంచి తప్పుకొనుటకు వీలుంటుందో ఆలోచించమని డిపార్టుమెంటువారికి చెప్పాను. వారు ఆలోచిస్తా మన్నారు. సర్వే తప్పనిసరి అయితే సత్వరంగా సాగించుటకు మార్గము ఆలోచించుకోవలసి ఉంటుంది. ఆ విషయముకూడ ఆలోచిస్తున్నాము.

Existing Rules లో డబ్బు శాంక్షన్‌కు ఆలస్యం అవుతున్నదని చెప్పారు. ఆగస్టు 15 కి రు. 40 గాని, రు. 50 గాని అడిగితే జనవరి 26 కి వస్తుందని, లేకపోతే లేదని, వచ్చినా అది ఆగస్టు 15 కి ఖర్చుపెట్టుటకు గాని, జనవరి 26 కి ఖర్చుపెట్టడం ఎట్లా అనే విషయం గురించి గౌరవసభ్యులు చెప్పినారు. అందులో యదార్థము ఉన్నది - ఈ విషయమేకాదు. ఒక చిన్నపని చేసుకోవాలంటేదానికి జిల్లాపంచాయితీ ఆఫీసరో లేక రీజియనల్ ఇన్స్‌పెక్టరో లేక I. G. గారి వరకో పోవాల్సిన అవసరం వస్తూండేది. ఇప్పుడు వాతావరణం మారింది. పంచాయితీ

లను ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలనుకొంటున్నాము. అక్కడ యువకులు సమర్థులైనవారు ఎన్నుకోబడి వచ్చిన తరువాత పాతకాలపు రూల్సు పెట్టుకుంటే జరగవలసిన పని జరుగుటలేదు. అందువల్ల ఈ రూల్సును అమెండ్ చేయుటకు ఆలోచిస్తున్నాము. అది త్వరలోనే జరుగుతుంది. అప్పుడు ఈ ఇబ్బందులు లేకుండ ప్రయత్నము చేస్తాము.

ఇక పంచాయితీసమితుల గురించి చెబుతాను. పంచాయితీలకు ఆదాయం ఏమి ఉన్నది అనే విషయం గురించి గౌరవసభ్యులు ప్రస్తావించారు. ఉన్న రు. 12 లక్షలు, సిబ్బందికి, staff quarters కు, loansకు హెచ్చుభాగము పోతోందని ఈ 12 లక్షలలో 4 85 లక్షలు మాత్రమే ఇతరత్రా పనులకు ఉపయోగిస్తున్నారనే విషయాన్ని వారు చెప్పారు. ఇది వాస్తవమైన విషయం Establishment కు 3.15 లక్షలు పోతుంది. Staff quarters కు ఒక లక్ష పోతుంది; Loans కు 3 లక్షలు పోతుంది; ఇతరత్రా పనులకు ఉండేది 4 85 లక్షలు మాత్రమే. ఇదివరకు 5 సంవత్సరాల కాలానికి కాని ఈ మొత్తమును, కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రోగ్రాములో సెంట్రల్ పాటరన్‌గా వారు పెట్టినటువంటిది. కేంద్రంవారు 9.1 లక్షలు assistance యిస్తున్నారు స్టేటు గవర్నమెంటు 2 9 లక్షలు యిస్తుంది. అందువల్ల వారు ఒక pattern నిర్ణయించి చేయటం జరుగుతోంది. అయితే ఇందులో ఒక ముఖ్యవిషయం దృష్టిలో పెట్టుకుంటే బహుశ ఈ అభిప్రాయము దూరము చేసుకొనవచ్చునని అనుకొంటున్నాను. ఈ 4.85 లక్షలుకూడ కేవలం మన road works కో, మంచినీటిబావులకో లేక స్కూలు బిల్డింగుకో, అటువంటివాటికి ఖర్చుపెట్టుకొంటున్నాము. Establishment కు ఎక్కువ అవుతోంది అంటే అనేకరంగాలలో మనం అభివృద్ధికార్యక్రమములుచేసుకొంటున్నాం. వ్యవసాయం, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు ఆ విధంగా ప్రజలందరినీ ముందుకు తీసుకపోవలెనని చేసుకొంటునప్పుడు, మొత్తము ఈ కార్యక్రమాల నన్నింటిని దృష్టిలో పెట్టుకొని చూచినప్పుడు establishment ఎక్కువగా ఉన్నదని అనుకొననవసరం లేదని అభిప్రాయపడుతున్నాను. పంచాయితీ సమితులు వచ్చినతరువాత కమ్యూనిటీ డెవలప్ మెంట్ క్రింద వచ్చే 12 లక్షలలో ఇతరత్రా పనులకు వినియోగించేవి 4.85 లక్షలు అయినప్పటికీ, ఇప్పుడు additional గా 25 న. పైసలు per head of population for general purposes యివ్వబడుతుంది. సమితులలో ఉండే జనాభాను లెక్కవేసి ప్రతి ఒక్కరికి 25 న.పై. చొప్పున మొత్తము 65 లక్షలు వివిధ సమితులకు యివ్వబోతున్నాము. ఇంకా communications కు వాటన్నింటికి 30 న.పై. వంతున ప్రతి ఒక్కరికి లెక్కవేసి 78 లక్షల రూపాయలు సమితులకు యివ్వబోతున్నాము. ఇదిగాక

and revenue, land cess నుంచి ఆంధ్రఏరియాలో 9 పైసలు (న. పై కాదు) వంతున లెక్కవేసి ఆ మొత్తాన్ని యిస్తున్నాము. అట్లాగే తెలంగాణాలో 0.0 6 లెక్కవేసి యిస్తున్నాము. ఇదిగాక education cess క్రిందరూపాయకు 0.3.0 వంతున లెక్కవేసి యివ్వడం జరుగుతోంది. ఇంకా సర్ ఛార్జి, స్టాంప్‌డ్యూటీ, ½ వంతు చెందుతోంది. అందువల్ల ఇదివరకు కంటె హెచ్చుగా ఇప్పుడు, కేవలం కమ్యూనిటీ డెవలప్‌మెంటు క్రింద ఇచ్చేదికాకుండ ఎక్కువగా ఇస్తున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మీరు చదివినవి ఇదివరకటినుంచి వస్తున్నవే కదా ? ఇప్పుడు యిచ్చేది ఒక్క 30 న. పై. మాత్రమే కదా ?

శ్రీ పి. రంగారెడ్డి ; పోని ఆ ఒక్కటిఅయినా యిస్తున్నాము కదా ? ఇంకొకవిషయం మీరు దృష్టిలో పెట్టుకొనవచ్చును. Normal Departments లోని activities ను పంచాయితి సమితుల క్రిందకు తీసుకువస్తున్నాము. అది మనము లెక్కలోకి తీసుకొనుటలేదు. ఆ కార్యక్రమాలను కూడ సమితులు చేయించవలసిన అవసరం ఉన్నది. ఆ విధముగా సమితులకు పని హెచ్చుగా పెరిగే అవకాశము ఉన్నదని మీరు మరచిపోరని అనుకొంటున్నాను. ఆవిధంగా normal work కంటే ఇతర activities తీసుకొన్నందున రెండు మూడింతలు పని పెరుగుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు సిబ్బంది ఎక్కువ అయినదనుకొనుటకు వీలులేదు. జిల్లాలో normal Heads of Departments క్రింద ఉన్న activities అన్నీ ఈ పంచాయితీ సమితులద్వారా చేయించాలని నిర్ణయం తీసుకొన్నాము. ఇప్పుడు Agricultural Extension Officer ఉన్నాడు, Industries Extension Officer ఉన్నాడు. వీరిని వద్దంటారా ? మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో పరిశ్రమలను పెంచుకొనవలసియున్నది. గ్రామాలలో నూటికి 50, 60 మంది వ్యవసాయదారులు అయితే మిగతావారు పరిశ్రమలమీద ఆధారపడవలసి ఉన్నది. వ్యవసాయదారులలోకూడ సంవత్సరంలో అన్నిరోజులు పూర్తిగా పని ఉండేవారు లేరు. వారందరికీ చిన్న పరిశ్రమలు నేర్పించవలసిన అవసరం ఉన్నదని మనము అంగీకరించినప్పుడు ఒక Industries Officer ఉండి; 60, 70 గ్రామాలకు పోయి industries పెట్టి సలహాలు చెప్పి, పర్యవేక్షణచేస్తూ సరిగా జరిగేట్లు చూడడానికి ఏర్పాటు చేసుకోవాలంటే, వారు extra గా ఉన్నారని అనుకొనుట మంచిది కాదేమో !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : మూడు బ్లాకులకు ఒకరిని వేయవచ్చును.

శ్రీ పి. రంగారెడ్డి : అది గా. సత్యాలే ఆలోచించండి. గ్రామానికి ఒక చిన్న ఇండస్ట్రీ చొప్పున తీసుకురావాలనుకుంటున్నాము. ఇప్పుడు మనకు పని

కనిపించక పోవచ్చును. ఆర్థికస్తోమత చేకూరినప్పుడు, మనం సమగ్రంగా పరిశీలన చేసినప్పుడు ఆ ఏర్పాటు చాలదని నేను అనుకొంటున్నాను. అయినా గౌరవ సభ్యులు దానినిగురించి ఆలోచించితే, తరువాత ఏర్పాటు చేసుకొనవచ్చును.

Animal husbandry కి సంబంధించిన Extension Officer ఉన్నారు. వారు అవసరంలేదా ? మనం పశుసంపద అభివృద్ధి చెసుకోవాలనుకున్నప్పుడు అనవసరం ఎట్లా అవుతారు? S. E O. ఎందుకు అని చాలమంది చెబుతున్నారు. ఆయన ఎవరికీ కనిపించనటువంటి పనిచేస్తూ ఉంటారు. ప్రజలలో ఉత్సాహం కలిగించి వారి సహకారం సంపాదించాలి. వారి సంస్కృతిని అభివృద్ధిచేయాలి అంటే యిదంతా అణాపైసలలో లెక్క వేసి చెప్పేటటువంటి విషయం కాదు చూడాలి, ఆనందించాలి. సంతృప్తి చెందాల్సినదే కాని విలువ వేసి లెక్కకట్టి చూపించమంటే కష్టమైన విషయం ఇదివరకు నాకుకూడ యిటువంటి అభిప్రాయం ఉండేది S. E. Os అందరు అనవసరంగా ఉంటున్నారు. ఎక్కువ పనిలేదు. వారికి ఒక నిర్దిష్టమైన కార్యక్రమం అప్పజెప్పలేదేమోననే అభిప్రాయం ఉన్నది. ఇప్పుడు కార్యక్రమం పెరిగింది. పంచాయతీ ఏర్పడిన తరువాత ఆ పంచాయతీలలోని అభివృద్ధి కార్యక్రమములు జరపడానికి ఒక్క Panchayat Extension Officer చాలడేమో అనుకుంటాను. పంచాయితీలలో వారియొక్క budgets, వారియొక్క కార్యక్రమాలను తయారు చేసుకునేటప్పుడు అనుదినము అక్కడ ఉండేటటువంటి Extension officer వారికి సలహా యివ్వవలసి ఉంటుంది. దానివల్ల వారికి పని హెచ్చు అయినదేమోనని S. E. O ను, Panchayat Extension Officer ను ఒకవిధంగా integrate చేసి గాని లేక S. E. O కు పని తక్కువగా ఉన్నదని అనుకుంటే ఆయన పనులలో కొన్ని ఈయనకు అప్పగించి S E. O ను కూడ ఉంచడం అవసరమయ్యే విధంగా చేసుకుందాము S E. O అనవసరంగా ఉంటున్నాడు అని అనుకోవలసిన అవసరంలేదు. క్రొత్త pattern తో ప్రారంభించాము గనుక యింకా కొద్దికాలం ఈ విధులు యివన్నీ ఏవిధంగా జరుగుతాయో చూసి ఆలోచించుకోవచ్చు.

Rigidity of the budget— systematic గా budget తయారుచేసి కదలకుండాచేయడము జరిగిందని కొంతమందిసభ్యులు చెప్పారు. అది పొరపాటు అభిప్రాయం అని అనుకుంటున్నాను. ఇదివరకే మేము Collectorsకు instructions యివ్వడం జరిగింది. పంచాయతీసమితిలోని budgetలో చిన్నవిషయం, ఒక head నుంచి యింకొక head కు మార్చుకోవాలంటే Collectorతో సంప్రదించి మార్పుచేసుకోవచ్చు. ఒక major head నుంచి యింకొక major head కు transfer చేయవలసి ఉంటే Government కు రావలసి ఉంటుంది. అందుచేత

rigidity అనేది యిదివరకే లేదని చెప్తున్నాను. ఇప్పుడు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వచ్చినాయి గనుక Government కు రావలసిన అవసరం లేకుండా యావత్ మార్పులు అక్కడ ఉండే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఏది అవసరమో ఏది అనవసరమో ఆ పంచాయితీ సమితే నిర్ణయం చేసుకునేటట్లు మేము instructions పంపించాలని అనుకుంటున్నాము దాని వల్ల యింకా ఏదైన కొద్దిగా rigidity ఉంటే పోతుందని నేను అభిప్రాయ పడుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Two years నుంచి outstanding గా ఉన్నది ; కాగితం తిరిగి రాదు.

శ్రీ పి. రంగారెడ్డి : ఇంక అట్లా తిరిగి రాకపోవడం ఉండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : తిరిగి రావలసిన అవసరం లేకుండా అక్కడే waste paper లో పడిపోతుందా ?

శ్రీ పి. రంగారెడ్డి : కాదు అక్కడనే వారే తీర్మానం చేసుకునేటట్లు చేస్తున్నామని చెబుతున్నాను. ఇక్కడికి రావడం, తిరిగి రాకపోవడం అనేది లేకుండా వారే చేసుకోవచ్చు. ఆ విధంగా సవరణ చేస్తున్నామని చెబుతున్నాను.

Contribution విషయం కూడ చెప్పినారు. 50% contribution అని insist చేస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలలో 50% contribution రావడం చాల కష్టంగా ఉన్నది. పనులన్నీ నిలిచిపోతున్నాయని చెప్పినారు. ఇందులో కూడ కొంత పొరపాటు అభిప్రాయం ఉన్నదని నేను అనుకుంటు న్నాను. Collectors కు యిదివరకే అధికారాలు యివ్వడం జరిగింది. అక్కడ ఉండే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని 50% contribution అనేది insist చేయకుండా relax చేయవచ్చునని యిదివరకే చెప్పడం జరిగింది. కొంతు అయినా minimum contribution ప్రజలనుంచి రావాలి. అంతవరకైనా రాకపోతే మంచిదికాదు అని చెప్పడం జరిగింది. ఆ limit వరకు యిదివరకే Collectors కు అధికారాలు యివ్వబడినాయి, Collectors కు ఎందుకు ఆ అధికారాలు. Non-official representatives జిల్లా పరిషత్‌లలోను. పంచా యితీలలోను ఉన్నాము గదా మాకే ఆ అధికారం యివ్వండి అని అంటే ఆ విధంగా యివ్వడానికి కూడ నేను ఆలోచనచేస్తాను.

ఈ సందర్భంలో నేను గౌరవ సభ్యులకు, బైటవుండే పంచాయితీ సమితి అధ్యక్షులకు విజ్ఞప్తి చేస్తున్నాను. "Relaxation ఉన్నది కదా అని మనం మాత్రం ఎందుకు 50% contribution యివ్వాలి ? 25% యిస్తే సరిపోతుంది. పని జరిగిపోతుంది కదా" అనే అభిప్రాయానికి వస్తే మనం అనుకున్నటువంటి

కార్యక్రమానికే దెబ్బ తగులుతుందేమో ననే సందేహం నాకు ఉన్నది. వెనకబడ్డ తనం అనేదానికి హద్దుపద్దు నాకు కన్పించడంలేదు. ఈమధ్య నేను దొడ్డిపట్ల అనే గ్రామం వెళ్ళాను. Co-operative Training Camp ప్రారంభించడానికి దొడ్డిపట్లనుంచి పాలకొల్లు వెళ్ళి, పాలకొల్లునుంచి దొడ్డిపట్ల వెడుతున్నాను. అది ఎంతో సస్యశ్యామలమైన ప్రాంతం. వ్యవసాయం మంచిస్థితిలో ఉన్నది. ప్రక్కన నీళ్ళు, మంచిపొలాలు ఎంతో బాగా కనిపిస్తున్నది. కాని దొడ్డిపట్లకు వెళ్ళిన తరువాత అక్కడ ఒక సన్మానపత్రం సమర్పిస్తూ "మా వెనుకబడ్డ ప్రాంతంలో మా కష్టాలన్నీ తొలగించాలి" అని చెప్పినారు. "ఏదైన కష్టం ఉంటే చెప్పండి, అభివృద్ధిచెందినటువంటి బాగా ఉన్నటువంటిది కూడ అనవసరంగా ఎందుకు వెనకబడ్డట్లు అనుకోవాలి" అని నేను చెప్పడం జరిగింది. Backwardness అని చెప్పి contribution తగ్గించుకుందాము, పని జరిగిపోతుందిలే అనే భావం రావడం మంచిదికాదు. ఎక్కడెక్కడయితే కష్టంగా ఉంటుందో, ఎక్కడెక్కడయితే అవసరం ఉంటుందో అక్కడ తప్పకుండా relaxation ను apply చేయవచ్చు. పనులు పూర్తికావాలి. 50% కన్న హెచ్చుగా 60%, 70% కూడ contribution వచ్చే విధంగా మనం చేసుకోవలసి ఉంటుంది. వీలైన ప్రదేశాలలో ఆ విధంగా చేసుకున్నప్పుడే వేలాదిగా ఉన్న గ్రామాలలో అభివృద్ధిని సాధించుకుంటాముగాని ఏదో వస్తుందిలే, contribution ఏమి ఉన్నది, దీనితోనే సర్దుబాటు చేసుకుందాము అనుకుంటే అది మంచిదకాదేమో ననుకుంటాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : 'Collectors కు orders యిచ్చాము' అని అంటున్నారు. ఒక్క well works తప్ప backward areas లో మిగతా works, roads మొదలైనవాటికి 50% తగ్గించి ఇవ్వనేయివ్వడంలేదు. Well works కు కూడ వచ్చే సంవత్సరంనుంచి State grant ఉండదు కాబట్టి మేము యివ్వము అని కలెక్టరు స్పష్టంగా చెపుతున్నారు. Equalization fund క్రింద జిల్లా పరిషత్తుకు యిచ్చిన డబ్బులోకూడ మా జిల్లా పరిషత్తు అధ్యక్షులను అడిగితే- well works కు కూడ 50% యిచ్చేది అని అంటున్నారు. పల్నాడు వెనుకబడ్డ ప్రాంతం అని అందరు అంగీకరించేదే కదా!

శ్రీ పి. రంగారెడ్డి : అటువంటి particular difficulty ఏదైన వచ్చి ఉంటే నేను పరిశీలన చేస్తాను. ఒక్క well works కే కాదు. ఇతర works ఏవైనప్పటికీ - well గాని, school building గాని, రోడ్డుగాని, ఏదైనప్పటికీ- అక్కడ ఉండే పరిస్థితులు ఏమిటి ? Contribution రాకుండా పోయే యిబ్బంది ఏమిటి ? ఆ యిబ్బంది న్యాయమైనదని అనుకున్నప్పుడు relax చేయవచ్చునని instructions యిచ్చాము.

మిస్టర్ స్పీకర్ : మాది వెనుకబడ్డ ప్రాంతం కాదు అని ఏ particular member అయినా దస్కతు పెట్టి యిస్తారేమో !

శ్రీ పి. రంగారెడ్డి : ఇప్పుడే మాచర్లనియోజకవర్గ సభ్యులు చెప్పినారు. Equalization fund 50% కు restrict చేసినారు అని. అదికాదు 75% వరకు కూడ యివ్వవచ్చునని చెప్పినాము. వారుపోయి అడగవచ్చు. మేము యిచ్చినటువంటి instruction లోనే చెప్పడం జరిగింది.

అన్యాయమైన targets అన్నీ పెడుతున్నారు చెయ్యనీ, చెయ్యకపోనీ వేలకొలది compost pits అంటారు. వేల చిల్లరలో మహిళాక్లబ్స్ పెట్టాం అంటారు. Youth farms పెట్టినాము అంటారు. ఎక్కడ ఉన్నాయి యివన్నీ అని సభ్యులు చెప్పడం జరిగింది. అందులో కొంత వాస్తవం లేకుండా పోలేదు. ఇప్పుడు మనం changed circumstances లో ఉన్నామని నేను జ్ఞాపకం చేస్తున్నాను. ఇదివరకే ఉన్నాయి యివన్నీ. లోపాలులేవు. అంతా సక్రమంగా జరుగుతోంది అని నేను చెప్పడం లేదు. ఈ targets ను, achievements ను అన్నీ పంచాయితీ సమితి అక్కడ ఉండే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం చేసుకోవచ్చు. V.L.Ws. Extension officers చేసినపనిని dairy లో వ్రాయడంగాని report పంపించడం గాని ఏదయినా ఉన్నదో లేదా అనేది పరిశీలన చేయడానికి ప్రతి పంచాయితీ సభ్యునికి అధికారం ఉన్నదని Act లో, rules లో provide చేసుకున్నాం. అందువల్ల జాగ్రత్తగా చూస్తూ ఉంటే యిటువంటి పొరపాట్లు జరగడానికి వీలు ఉండదు. ఆవిధంగా జాగ్రత్తగా చూడండి అనికూడ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంక loans విషయ మున్నది. ఇందులో అనేక రకములైన loans ఉన్నవి. తక్కావీ అప్పులు, బావులకొరకు అప్పులు. ఇర్రిగేషన్ పనులకొరకు ఇచ్చు సబ్సిడీలు ఈ మొదలైన loans వివిధ డిపార్టుమెంటులవారు ఇస్తున్నారు. అయితే. loans తీసుకున్నవారే తీసుకుంటున్నారు. బావులకొరకు తీసుకున్న వారే, ఇండ్లకొరకు తీసుకుంటున్నారు. వారే ఎద్దులకొరకు, వారే ఎరువుల కొరకు తీసుకుంటున్నారు. తత్ఫలితంగా ఈ అప్పులన్నీ ఒక్కరికే చెందుతున్నవి అనే మాటను చెప్పారు. ఇది చాలా గందరగోళంగా ఉన్నదనికూడా చెప్పారు. ఆ విధంగా అక్కడక్కడ జరిగి ఉండవచ్చు, నేను కాదనను. ఏమైనప్పటికీ, ఆ గందరగోళమును తొలగించడం చాల అవసరమని, మంచిదను అభిప్రాయ ముతోను, అన్ని రకములైన అప్పులు ఒకే సంస్థద్వారా - పంచాయితీసమితి ద్వారా - అందజేయుట మంచిదని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వం చూపే ప్రొవిజన్ను దృష్టిలో నుంచుకుని. ఆయా పంచాయితీ ఏరియాలో ఏ అప్పులు ఎవరికి అవసరమో పంచాయితీసమితియే నిర్ణయించి వారికి ఆయా అప్పులను

అందచేయవలసిందిగా ఇదివరకే instructions పంపించడం జరిగింది. ఇంకా ఏమైనా మిగిలివుంటే, వాటినికూడా వెంటనే పంపవలయుననే నిర్ణయం జరిగింది. కాకపోతే ఆర్డర్సు జారీ కావడంలో కొద్ది ఆలస్యం అవుతుందేమో గాని, అన్ని రకాల అప్పులు ఒకే సంస్థద్వారా ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. సభ్యులు కోరుగలవారికే ఈ అప్పులన్నీ అందుతున్నవి; అసలు అవసరమైనవారికి అందడంలేదు అని చెప్పారు. అంతటా ఈ విధంగానే జరుగుతున్నదనే విషయం అంగీకరించడం కష్టమైనప్పటికి, అక్కడక్కడ యీ విధంగా జరిగినమాట వాస్తవమే అయివుండవచ్చును. ఆ విధంగా ఎక్కడెక్కడ జరిగినవో గౌరవసభ్యులు నా దృష్టికి తీసుకవస్తే తప్పకుండా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో అటువంటి malpractices కు ఆస్కారం లేకుండా చేయవలసిన బాధ్యత కొత్తగా వచ్చిన పంచాయితీ సమితులపై ఎక్కువగా వున్నది. కొంతమంది శాసనసభ్యులు అక్కడ కూడ వుంటున్నారు గనుక వారు శ్రద్ధవహించి యిటువంటి లోటు జరుగకుండా, బీదవారికి అవసరమైనవారికి యీ అప్పులు అందే విధముగా చేయడము చాలా అవసరము. గౌరవ సభ్యులు హెచ్చుగా ఆ విధమైన శ్రద్ధను తీసుకుంటారని ఆశిస్తున్నాను.

Standing Committees గురించి చెప్పారు. వీరుచేసే నిర్ణయాలు general body కి information వలె వస్తుందిగాని, వారు అందులో ఎటువంటి మార్పులు చేయుడానికి వీలులేదు. గనుక అందులో అవసరమైన మార్పులు తీసుకువచ్చే అధికారం యివ్వడం మంచిదని ఒకరిద్దరు సభ్యులు చెప్పడం జరిగింది. అధ్యక్షా, యిది ఏ విధంగా సాధ్యమో మీరే ఆలోచించండి. ఈ General Body రెండు, మూడునెలల కొకసారి సమావేశమవుతుంది. Standing Committee చేసిన నిర్ణయానికి General Body నుండి approval రావలయునంటే - చేయవలయునన్న పనులు ఆ విధంగా వారి సమావేశం కొరకు ఆగిపోవలసిందేనా ? ఆ విధంగా పనులు ఆగిపోవడం మంచిదేమో ఆలోచించవలసిందిగా చెబుతున్నాను. అయినా అసలు Standing Committee ని preside చేసేది ఎవరు; పంచాయితీ సమితి అధ్యక్షులేగదా ! నమ్మకంతో elect చేసుకొనబడినవారే ఆయన. మిగతా సభ్యులు ఎలాగూ elected representatives. పనులకు సంబంధించిన వరకు వారు అన్ని విషయాలు Cabinet వలె ఆలోచించి function చేస్తారని నేను అనుకుంటున్నాను. లేకపోతే ప్రతి చిన్న విషయానికి యిక్కడ శాసనసభలోకి తీసుకరావలయునంటే యిక్కడ మనకెంత కష్టమో అదేవిధమైన పరిస్థితి అక్కడకూడ ఏర్పడుతుందని నేను అనుకుంటున్నాను. ఇక్కడ ఎలాగైతే గౌరవసభ్యులు బడ్జెటు గురించి,

ప్రభుత్వ పాలసీల గురించి చర్చ చేస్తారో, వాటిని అమలుపరచడానికి మేము ఎలా function చేస్తామో, అలాగే అచట వుండే గౌరవ సభ్యులు General Body లో ఆయా సంవత్సరము యొక్క provisionను గురించి ఇతర విషయాల గురించి ఆసంవత్సరంలో తీసుకొనవలసిన కార్యక్రమముల గురించి పరిమితులకు లోబడి నిర్ణయాలు చేయవచ్చు. వాటికి లోబడి ఆ యా Standing Committees function చేసేట్లుగా గౌరవ సభ్యులు అచట వుండి చూడవలసియున్నది. ఎక్కడయినా, ఏదైనా Standing Committee అనుకున్న నిర్ణయాలనుదాటి చేసినట్లయితే ప్రతి సభ్యునికి తెలియజేయాలనే మాట చెప్పడం జరిగింది. ఆ విధంగా జరిగినప్పుడు అక్కడనే ప్రశ్నించవచ్చు; లేదా ఆక్షేపించవచ్చు. ఆ విధంగా వాటిని హద్దులోకి తీసుకరావచ్చు. కాబట్టి Standing Committee లో జరిగే నిర్ణయాలన్నీ General Body కి రావాలంటే కొంత లోటు జరుగుతుంది అందువలన అది మంచిదికాదని నేను అనుకుంటున్నాను.

శ్రీ యం నాగిరెడ్డి: ప్రశ్నించడానికి, ఆక్షేపించడానికి అసలు అవకాశమే లేదు. అక్కడ వుండేవారు చేసేదల్లా, చదువుతుంటే వింటూపోవడమే.

శ్రీ పి రంగారెడ్డి: ఏదైనా పొరబాటు వుంటే 'యిదేమయ్యా' అని అడగడానికి వీలేలేదు అంటారా?

మిస్టర్ స్పీకర్: ఆ విధంగా జరుగుతుంటే నాగిరెడ్డిగారు మాత్రం ఊరుకోరు.

శ్రీ పి. రంగారెడ్డి: తామందరకు తెలిసిందే గదండి, వారి విషయం!

ఇంక, Standing Committees ఎక్కువ చేయాలని చెప్పారు. ఇవి మనం కొత్తగా స్థాపించుకుంటున్న సంస్థలు. మనం కొంత అనుభవం సంపాదించిన తరువాత, బహుశా యిప్పుడున్న సంఖ్య చేయవలసిన కార్యక్రమాల దృష్ట్యా చాలదనుకున్నప్పుడు, యింతకన్న హెచ్చు శ్రద్ధ అగత్యమని భావించినపుడు ఆ విధంగా చేయవచ్చును. ఆ విధంగా గాక వెనువెంటనే చేయవలయునన్న అది మంచిదికాదేమో ననుకుంటాను. కొంత అనుభవం సంపాదించిన తరువాత, ఆ విధంగా అవసరమైనప్పుడు తమ రాసలహాను యివ్వవచ్చును. అప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తుంది.

తరువాత, service of notices గురించి mode of services లో కొంత గందరగోళం జరుగుతున్నదని చెప్పారు. అది నిజమే.

*శ్రీ బి. రామారెడ్డి (మైదుకూరు): జిల్లాపరిషత్తు Standing Committees కు కలెక్టరును ఛైర్మన్‌గా చేయడం అనుచితమని, elected President ను వుంచుట మంచిదని చెప్పాము. దానిని గురించి మంత్రిగారేమి చెబుతారు?

శ్రీ పి. రంగారెడ్డి : అధ్యక్షా, సభ్యులు కొంచెం ఓపిక పట్టాలి. నేనిప్పుడు యింకా పంచాయతీ సమితిలోనే వున్నాను. ఇంకో మెట్టు ఎక్కాలి జిల్లా పరిషత్తులకు రావాలంటే, అక్కడికి వచ్చిన తరువాత దానికి సంబంధించిన విషయములు చెబుతాను.

"Issuing of notices seven clear days in advance" లేదా "service of notices seven clear days in advance" అనే దానిలో కొంత యిబ్బంది వచ్చింది. తరువాత, code of services లో కూడా— ఏవిధంగా పంపించాలనే దానిలో కూడా కొంత యిబ్బంది కనుపించింది. దానిని పరిశీలించి, సవరించుట కొరకు instructions పంపిస్తాం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఎవరు పంపించాలి అనే దానిలో కూడ వివాదముంది. Agenda ను B. D. O పంపించాలి; మీటింగు నోటీసును ప్రెసిడెంటు పంపించాలి.

శ్రీ పి. రంగారెడ్డి : అది కూడా చూద్దాం. మంచివిషయమే. తరువాత, పంచాయతీ సమితుల staff నియామకముగురించి కొంత ప్రస్తావన జరిగింది.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిరి) : శాసనసభ్యులకు సంబంధించిన విషయ మొకటి వున్నది. దానిని ఎవరైనా చెప్పారో లేదో తెలియదు. శాసన సభ్యులకు అసలు నోటీసులు పంపడంలేదు. Standing Committee యొక్క గాని, పంచాయతీ సమితుల యొక్కగాని సమావేశాలకు సంబంధించిన నోటీసులు శాసనసభ్యులకు పంపడంలేదు. వారే తెలుసుకొని, అవసరమనుకుంటే వచ్చి సలహా యివ్వాలని చెబుతున్నారు ప్రభుత్వంనుండి కూడా ఒక G. O. ఆవిధంగానే చేయాలని వెళ్ళినట్లు తెలుస్తున్నది. శాసనసభ్యులకు అనేక కార్య క్రమాలుంటాయి. ఎట్లా వారు తెలుసుకొని వెడతారు? Notice కాక పోయినా, కనీసం information యిస్తే సరిపోతుందిగదా!

శ్రీ పి. రంగారెడ్డి : Information కాదు, notices వచ్చే ఏర్పాటు చేస్తాం.

శ్రీ ఎస్. సి. శేషాద్రి (రాయదుర్గ్) : Act లో notices పంపించాలని clear గా వుంది.

శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ) : Standing Committee యొక్క ఎన్నికలకు సంబంధించి కూడా M.L.As. కు notices రావడంలేదు.

మిస్టర్ స్పీకర్ . M.L.As. అనే question కాదు. వారు members అయితే......

*Sri R. Narayana Reddy :* They are not members...

*Mr. Speaker* : Then they will not be sent the notices.

*Sri R. Narayana Reddy* : But the Act says that we can take part in the meetings and express our opinions though we are not formal members.

*Mr. Speaker* : Merely as M. L. As....

*Sri R. Narayana Reddy* : But how can we take part without receiving notices ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : క్లాజు-6 ప్రకారం సభ్యులు వెళ్ళవలయును, చర్చలు జరుపవలెనని ఉంది.

శ్రీ పి రంగారెడ్డి : దానికేమీ యిబ్బందిలేదు. నోటీసులు పంపించే ఏర్పాట్లు చేస్తాం. "Elections సందర్భములో కూడ notice రాదు" అని గౌరవసభ్యులు చెప్పారు. అందులో వాస్తవం ఉండవచ్చు కాని, ఒక్కొక్కసారి నోటీసు అందుకోకుండా పోతూవుంటారు. ఎలక్షను అనేసరికి అందులో పాల్గొనడం ఇబ్బందిఅనో, కష్టమనో, మంచిదికాదనో భావించి అట్లాచేయడం జరుగుతూ ఉంటుంది. ఏవిధంగా నోటీసులను serve చేయాలనే విషయం పునఃపరిశీలించబడుతుంది

శ్రీ పి. బాపయ్య : Standing Committees లో అసలు పాల్గొనడానికి వీలులేదంటున్నారు. మరి పాల్గొనవచ్చునా, లేదా ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు : చట్టములోని 6 వ సెక్షను ప్రకారం పాల్గొనవచ్చును.

మిస్టర్ స్పీకర్ : ఏ మీటింగులలో పాల్గొనడానికి హక్కువుంటే వాటికి సంబంధించిన నోటీసులు వస్తాయి. పాల్గొనడానికి హక్కు లేకపోతే నోటీసులు అడగకూడదు.

శ్రీ పి. రంగారెడ్డి : దాంట్లో ఏమీ ఇబ్బంది ఉండదు. ఇక, పంచాయతీ సమితియొక్క staff recruitment, promotions విషయం ప్రస్తావన చేశారు. ఇది ముఖ్యంగా B D.O. లకు సంబంధించినది. రెవిన్యూకోటా ఎక్కువగా ఉన్నది. రెవిన్యూ డిపార్టుమెంటునుంచికంటె ఇతర డిపార్టుమెంటులనుంచి ఎక్కువ మందిని తీసుకుంటే మంచిదేమో అనే అభిప్రాయంకూడ వెలిబుచ్చారు.

శ్రీ బి. అప్పారావు : అధ్యక్షా, న్యాయపంచాయితీల విషయమేమీ మంత్రిగారు చెప్పలేదు. మైనర్ ఇరిగేషన్ పనుల విషయంలో కూడ రెవిన్యూ

వారు పంచాయితీసమితులవారు పరస్పర విరుద్ధంగా పనులుచేసే ప్రాంతాలలో అధికోత్పత్తిని దృష్టిలో పెట్టుకొని ఆ పనులు సమగ్రంగా పంచాయితీసమితులే తీసుకోవాలని మేము చెప్పిన్నాము. ఈ విషయంకూడ మంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి: అధ్యక్షా, నేను నా ప్రసంగాన్ని పూర్తిచేసిన తరువాత ఎవరికైనా సందేహాలుంటే, మీరు అనుజ్ఞ ఇస్తే జవాబు చెప్పగలుగుతాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మంత్రిగారికి తప్ప ఎవ్వరికీ అనుజ్ఞ లేదు. తమ ప్రసంగం పూర్తిచేయండి. ఆ తరువాత చూచుకుందాము. అంతేకాని, ఇప్పుడు నేను ఎవ్వరినీ allow చేయలేను.

శ్రీ పి. రంగారెడ్డి. ఇదివరకు రెవిన్యూ కోటా 60% ఉండేది. డిపార్టుమెంటులోని Extension Officers నుంచి 40% వరకు promote చేస్తూండేవారు. కొద్ది మాసాల్కిత మే 1959 నవంబరులోనో, డిసెంబరులోనో దీనిని 40% నుంచి 50% కు పెంచడం, 60% ఉండే రెవిన్యూ కోటాను 50% కు తగ్గించడం జరిగింది. మరికొంతకాలం చూద్దాము ఇప్పుడు కొంత percentage తగ్గించాము కదా. కావాలంటే ఇకముందు ఆలోచించవచ్చు Extension Officers ను వేయడంలో పార్టీకి సంబంధించినవారనే సెలక్షన్ కమిటీలో సభ్యులుగా వేస్తున్నారు. పక్షపాతంగా జరుగుతోంది అనే వాదనకూడ తెచ్చారు. "ఈ పని సర్వీసు కమీషనుకే ఎందుకు వదలకూడదు" అనికూడ అన్నారు. కాని ఈ విషయం ఇదివరకు ఆలోచన జరిగింది. దీనినిబట్టే సభ్యులు ఈ విధంగా అభిప్రాయపడవచ్చు. కాని, ఎటువంటి అనుమానాలకు ఆస్కారం లేకుండ, పార్టీకి దూరంగా ఉండేటట్లు చేయాలనేదే ప్రభుత్వ సంకల్పం. ఈ recruitment ను పూర్తిచేయడం సర్వీసుకమీషనుకు సాధ్యపడదనే అభిప్రాయానికి రావలసివచ్చింది. ఇదివరకు ఒకసారి actual గా ఈ కార్యక్రమం సర్వీసు కమీషనుకు ఇవ్వడం, కొంత ప్రయత్నం చేయడం జరిగింది. All India pattern లో Training Centres ఉన్నాయి. ఎన్ని బ్లాకులు ఉంటాయో మనకు ముందుగా తెలియడం కష్టము. ఎంతమంది కావాలి అనే నిర్ణయానికి రావడానికి ఒక్కొక్కప్పుడు కష్టమవుతూ ఉంటుంది. అందువల్ల యీ పని సర్వీసు కమిషనుకు యిస్తే జాప్యం అవుతుంది. కాబట్టి కమిటీలకే యీ పని వప్పచెప్పడం మంచిదనే అభిప్రాయానికి వచ్చాము. ఇంకొక విషయం కూడ గౌరవసభ్యులు అనేక సందర్భాలలో అనేక పర్యాయములు చెప్పటం జరిగింది. ఈ పనియందు ప్రత్యేకమైన, అభిరుచి, ఆకాంక్ష, సంపూర్ణవిశ్వాసం ఉన్నటువంటివారే యీ కార్యక్రమంలోనికివస్తే యిది జయప్రదంగా సాగుతుందనే అభిప్రాయం తెలియజేశారు. ఈ విషయాలనన్నిటినీ దృష్టిలో పెట్టు

కాని సెలక్షను కమిటీవారు వ్యవహరించవలసి యుంటుంది న్యాయంగా, సమర్థవంతంగా బాగా ఆలోచించి సవ్యంగా చేసేటువంటి అనధికారులనే యీ కమిటీలలో ప్రభుత్వం వేస్తోంది కాని యీ పార్టీ ఆపార్టీ అనేదేమీ లేదు. అటువంటి అభిప్రాయం పెట్టుకోకూడదు ఆ విధంగా అనుకొంటున్నంత సేపు అభావం వస్తూనే ఉంటుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు · అనధికారులు .

*Mr. Speaker* : Will you please sit down.

శ్రీ పి, రంగారెడ్డి : V.L Ws Recruitment విషయంలో హిందూపురం శాసనసభ్యులు, పెద్దలు, recruitment కు సంబంధించి అనుభవంగల వారు ఒక సూచన చేశారు V L Ws. కు qualifications ఏమిటి ? "Matriculation pass అయిన, యువకులు నూనూగు మీసాలతోవచ్చి బ్రహ్మాండమయిన యీ కార్యక్రమాన్ని చేయగలుగుతారా ? Qualifications తీసేసినట్లయితే మంచి అనుభవం, అభిరుచిగలవా రెంతో మంది వస్తారు" అన్నారు. ఈ నియమాలను సడలించినట్లయితే మంచి సమర్థులు వచ్చి ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించి, సమీకరించగలుగుతారు అని సూచించారు. ఇది చాల న్యాయమైన సూచనగా ఉన్నది దీనిని అమలులో పెడితే వచ్చే కష్టాలు ఏమిటో దీర్ఘంగా ఆలోచించి చూడవలసి యున్నది. పరిశీలిస్తాను. ఇది పంచాయతీ సమితులకు సంబంధించినది.

అధ్యక్షా, ఇక జిల్లాపరిషత్తుల విషయం ఉన్నది. ఇందులో వచ్చిన ప్రధానమైన ప్రశ్నలు Standing Committees కు Chairman గా కలక్టరు ఎందుకు ఉండాలి ? జిల్లాపరిషత్తులకు చైర్మనుగా non-official ఉన్నప్పుడు ఈస్టాండింగ్ కమిటీకికూడా non-official ఎందుకు ఉండకూడదు ? అనేవి. మరొక non-officialను ఉంచుకోక కలెక్టరు ఎందుకు అన్నారు ఈవిషయం అనేక పర్యాయాలు చర్చకు వచ్చింది. జిల్లాపరిషత్తు పంచాయితీసమితుల బిల్లు చర్చించుకున్నప్పుడు సుదీర్ఘంగా చర్చలు జరిపాము Select Committee stageలో కూడ చర్చించుకున్నము. అన్ని చర్చలు ఐనతరువాత ఆఖరున యిటువంటినిర్ణయం తీసుకున్నామని సభ్యులదృష్టికి తెస్తున్నాను. బల్వంతరాయ్ మెహతాకమిటీ చేసిన recommendations లో జిల్లా పరిషత్తులకు కూడ కలెక్టరునే చైర్మనుగా ఉంచాలని, Standing Committee లకు non-officials ను వేసుకోవచ్చునని ఉన్నది. ఇప్పుడు స్టాండింగ్ కమిటీలకు కలెక్టరు చైర్మనుగా ఉన్నందువల్ల వచ్చే ప్రత్యేకమైన ఇబ్బంది ఏమిటో నా దృష్టికి తెస్తే తప్పకుండ పునరాలోచించుకోవచ్చును. ఊరికే కలెక్టరు ఎందుకు ఉండాలనే అభిప్రాయం తప్ప అంతకంటే ఏమీ కనబడ టములేదు. ఇదివరకు జిల్లాబోర్డులకు ఇటువంటిది లేదే, ఇప్పుడెందుకు అన్నట్లుగా

చెప్పారు. ఇదివరకు జిల్లా బోర్డులకున్న కార్యక్రమం ఏమిటి? ఇప్పుడు జిల్లా పరిషత్తుల కిచ్చే కార్యక్రమం ఏమిటి అనేది కూడ ఆలోచించవలసి యున్నది. జిల్లాలో వుండే district heads, departmental heads కూడ కొన్ని పనులకు జిల్లాపరిషత్తుద్వారా చేయవలసిన అవసరం ఉన్నది Practical గా అక్కడ వుండే జిల్లా అధికారు లందరుకూడ దాదాపు యీ జిల్లాపరిషత్తుకు executive officers గా function చేస్తున్నారని అనుకోవచ్చు అటువంటప్పుడు వీరందరిమీద over-all control కలెక్టరు చేతిలో ఉండడం మంచిది. District heads అందరినీ co-ordinate చేసి కార్యక్రమాలు సరిగా జరుగునట్లు చేయడానికి స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షుడుగా కలెక్టరే ఉండడం మంచిదనే అభిప్రాయంతో యీ విధంగా చేయడం జరిగింది కాని ఇందువల్ల వచ్చే నష్టమేమిటో నాకేమాత్రం కనుపించడం లేదు. ఏమి నష్టం వస్తుందో చెప్పండి? జిల్లాపరిషత్తుకు elected Chairman ఉంటున్నారు. ఎన్నుకోబడిన members ఉంటున్నారు, official గా కూర్చొనేది ఒక్క కలెక్టరు మాత్రమే. అక్కడి ఒక్క కలెక్టరు కూర్చున్నంత మాత్రాన, యీ నిర్ణయాలన్నీ మార్చుకోవాలని గాని, లేక వారి అభిప్రాయాలతో ఏకీభవించాలని గాని లేదు. ఇట్లా భావిస్తే మనలను మనం తక్కువగా చూచుకోవడమే అనే అభిప్రాయం కూడ నాకు ఉన్నది.

"మేము ఈ నిర్ణయం చేస్తున్నాము: దానిని అమలులో పెట్టవలసిన బాధ్యత మీ ఇద్దరిపై ఉంటుంది" అని అక్కడి చైర్మనుకు కలెక్టరుకు చెప్పే అవకాశాన్ని ఉపయోగించుకుని వ్యవహారం చేసుకోవలసి ఉంది. నిర్దుష్టంగా చెప్పవలసిన విషయం అది. ప్రస్తుతానికి నేను ఈ విధంగా అభిప్రాయపడుతున్నాను. ఇందులో ప్రత్యేకమైన కష్టం వచ్చి ఇది అనవసరం అని చెప్పే అనుభవం మనం సంపాదించుకున్నతరువాత తప్పకుండా చెప్పండి, సభవారి ముందుకు సవరణ తీసుకువస్తాను. సాకల్యంగా చర్చచేసుకుని, శాసనాన్ని అమలులో పెట్టుకుని, ఇపుడే ప్రారంభించినపుడు, ఇపుడే సవరణ తీసుకువస్తే కలుగబోయే వాతావరణం, కలిగే అభిప్రాయం దృష్టిలో పెట్టుకోవాలి. ఆలోచించే కలెక్టరును పెట్టాము. కలెక్టరువుంటే మంచిదని అనుకొని ఏర్పాటు చేశాము. ఈ రోజున కలెక్టరును తీసివేయాలంటే, జిల్లాలలో వుండే అనేక మంచి ఆఫీసర్లను కంట్రోలు చేసి కో-ఆర్డినేటుచేసే వాతావరణానికి ఎటువంటి 'ధక్కా' తగులుతుందో అనేది కూడ తమరు సద్భావంతో, సహృదయంతో ఆలోచిస్తారని నేను అనుకుంటున్నాను. జిల్లా బోర్డులకు ఉన్న అధికారాలు కూడ జిల్లాపరిషత్తులకు లేవని చెప్పడం జరిగింది. ఇది సరియైన వాదన కాదేమో అని అనుకుంటున్నాను. సరియైన వాదనే

అనుకోవచ్చు; నేను మనవిచేస్తాను—ఒక గౌరవ జిల్లాపరిషత్తు అధ్యక్షులు నాతో చెప్పారు. వారు ఇదివరకు జిల్లాబోర్డు అధ్యక్షులుగా ఉన్నారు. "ఏమండీ, మాకు ఇదివరకు ఎన్ని అధికారాలుండేవి; ఒక అయ్యవారో, అయ్యవారమ్మో వస్తే, ఏమైనా అప్లికేషన్ తీసుకువస్తే, ఫలానా ఉద్యోగం ఇస్తున్నాను, పోయి నీవు చేరు అని చెప్పేవారం; ఇప్పుడు ఇంత పెద్ద జిల్లాపరిషత్తు అధ్యక్షులు అయి హెచ్చు అధికారాలు వచ్చాయి, పరిపాలన అంతా హస్తగతమైనదని అనుకుంటున్నప్పుడు ఒక మాస్టరును కూడ వేసుకునే అధికారంలేకుండా చేసినారు, ఏమి ఈ అధికారాలు" అని అన్నారు. ఒకవ్యక్తిలో అధికారాలన్నీ కేంద్రీకృతం కాకుండా స్టాండింగ్ కమిటీలను వేసి వాటికి అధికారాలను ఇచ్చినపుడు అధికారాన్ని తొలగించామని, తీసివేశామని అనుకుంటే అది సరియైనవిషయం కాదని అనుకుంటాను ఇదివరకు మాదిరి ఎవరైనా సిఫార్సు చేస్తేనో, పైరవీ చేస్తేనో, పక్షపాతంతో వ్యవహరించే పద్ధతి తీసివేసి ఎంత మంది కావాలి అని పంచాయితీ సమితుల అవసరాలను తెలుసుకుని గ్రూపుకూటు చేసి panel ను ఏర్పాటుచేసుకొని అమలుజరపండి అని చెపితే ఇదివరకు ఉన్న అధికారం తీసివేశామని అనుకుంటే—ఒకవిధంగా తీసివేశామేమోకాని ప్రస్తుతం ఉన్న వాతావరణంలో—మనం more democratic minded గా decentralization న్యాయంగా జరగాలని అనుకున్నపుడు అటువంటిది అవసరమైనది. మేము జిల్లా పరిషత్తు అధ్యక్షు లందరిని ఆహ్వానం చేసాము. 14వ తేదీన సమావేశం జరుగుతుంది. వారు మూడు మాసాలలో సంపాదించిన అనుభవాన్ని, వచ్చిన కష్టాలను దృష్టిలోపెట్టుకుని ఇదివరకు జిల్లా బోర్డుల కుండే అధికారాలను ఏమి లేకుండా చేయడం జరిగిందో notes పంపాలని మేము ఇదివరకే instructions ఇచ్చి ఉన్నాము. కొంతమంది గౌరవ అధ్యక్షులు అపుడే తెలియజేసి ఉన్నారు కూడా. ఇవన్నీ సంపూర్ణంగా సాకల్యంగా చర్చచేసి ఏవైనా అధికారాలు ఈ విధంగా తీసివేశామనే భావం ఉంటే దానిని restore చేయడానికి ఏ మాత్రం ఆక్షేపణ లేదు. ఎంతవరకు సక్రమంగా అమలులోపెట్టుకుంటామనే భావం తప్ప అనధికారులకు అధికారాలను తీసివేసి అంతా అధికారుల హస్తగతం చేయాలనే అభిప్రాయం ఏమాత్రం లేదు. నేను దృఢంగా చెబుతున్నాను. అనుభవం సంపాదించి అన్నీ సవ్యంగా సక్రమంగా చేసుకుంటూ పోతూవుంటే ఇదివరకులేని అధికారాలేమైనా వుంటే వాటినికూడా ఇవ్వడానికి ఎటువంటి ఆక్షేపణ ఉండదు. ఆ విధంగా మనం జాగ్రత్తగా చేసుకోవచ్చును. పంచాయితీ సమితులకు మైనర్ ఇరిగేషన్ entrust చేసినట్లయితే మంచిది కాదేమో, చెరువులు మొదలైనవన్నీ దెబ్బతింటాయేమో, అనధికారులకు అప్పగిస్తే కొంతఆదాయం సంపాదించిపెట్టే వీటిని ఏమిచేస్తారో అనే సందేహం, వాదన లేకపోలేదు. కొంత విశ్వాసంతో అధికారాలను అనధికారులకు ఇవ్వాలనే కార్యక్రమం సంపూర్ణంగా తీసుకోవాలనే

అభిప్రాయం ఉంది కాబట్టి కొంత risk ఉన్నా అమలుచేయాలనే అభిప్రాయంతో, మైనర్ ఇరిగేషన్ వర్క్సు అన్నీ పంచాయతీ సమితులకు అప్పగించడానికి నిర్ణయం చేశాము. ఆ అభిప్రాయంతోనే పోతున్నాము కాని అధికారులను జిల్లా పరిషత్తులకు, నాన్ అఫీషియల్స్‌కు ఇవ్వకూడదనే ధోరణి ఏమాత్రం లేదు. హెచ్చు అధికారాలను ఇవ్వడానికి తగిన వాతావరణం ఉన్నపుడు ఇంకా ఎక్కువగా ఇవ్వాలనే మా ఆకాంక్ష; మా ఆశయం అని తమకు మనవిచేస్తున్నాను. జాయింట్ కలెక్టరు నియామకం గురించి కూడ కొంతమంది ప్రస్తావనచేశారు. నాన్ అఫీషియల్సుకు అధికారాలు ఇస్తున్నాముకదా, జాయింట్ కలెక్టర్లు ఎందుకు అన్నారు. దానిని ఇపుడు రెండు జిల్లాలలో మాత్రమే experiment చేస్తున్నారు. ప్లానింగ్‌కు ఎక్కువ concentration అవసరమని అనుకున్నపుడు కలెక్టరు attend చేయలేని ఇబ్బందులున్నాయని ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు ఈ విధంగా చేసిచూద్దామనే ఆలోచనతో జాయింటుకలెక్టరును వేయడం జరిగింది. ఈ ఏర్పాటు ఇపుడు మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలలో మాత్రమే ఉంది. పని లేకపోతే వారిని పెట్టామని కాదు. పని హెచ్చుగా ఉండి, ప్లానింగ్ వర్క్సును అనేక రంగాలలో కో ఆర్డినేటు చేయవలసిన అవసరం ఉందని District Heads మధ్య కో ఆర్డినేషన్ అవసరమైనదని తోచి ఈ విధంగా చేసిచూడాలనే అభిప్రాయం కలిగింది ఈ విషయంకూడా కొంతకాలం పోయిన తరువాత ఆలోచించుకుందాము. అనవసరమని అనుకుంటే జాయింటుకలెక్టర్లను అక్కడే ఉంచాలనే పట్టుదల ఏమీలేదు. ఇంజనీరింగ్ స్టాఫ్ విషయమైకూడా గౌరవసభ్యులు చెప్పారు. డివిజనల్ ఇంజనీరును జిల్లాపరిషత్తుక్రింద ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈ విషయమై ఇదివరకే ఆలోచన చేశారు ఇదివరకు ప్లానింగ్ అసిస్టెంటు ఇంజనీరుఉండేవాడు. ఇపుడు మరొక అసిస్టెంటు ఇంజనీరును - exclusively for Zilla Parishad - ఇవ్వాలని నిర్ణయం చేశాము. పంచాయతీ సమితులకుకూడ ఇదివరకు ఒక సూపర్‌వైజర్, Works Extension Officer ఉండేవాడు. ఇపుడు మరొక ఓవర్‌సీరును ప్రతి పంచాయతీసమితికి ఇవ్వాలని నిర్ణయంచేశాము. ఇదివరకే నిర్ణయించిన పరిమితులున్నాయి. వాటికి అనుగుణంగా అధికారాలను నిర్ణయించి వాటిని దాటినపుడు టెక్నికల్ శాంక్షన్ existing arrangements ప్రకారం డివిజనల్ ఇంజనీరుగాని ఎక్జిక్యూటివ్ ఇంజనీరుగాని ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. ఇది సవ్యంగా సాగిపోతుందనే అభిప్రాయం. ఇవి క్రొత్తగా వచ్చాయి. కొంతకాలం చూచినతరువాత ఏదైనా ఇబ్బంది జరుగుతోందని దృష్టికివస్తే మార్పుచేసుకోవచ్చును. Additional staff అగత్యం కనిపించిన వెంటనే అసిస్టెంటు ఇంజనీరును పంచాయితీ సమితికి అదనంగా సూపర్‌వైజరును ఓవర్‌సీరును ఇవ్వడానికి ఉత్తరువులు జరిగాయి. ఇందులో ఏమైనా మార్పు అవసరమైతే కొంత అనుభవం వచ్చిన తరువాత

మాయకుంటాము. అధ్యక్షా, Local Development Works, Village Roads Development Co-operative Scheme, Roads and village plans, Schemes under panchayat equalisation fund - అంటూ ఉన్నాయి ఇవి నాలుగు వేర్వేరు స్కీములుగా కనిపిస్తున్నా పనులు మాత్రం అన్నె కార్యక్రమాల క్రింద దాదాపు సమానంగా ఉన్నాయి. "గందరగోళం కలిగేటట్లుగా ఎన్నో పేర్లు పెట్టాము; లోకల్ డెవలప్ మెంటు వర్క్స్ శాంక్షన్ చేసేది ఒకరు, మిగతావాటిని శాంక్షన్ చేసేవారు వేరు" అని చెప్పారు.- దానిని ఆలోచించి ఇకముందు యావత్తు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్తులకు అప్పగించాలనే నిర్ణయం చేయడం జరిగింది. L. D. Works కానివ్వండి, Roads and village plans కానివ్వండి, equalisation fund క్రింద ఇచ్చేది కానివ్వండి, అంతా జిల్లాపరిషత్తుకే ఇస్తాము కనుక అక్కడ ఉండే వివిధ పంచాయితీలు, పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తునుంచే తీసుకోవచ్చు. జిల్లా పరిషత్తులకు ఆ పనులను ఇవ్వడం కాకుండా వాటిని నిర్వహించడం, నిర్వహింపజేయడం ఈ కార్యక్రమం అంతా జిల్లా పరిషత్తులకే ఇవ్వడం జరుగుతోంది. పోతే Village Road Development Co-operative Scheme క్రింద వచ్చే చిన్న పనులన్నీ కేంద్రప్రభుత్వం వరకు పోయి రావాలా అనేమాట చెప్పడం జరిగింది. ఈ విషయం నేనూ చూచాను. ఇది ఎంత అనవసరమో నాకు మంచిమాట రావడంలేదు. ఇది అన్యాయమైన విషయం అని నేను అంగీకరిస్తున్నాను. ఎక్కడో రాష్ట్రంలోని జిల్లాలో చేసుకునే చిన్న పనికి కూడ కేంద్రప్రభుత్వం వారు 'మేమే చూస్తాము' అంటే decentralisation అని మనం చేసుకునే కార్యక్రమానికి అర్థం లేదేమో అనే అభిప్రాయం నాకు కలుగుతోంది. ఈ విషయమై ఇదివరకే కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఇది చిన్న విషయం అయినప్పటికి రేపు నేను వెళ్ళినపుడు ప్రత్యేకంగా మాట్లాడి 'Village Road Development Co-operative Scheme క్రింద మీరు ఇంత మొత్తం ఇవ్వగలుగుతామని చెప్పండి; మా అవసరాన్నిబట్టి జిల్లా పరిషత్తులతో ఆలోచించి మేము allot చేసుకుంటాము' అని చెప్పి దానిని సాధించాలనే అభిప్రాయం ఉంది. సభ్యులు చెప్పిన అభిప్రాయాలతో అంగీకరిస్తూ దానికి చేయవలసిన ప్రయత్నం చేస్తాను. అధ్యక్షా, ట్రయినింగు కార్యక్రమం గురించి కొంతమంది ప్రస్తావన చేశారు. అనేక విధాలుగా మనం ట్రయినింగ్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. పంచాయితీ సభ్యులు అనేక చోట్ల క్రొత్తగా ఎన్నికైనవారు ఉన్నారు. ప్రెసిడెంటులకు సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వడానికి Extension Officer, S. E. O. ద్వారా ప్రయత్నం చేస్తున్నాము. గ్రామసహాయకులు, గ్రామరక్షకులనే వారికి ట్రయినింగు ఇవ్వడానికి ఏర్పాటు జరుగుతున్నది. ఇదిమాత్రం చాలదని ఇంకా వీరందరికి

Higher training ఉండాలని అనుకుని ట్రయినింగ్ ఇప్పించడానికి కొంత మంది ఆఫీసర్లకు నాన్-అఫీషియల్సుకు ఇక్కడ ట్రయినింగు ఇప్పిస్తున్నాము. ఆ కార్యక్రమం త్వరలో ప్రారంభం అవుతుంది.

దీనియొక్క భావం ఏమంటే అందరంకూడ నూతనమైన మార్పుల spirit గ్రహించి జాగ్రత్తగా ముందుకు పోయే వీలుగా గ్రామపంచాయితీ సభ్యులనుంచి జిల్లాపరిషత్తు అధ్యక్షులవరకు training తీసుకోవడం మంచిది. శిక్షణ వివిధ రంగాలలో శాసనసభ్యులకు, Consultative Committee Members కు ఉంది ఈ మధ్య స్నేహితులు ముస్సోరీ వెళ్ళి రావడం జరిగింది. ఈ విషయంలో మన శాసనసభ్యులు హెచ్చు శ్రద్ధ తీసుకుని ఇంకా ఎవరైనా యీ ప్రత్యేకమైన శిక్షణ తీసుకుంటామని నాకు వ్రాస్తే నేను సంతోషిస్తాను. ఎందుకంటే ఒక్కొక్కప్పుడు మనకు ఇచ్చిన quota పూర్తిచేసుకోకుండా ఉండడం కూడ జరుగుతున్నది అందువల్ల యీ విషయంలో మనం శ్రద్ధ తీసుకోవాలి. పంచాయతీసమితి సభ్యులను, పంచాయతి ప్రెసిడెంట్లను ట్రెయినింగుకు పంపించి దానిని సవ్యంగా సాగించి ఫలితాలను పెంచడానికి వీలుగా గౌరవసభ్యులు సహాయపడతారని నేను ఆశిస్తున్నాను. ఇది కేవలం అనధికారులకే కాదు. ఈ pattern లోనీ కార్యక్రమాలలో ఉండే అధికారు లందరికీ ట్రెయినింగు ఇస్తున్నాము. మీకు తెలుసు, Village Level Workers కు కొన్ని సంవత్సరాల ట్రెయినింగు ఉంది అది అయిన తరువాత refresher course పెడుతున్నాము. S. E. Os. కి ట్రెయినింగు ఉంది. Extension Officers కి ట్రెయినింగు ఉంది B.D.Os కి ట్రెయినింగు ఉంది. ఈ విధముగా ఇందులో పనిచేసే వారందరికి ట్రెయినింగు ఇచ్చి వారికి అనుభవం, అభిరుచి లేకపోయినా వాటిని కలిగించడానికి యీ కార్యక్రమం సాగుతున్నది. ఇది చాలదు అనే అభిప్రాయంతో యీ కార్యక్రమం ఎంతో జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది. దీనికి ఎక్కడా లోటు రాకూడదు అనే అభిప్రాయంతో క్రొత్తగా వచ్చిన పంచాయితి సమితులలో, జిల్లాపరిషత్తులలో State wide గా ఉండే ఆఫీసర్లందరినీ, కలెక్టర్లను, జిల్లాపరిషత్తు శెక్రటరీలను వీరందరినీకూడ కొన్ని zones గా చేసి వీరందరియొక్క conference పిలవడం జరిగింది. మన డెవలప్మెంటు కమీషనరు, అడిషనల్ డెవలప్మెంటు కమీషనరు, నేను కూడ వరంగల్లులోను, హైదరాబాదులోను జరిగిన conference లకు వెళ్ళటం జరిగింది. అక్కడ వారు జిల్లాపరిషత్తు, పంచాయితీ సమితుల చట్టమును అమలు చేయుటలో వారికి వచ్చిన సందేహములను చెప్పడం జరిగింది. ఆ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. మాస్టర్ల జీతాలు ఇవ్వడంలో జరిగే జాప్యం గురించి works funds transfer కాకుండా జాప్యం

జరగడం గురించి అనేకమంది వ్రాసినప్పుడు వెనువెంటనే చర్యలు జరిపి సందేహాలు నివృత్తిచేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రతిబంధకం రాకుండా చేయడానికి కూడ కార్యక్రమాలు చేస్తున్నాం. ఇది అయిన తరువాత జిల్లా పరిషత్తుల అధ్యక్షుల కాన్ఫరెన్సు 14 వ తేదీన ఏర్పాటుచేసినాము. గౌరవనీయులైన కేంద్ర సమాజ అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ డే గారు కూడ దానికి వస్తున్నారు. అక్కడ కూడా అనేక విషయాలను చర్చచేసుకొని వారు ఒక చోట officials తో మాటలాడి వారి ఇబ్బందులు ఏమిటో తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇంకొక ప్రక్కన అనధికారులను అడిగి వారి అనుభవం ఏమిటో వారికి వచ్చిన కష్టాలు ఏమిటో వారు చెప్పిన విషయాలు తెలుసుకున్న తరువాత దానిపైన కూడ నిర్ణయాలు తీసుకోడానికి వీలుగా ఆ పని చేస్తున్నారు. ఆ కార్యక్రమం అయిపోయిన తరువాత regional గా మూడు లేక నాలుగు ప్రదేశాలలో రాష్ట్రం అంతటా ఉండే పంచాయితి సమితి అధ్యక్షులను పిలిచి ఒక seminar ను గాని conference ను గాని ఏర్పాటుచేసి వారి అనుభవాలను తెలుసుకొని వారి ఇబ్బందులను తొలగించడానికి ఒక కార్యక్రమం నిర్ణయించి ప్రభుత్వం ముందుకు పోతుంది. గతంలో కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికి నూతన వాతావరణంలో క్రొత్త శాసనం అమలు సవ్యంగా సాగిపోవడానికి తీసుకోవలసిన చర్యలన్నిటినీ ప్రభుత్వం జాగ్రత్తగా తీసుకుంటున్నది. అందువల్ల అందరు ఈ కార్యక్రమానికి సహకరించి సాగిపోయేటట్లు చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత అనధికారులకు అధికారులకు మధ్య ఉండే సంబంధం గురించి చెప్పవలసి ఉంది కొంతమంది ఆఫీసర్లతో నేను మాటలాడినప్పుడు వారు కష్టంగా కొన్ని విషయాలను మంచి ఉద్దేశంతోనే చెప్పారు. "మాకు అధికారాలు ఏమున్నాయి? మాకు supervision ఏముంది? ఈ కార్యక్రమం అంతా అనధికారుల చేతులలోకి పోయింది కదా" అనే relaxed attitude తో "మా పనికాదు, మా కార్యక్రమం కాదు" అనే భావం వచ్చినమాట కూడ వాస్తవం అటువంటివారిని నేను కలిసికొన్నప్పుడు నేను "అది సరి కాదు. అందరమును భాగస్వాములమే. అధికారులు, అనధికారులు అందరమును కలిసి అడుగు అడుగు వేసుకుంటూ కార్యక్రమమును ముందుకు తీసుకుపోవలసి ఉంది" అని చెప్పడం జరిగింది. అనధికారులకు కూడ ఇదివరకు లేనటువంటి అధికారాలు వచ్చినవి కనుక వారు గురుతరమైన బాధ్యత తీసుకోవలసినదని ప్రత్యేకంగా చెప్పాలి. ఉద్యోగస్థులలో కూడ ఉపేక్షాభావంలో ఉన్నవారు లేరని అనను. అటువంటి వారిని సర్దుబాటుచేసుకోవలసిన అవసరం ఉంది. క్రొత్తగా అధికారం వచ్చిన వారు హద్దు దాటి, పరిమితి దాటి ముందుకుపోయేవారు ఉన్నారు. ఉదాహరణకు ఒక పంచాయితి అధ్యక్షులు టెలిగ్రాము పంపించినారు. B. D. O.

చెప్పకుండా జీపు తీసుకుని, ఎక్కడికో పోయారని, పంచాయితి వైస్-ప్రెసిడెంటు జీపుతో మూడు రోజులుగా కనపడడంలేదనీ, పంచాయితి అధ్యక్షులు వేటకు తీసుకుపోయ రని కూడా తెలిసింది. లోపం అక్కడా ఉంది ఇక్కడా ఉంది. ఉదాహరణకు చెప్పాను. దీనికి న్యాయం ఎల్లా చేసుకోవాలో ఆ విధముగా చేసుకోవలసి ఉంటుంది. కనుక యీ బాధ్యత అధికారులపైన ఉందని అనధి కారులు అనుకోవడం, అనధికారులది అయిపోయింది మాకు ఏమీ సంబంధం లేదని అధికారులు అనుకోవడం కూడదు. ఆ భావం అటు రాకూడదు, ఇటు కూడ రాకూడదు. గౌరవ సభ్యులు యీ కార్యక్రమమును పార్టీరహిత కార్య క్రమముగా తీసుకుని శ్రద్ధవహిస్తున్నందుకు నాకు చాల సంతోషముగా ఉంది. ప్రభుత్వము - నాకు సంబంధించినంతవరకు తప్పకుండా నేను అదే దృష్టిని పెట్టు కుంటాను. సభ్యులు ఏ పక్షానికి చెందినవారైనా శాసనసభలోను, జిల్లాపరిషత్తుల లోను, పంచాయతి సమితులలోను, పంచాయితి బోర్డులలోను ఆవిధముగా పని చేసి అధికారుల సంపూర్ణ సహకారం, సలహా పొందగలరని ఆశిస్తున్నాను. మనం చేసే పనులకు వారి సహకారం అవసరం కనుక అటువంటి సుహృద్భావం, సమన్వయదృక్పథంతో మనం ముందుకు సాగిపోవలసిఉందని విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రధానమైనఅంశాలకు జవాబు చెప్పుకున్నాను. బహుశః ఇప్పటికే చాల కాలాన్ని తీసుకున్నారు. ఇంక ఐదు లేక పదినిముషాలలో పూర్తిచేస్తాను. సభ్యులు చెప్పిన చిన్న చిన్న విషయాలకు వస్తాను ఎల్లందు నియోజకవర్గానికి చెందిన శాసన సభ్యులు ఖమ్మం జిల్లాలో bogus wells గురించి ప్రస్తావన చేసినారు. దానిని గురించి వెంటనే జవాబు చెప్పలేను. Bogus wells గురించి కనుక్కుంటాను కాని ఇటువంటి సందర్భాలలో ఎప్పుడు శాసనసభలో చర్చకు వచ్చేంతవరకు ఆగ కుండా తప్పనిసరిగా నాకు తెలియజేయవలెనని విన్నవించుకుంటున్నాను. వారు తెలియజేసినట్లయితే వెంటనే చర్యతీసుకొనడానికి వీలవుతుంది. ఆ విధముగా కాకుండా నేను ప్రత్యేకంగా శాసన సభ్యులకు విజ్ఞప్తిచేసేది ఏమంటే అవసర మైతే తప్పకుండా D O. వ్రాసి personal letter అని mark చేసి దానిలో అట్లాంటివి చెబితే తప్పకుండా డిపార్టుమెంటులో ఇంక్వయిరీ చేసి చర్యతీసు కోవడమే కాకుండా అక్కడకు సంచారముపోయేటప్పుడు వారు వ్రాసిన ఉత్తరం దగ్గరపెట్టుకొని సెక్రటరీలకుకూడ తెలియనీయకుండా surprise visit చేసి న్యాయముగా ఉన్న పరిస్థితులను తెలుసుకోవాలని నా సంకల్పం. అయితే నాకు వ్రాసేముందు గౌరవసభ్యులు ఎవరో చెప్పినారని కాకుండా వారు సంతృప్తిపడి వ్రాయవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను. లేకుంటే వారి కాలము నా కాలము వృధా అవుతవి. ఉన్న విషయాలను నా దృష్టికి తెస్తే తప్పకుండా న్యాయం కలుగ జేయడం మన విద్యుక్త ధర్మం. దానిలో ఎవరికీ అభిప్రాయభేదం ఉండవలసిన

అవసరంలేదు. ఫలానాచోట జరుగకూడని పని జరిగిందని తప్పకుండా నా దృష్టికి తీసుకొనిరండి.

B. D. O. రమణారెడ్డిగారి విషయం చెప్పారు. ఆ వివరాలన్నీ ఈ సందర్భంలో చెప్పకపోవటమే మంచిదని అనుకొంటున్నాను. దానిపై కొన్నివిషయాలు, వివరాలు ఆలోచనలో ఉన్నప్పుడు ఇప్పుడు వాటిగురించి చెప్పినందువల్ల అసలు జరిగేదానికే విఘాతం కలుగవచ్చు. అందువల్ల దానిని సత్వరమే పరిష్కారంచేస్తామని చెబుతున్నాను.

గౌరవ సభ్యులు కొన్ని ప్రస్తావనచేయకూడని విషయాలు ఈసందర్భంలో ప్రస్తావించారేమోనని అనుకొంటున్నాను. నల్గొండ జిల్లాపరిషత్తు అధ్యక్షుని గురించి మాట్లాడుతూ కోతికి కొబ్బరికాయ దొరికినట్లుగా ఉందనే మాటను ఉపయోగించారు. వారు సభలో లేనప్పుడు, వారు defend చేసుకొనటానికి ఏదైనా చెప్పకోటానికి అవకాశం లేనప్పుడు వారిగురించి ప్రస్తావించి ఉండకపోతే బాగుండేదని అనుకొంటున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్): మేము చెప్పింది నల్గొండ జిల్లాపరిషత్ అధ్యక్షునిగురించి కాదు. ఖమ్మంజిల్లా అధ్యక్షుని గురించి.

మిస్టర్ స్పీకర్: ఎవరైనా non-officials గురించి పేర్లెత్తి ఇక్కడ చెప్పకూడదు. Officials గురించి చెబితే మంత్రులు సమాధానం యిస్తారు. తక్కినవారి గురించి ఏమి చెప్పినా సమాధానం చెప్పేవారు లేరు కనుక వారిని గురించి ఇక్కడ ఏమీ చెప్పకూడదు. ఉత్తరం వ్రాస్తే విచారిస్తారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: పేరు చెప్పలేదండి. జనరల్‌గా...

మిస్టర్ స్పీకర్: ఫలానా అధ్యక్షుడు అని చెబితే పేరు చెప్పినట్లే. ఇక్కడకు వచ్చి జవాబు చెప్పకోలేని వారి గురించి చెప్పటం, వర్ణనచేయటం మానివేయండి

శ్రీ జి ఎలమందారెడ్డి (కనిగిరి): మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే కొంత మంచి జరుగుతుందనే అభిప్రాయమే కాని ప్రత్యేకంగా వ్యక్తులగురించి చెప్పాలనే ఉద్దేశం మాకు లేదు.

శ్రీ పి. రంగారెడ్డి: ప్రత్యేకమైన పనులగురించి చెబితే నాకు ఆక్షేపణ లేదు. అక్కడ ఆయన ఏదో ప్రచారం చేస్తున్నారు. కమ్యూనిస్టులను తుడిచి పారేస్తున్నారని చెప్పటం జరిగింది ఈ కార్యక్రమానికి ఈ శాఖకు సంబంధించి చెబితే నాకు ఆక్షేపణలేదు. ఆయన ఇక్కడ లేనప్పుడు ఆయన చేస్తున్న పనుల గురించి, ఆయన రాజకీయాల గురించి చెబుతూ 'కోతికి కొబ్బరికాయ' అనే

ఘాసైనమాట అంటే ఆయన కూడ 'కనకపు సింహాసనమున......' అని బైట అనవచ్చు. అటువంటివి మనస్సుకు కష్టంగా ఉంటాయి కనుక తీసుకురాకుండా ఉంటే మంచిదనుకొంటాను.

దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు సీక్రెట్ బాలెట్ గురించి చెప్పారు. దానికి సమాధానం చెప్పాను స్టాండింగ్ కమిటీలకు ఎన్నికలు ఒక ఆఫీసర్ వచ్చి కండక్ట్ చేస్తే మంచిది. ప్రెసిడెండ్ అయినవెంటనే ఆ వ్యక్తి ఒరపించటం వల్ల అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఆ విషయాలన్నీ ఇక్కడ చర్చించ బడ్డాయి. ఒకవైపు అనధికారులకు అధికారాలు ఇవ్వాలని చెబుతున్నాము. అదేవిధంగా మునిసిపాలిటీలలో చేస్తున్నాము. ఎవరు అధ్యక్షులవుతారో వారే ఇతర కార్యక్రమాలను కండక్టుచేయడం జరుగుతున్నది కాని ఒక ఆఫీసరు వచ్చి కండక్టు చేయటం మంచిదికాదేమో, ఎక్కడైనా అన్యాయం జరుగుతుంటే అలా అన్యాయం జరుగకుండా సర్దుబాటు చేయటానికి ప్రయత్నిస్తాము.

ఒక గౌరవ సభ్యుడు: సీక్రెట్ బ్యాలెట్‌ను జరపమని నేను కోరాను

శ్రీ పి. రంగారెడ్డి. ఇప్పుడు సీక్రెట్ బ్యాలెట్ పద్ధతే ఉన్నది. వారు బాక్సు సిస్టమ్ పెట్టించండి అని చెప్పారు. ఇక్కడ అదే పద్ధతి వున్నది. బహిరంగంగా చేతులు ఎత్తించటం, పేర్లు చెప్పించటం లేదు. ఎక్కడో చదువురాని వారు వుంటే వారిచేత మాత్రం అధ్యక్షుడు పేరు చెప్పించి మార్కుచేయించటము జరుగుతున్నది. ఎక్కడైనా ఇబ్బందివుంటే ఆలోచిస్తామని చెబుతున్నాను.

మిరియాలగూడ నియోజకవర్గం శాసనసభ్యులు స్టేజ్ 1 ఫండ్సు లాప్సు అవుతున్నాయని చెప్పారు. అటువంటి లాప్సు ఏమీలేదు. ఒక సంవత్సరం పూర్తికాకపోతే అయిదు సంవత్సరముల కాలంలో ఆ ఎమౌంట్ ఖర్చుపెట్టుకోవాలి. స్పిల్ ఓవర్‌గా ఒక సంవత్సరంనుండి యింకో సంవత్సరానికి వస్తే ఆక్షేపణ వుండదు. దానిలో ఇబ్బంది ఏమీ లేదని చెబుతున్నాను.

మధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎస్.ఈ.ఓ లో లాంగ్వేజ్ డిఫికల్టీ వుందనే విషయం చెప్పారు. ఆమెకు మరాఠీ వచ్చుననో, రాదనో ఏదో చెప్పారు. అటువంటి ప్రత్యేకమైన ఇబ్బంది వుంటే ఆలోచిస్తాము.

అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రైమరి హెల్తు సెంటర్ గురించి, ఇతర జనరల్ ఐటమ్సు గురించి చెప్పారు. ఆ విషయంలో పంచాయితి సమితి ఒకతీర్మానంచేసింది. ఆతీర్మానాన్ని ప్రభుత్వం గౌరవించటంలేదని వారు చెప్పారు. కాని పంచాయితి సమితి చేసిన నిర్ణయానికి ముందే ఎప్పుడో డిస్ట్రిక్టు ప్లానింగు అండ్ ఎడ్వైజరికమిటివారు యునానిమస్‌గా పాస్‌చేసి పంపించారు. ఆ కమిటిలో శాసనసభ్యులు కూడ వున్నారు. ఆ కమిటి యునానిమస్‌గా

పాస్ చేసిపంపినదానిని అచ్యుతాపురంలో రావలసిన కంట్రిబ్యూషన్ సకాలంలో రాకుండా వున్నప్పుడు ప్రభుత్వం ఆ కమిటీ చేసిన నిర్ణయాన్ని తిరగతోడి చేయటం కష్టమేమో ? అయినా యింకా దానిపై అంతిమనిర్ణయం తీసుకోన లేదు. ప్రస్తుతం నావద్ద వున్న ఇన్‌ఫర్ మేషన్ అందచేశాను.

శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) : అచ్యుతాపురంలో నిర్ణయించటానికి ముందు కలెక్టరు...

*Mr. Speaker* : **Will you please sit ? I am not going to allow you.**

శ్రీ పి. రంగారెడ్డి : ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు - వారిక్కడ లేరు వుండివుంటే బాగుండేదేమో - చెప్పిన విషయాల్లో ఒక ముఖ్యమైన విషయం వుంది. వుమన్ ఎస్.ఈ.ఒ. లను బి.డి.ఓ. లుగా ప్రమోట్ చేయండని వారు చెప్పారు. అలా చేయకూడదని బాన్ ఏమీ లేదు. కుమారి అన్నపూర్ణ అనే ఆమెను ఎస్ ఈ ఓ. నుండి బి.డి ఓ. కు ప్రమోట్ చేశాము. కాని నేను విన్నది ఎంతోమందితో తిరిగి వ్యవహరించడం కష్టంగా వుంటుందనే భావం ఆమె వ్యక్తపరిచిందని. అదే కేడర్‌లో హోమ్ సైన్స్ వింగ్ అనేది వుంది. ఇంకా జిల్లాలలో అసిస్టెంట్ వుమెన్ వెల్‌ఫేర్ ఆఫీసరుగా ఎప్పాయింట్ చేయవచ్చు, బి.డి.ఓ. లుగా కాక ఈ రెంటికీ ప్రమోట్ చేసే విషయం పరిశీలిస్తాను.

జహీరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రైమరి హెల్తుసెంటరు గురించి చెప్పారు. అక్కడ యింకా కంట్రిబ్యూషన్ రావలసివుంది. అది పూర్తి చేయిస్తే తుది నిర్ణయం తీసుకొనటానికి ఇబ్బంది లేదు. అక్కడ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ జరిగింది. పడిపోతున్నాయని చెప్పారు. అక్కడే కాదు, చాలాచోట్ల హరిజన కాలనీస్ కట్టడం పడిపోవటం జరుగుతున్నది. అన్నిటిని పరిశీలించి తగిన ప్రయత్నాలు చేస్తాము.

పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు బావులకు డబ్బు చాలటం లేదని చెప్పారు. దానికి ఇదివరకే సమాధానం చెప్పాను. ఈక్వలైజేషన్‌ఫండ్ వున్నది. లోకల్ డెవలప్‌మెంట్ వర్క్సు క్రింద తీసుకొని పనిచేయించవచ్చు.

సిర్‌పూర్ నియోజక శాసనసభ్యులు కరప్షన్‌గురించి చెప్పారు. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ డామ్ ఇన్ సివార్ విలేజ్ వున్నది. అక్కడ డామ్ లేదు. డబ్బు మాత్రం తీసుకొన్నారనో, లేక కంట్రాక్టరుకు పే చేశారనో వారు చెప్పారు. నేను యింకా దానికి సంబంధించి ఇన్ఫర్ మేషన్ తెప్పించలేకపోయినాను. వారు దాని విషయమై పర్టిక్యులర్స్ ఇస్తే తప్పకుండా చర్యతీసుకొంటాను.

మైదుకూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రైమరీ ఎడ్యుకేషన్ టీచర్స్‌కు గల పనుల తాహతుకు తగ్గట్టుగా వారికి ట్రైనింగ్ లేకుండా వుందని తెల్పారు. ఆ విషయం ఎడ్యుకేషనల్ మినిష్టరుగారు ఆలోచిస్తారు.

పెద్దాపురం నియోజకవర్గ సభ్యులు కంపోస్టు అంతా వేస్తే పంటలు పోయాయని చెప్పారు. నా అభిప్రాయం డోస్ ఎక్కువగా పడివుండవచ్చు. అదికూడా చూస్తామని మనవి చేస్తున్నాను.

తరువాత హిందూపురం శాసన సభ్యులు Local Development Works కోసము local మనుష్యులనే ఉపయోగించాలని చెప్పారు, ఈ సూచనతో నేను ఏకీభవిస్తున్నాను. అసలు ఈ works ను నిర్వహించడములో ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యమే అది. Local people తప్ప, మరెక్కడినుంచో తీసుకుని రావాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము కాదు అందువల్ల ఇదివరకు సభ్యులు ఏలాంటి సూచనలు చేశారో అవి అన్నీ ఆలోచించి, దానికి ఎక్కడెక్కడ అయితే ఏయే materials అవసరమో అవేఉపయోగించేటట్లుగా ఏయే ఉత్తరువులు అవసరమో, అవి జారీ చేస్తాము. అంతేకాకుండా అసలు Pattern of Houses ను బట్టి అక్కడ ఉండే లోకల్ పరిస్థితులను బట్టి కొంత మనము మార్పు వేయవలసి ఉంటుంది. ఏదైతే చేయాలని చెబుతారో, అదే మనము చేసుకోవాలి అంటే, అది ఒక్కొక్కప్పుడు అనవసరముగ కూడ ఉంటుంది. కాబట్టి మనకు డబ్బు చాలక కరువుగా ఉన్నప్పుడు హెచ్చు విలువగల భవనాల కోసము పోవలసిన పనిలేదు. అందువల్ల అదికూడ చేసుకోవచ్చును తరువాత సత్తెనపల్లి శాసన సభ్యులు గోపాలకృష్ణయ్యగారు L. D. Works stop అయినవని చెప్పారు. కాని అవేమి stop కాలేదు. ఈ సంవత్సరము కూడ అవి జరుగుతూనే ఉన్నవి. అందులో ముఖ్యంగా ఈ L. D. Works విషయములో గత సంవత్సరము drinking water కే ఉపయోగించుకోండి అని చెప్పడముకూడ జరిగింది. ఈ సంవత్సరము ఒక్క drinking water supply schemes కే కాదు. ఇతరత్రా మనము normal గా చేస్తున్నటువంటి పనులకు కూడ ఉపయోగించుకోవచ్చునని చెబుతున్నాను. ఇదిగాక Hatching Centres విషయములోకూడ కొంతశ్రద్ధ వహించాలని అన్నారు. అది ఎట్లా hatch చేసేది, దాని యొక్క అనుభవముకూడ సంపాదించడము మంచిదే. అందును గురించి అక్కడ ఏవైనా పొరబాట్లు జరిగిఉంటే, అవి సడలింపజేయవచ్చు. ఈ అనుభవాన్ని వారు మరచిపోకుండా అదేవిధముగా చెబుతూంటే, అక్కడ పొరబాట్లు జరిగితే సర్దుబాటుచేస్తుంది అని వారికి చెబుతున్నాను. తరువాత నందికొట్కూరు శాసనసభ్యులు క్రిస్టియన్సును co-opt చేసుకున్నారని అన్నారు. ఇతరులు ఎంతోమంది ఉండగా వారినే తీసుకున్నారెందుకు అని అన్నారు. అక్కడ

శాసనసభ్యులు అక్కడ సభలో కూర్చున్నప్పుడు, క్రిస్టియన్సునే ఎందువల్ల co-opt చేసుకున్నారో తెలియదు. ఎందువల్ల ఆ విధముగ చేశారో దర్యాప్తు చేస్తాను. ఇదిగాక గ్రామాలలో హాస్పిటల్సు విరివిగా పెట్టాలని అన్నారు. ఈ విషయము జిల్లాపరిషత్తులో గౌ॥ సభ్యులే సంప్రదించవచ్చు. అక్కడ ఏవైనా rural dispensaries అవసరమైతే అదికూడ వారితో సంప్రదించి ఏర్పాటు చేసుకోవచ్చు. తరువాత చీపురుపల్లి నియోజకవర్గ సభ్యులు మాట్లాడుతూ కొన్ని మంచిసలహాలే ఇచ్చారు. వాటినిగురించి అవి general గా చెప్పినప్పుడు చాలామటుకు వాటిని cover చేశాను. తరువాత longer distance roads ను ఏమిచేయబోతారని అడిగారు. ఆ roads ఎంత పొడుగో చూచి, అవి జిల్లా పరిషత్తులు చేయరానివిగా ఉంటే, అవి మరి దేనిక్రిందికి తీసుకునిరావాలో విచారించి తెలియజేస్తాను. తరువాత ఆసిఫాబాదు శాసనసభ్యులు కూడ మాట్లాడారు వారి తరువాత ఆదిలాబాదు శాసనసభ్యులు ఎక్కువగ మునిసిపాలిటీలను గురించి చెప్పారు బహుశ ఈ విషయాన్ని గురించి Local Administration శాఖామంత్రిగారు సమాధానము చెబుతారు. తరువాత సిద్దిపేట సభ్యులు Agricultural Department అంతా overhaul చేయాలని అన్నారు. అందులో ఏది overhaul చేయాలో ఏమిటో, ఆలోచిస్తాను. తరువాత co-option of members విషయములో చాలా అన్యాయము జరిగిందని అన్నారు దానికి కొంత కారణము ఉంటే ఉండవచ్చు. కాని co-opt చేసుకునేటప్పుడు అంతమంది పంచాయితీ ప్రెసిడెంట్లు వచ్చి సభలో కూర్చొని ఉన్నప్పుడు బహుశ వారందరికి దానికి కారణములు ఏమిటో వారికి తెలిసే ఉంటుంది Co-option of members ఆ శాఖకు సంబంధించినది. బహుశ ఆ శాఖలో మంచి అనుభవము సంపాదించినవారిని, వారి అనుభవమును ఉపయోగించుకోటానికే వారిని co-opt చేసుకుని ఉంటే ఉండవచ్చు. నిజానికి అలాంటివారినే co-opt చేసుకోవడము మంచిది. అందుకోసమే ఈ co-option principle పెట్టాము. ఆ spirit కు ఎక్కడైనా కొంతవరకు దూరముగ ఉంటే దానిని అక్కడనే సర్దుబాటు చేసుకోవాలి ఏదైనా అభ్యంతరము ఉంటే, దానిని ఆ co-option time లోనే శ్రద్ధతీసుకుని వారితో సంప్రదించి చేసుకోవలసిఉన్నది. తరువాత కోసిగి శాసనసభ్యులు మాట్లాడుతూ fertilisers అంతా సమితిద్వారా సప్లయి జరపాలని సూచించారు. ఈ విషయములో కొంత మార్పుతీసుకుని రాబోతున్నాము. ప్రతి సమితికి కూడ ఎంత fertilisors అవసరమో చూచి, ఆసమితి క్రింద ఎన్నిగ్రామాలలో అక్కడ Co-operative Societies యొక్క Presidents ద్వారా ఇవ్వాలనా, లేకపోతే ఈ distribution ఏవిధముగ జరిపించాలి అనేది ఆలోచనలో ఉన్నది. ఈ విషయాన్ని గురించి త్వరలోనే తుదినిర్ణయము చేయబడుతుంది. తరువాత చొప్పదండి సభ్యులు మాట్లాడుతూ కరీమ్‌నగర్ లో స్కూల్సు

అన్నీకూడ **damaged condition** లో ఉన్నవని అన్నారు. అదిగాక శిరిశిల్ల తాలూకాలో బావులవిషయము చెప్పారు. వాటినిగురించి కూడ ఆలోచిస్తాను. ఇంకా ఎక్కువ వివరాలు ఇస్తేమంచిది. భవిష్యత్తులో జరగవలసిన విషయములు ఉంటే, అవి నాదృష్టికి తేవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత జగిత్యాల సభ్యులు మాట్లాడుతూ ఇంకా ఏదైనా ఒక కమిటీని వేసే ఆలోచన చేయమని కోరారు. ఒక నూతన దృక్పథముతో మనము రాష్ట్ర పరిపాలన జిల్లాపరిషత్తుల ద్వారా, పంచాయతీ సమితులద్వారా, పంచాయతి బోర్డులద్వారా సాగించ దలచుకున్నాము. అది మనము ఇప్పుడు జరపటానికి ప్రారంభం చేసుకుంటు న్నాము. ఈ విషయములో అనేక అధికార్లతో మాట్లాడుతున్నాము. జిల్లా పరిషత్తుల ద్వారా సంప్రదించుకుంటున్నాము. అక్కడ పంచాయతీ సమితుల అధ్యక్షులందరు కలుసుకుంటున్నారు. వారితో కూడ సంప్రదింపులు జరుగు తున్నవి. ఇంకా **training** అనేది కూడ పెట్టాము. అది కూడ ఇస్తున్నాము. జరగబోతున్నది. ఇవి అన్నీ జరిగి కొన్ని మాసములు జరిగిన తరువాత, మరల ఒకసారి **review** చేసి, అప్పుడు అవసరమని అనుకుంటే **state-wide** గా ఒక కమిటీని వేయటానికి చూస్తాము ఆ కమిటీవారు **state** లో పర్యటించి ఎక్క డెక్కడ ఏ ఏ మార్పులు చేయవలెనో అక్కడ పరిస్థితులు ఏమిటో అవి అన్నీ ఒక రిపోర్టుద్వారా సేకరించి తగిన సలహాలు యివ్వాల్సివస్తే యిస్తుంది. కమిటీ అవసరమైతే కొన్నాళ్ళు గడచిన తరువాత, దాని అవసరాన్ని గురించి ఆలోచిస్తాను. కాని ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఒక్క ఆరుమాసములైనా యివి అన్నీ అమలులోనికి తెచ్చుకుంటూ అనుభవమును సంపాదించుకుంటూ ముందుకు పోదామని చెబుతున్నాను. తరువాత తవనంపల్లి సభ్యులు చెప్పిన విషయాలను గురించి నేను యిదివరకే చెప్పాను. అందువల్ల మరల ప్రత్యేకంగా సమా ధానము చెప్పవలసిన అవసరము లేదు. అనపర్తి శాసనసభ్యులు కూడ మంచి సలహా యిచ్చారు. వారు చెప్పడములో **Religious and Charitable Endowments** అన్నీ సమితులకు అప్పజెప్పాలని సూచించారు. కాని ప్రస్తుత పరిస్థితులనుబట్టి అది కొంత కష్టతరమైన విషయం అని అనుకుంటాను. అయిన ప్పటికినీ, దానిని గురించి కూడ ఆలోచిస్తాము. ఇవిగాక ఇంకా ఎక్కువగా **Standing Committees** కావాలని అన్నారు. ఈ విషయమును గురించి పరిశీలిస్తామని చెబుతున్నాను. తరువాత తాడేపల్లిగూడెం సభ్యులు కూడా మాట్లాడారు. వారు ఇప్పుడు సభలో లేరు.

అధ్యక్షా, గౌరవసభ్యులు సభలో మాట్లాడి కొన్ని సూచనలు విమర్శలు చేసినవాటికి మంత్రి సమాధానము చెప్పేటప్పుడు సభలో లేకపోవడము సభా మర్యాద అనిపించుకోదు. వారు సభలో కూర్చోవడం సభకు, మీకు, కూడ

మర్యాద, గౌరవప్రదము గనుక వారు అవిధముగ సభలో కూర్చోవలెనని మీరు చెప్పడము మంచిదేమోనని అనుకుంటాను. కనీసము మంత్రులు సమాధానమిచ్చేటప్పుడైనా సభలో వారు కూర్చునేటట్లుగా చేస్తారని ఆశిస్తున్నాను.

తరువాత మాచెర్ల సభ్యులు చాలా విషయములు చెప్పారు. అందుకు నేను వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ఆయన మాట్లాడేటప్పుడు చాలా ఘాటుగాను, ఉద్రేకముగా మాట్లాడడము ఆయన సహజ స్వభావము. అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడేటప్పుడు వారు వారు ఒకే జిల్లావారుగనుక, గౌరవ సభ్యునియొక్క ఆ ఉద్రేకము మరింత హెచ్చుగా కూడా ఉంటూ ఉంటుంది. ఏమైనప్పటికినీ వారి అనుభవమునుబట్టి మంచి సలహాలు యిచ్చారు. వారు పంచాయతీలకుసంబంధించిన విషయాలు చెప్పారు. అందుకు నేను వారికి నా అభినందనలు తెలుపుతున్నాను. అధ్యక్షా, ఇంతకంటే నేను ఎక్కువ చెప్పవలసిన విషయములు ఏమీ లేవు. కాని నేను గౌరవ సభ్యులకు ఒక ప్రత్యేకమైన విజ్ఞప్తిచేయవలసియున్నది. వారు ప్రతిపాదించిన cut-motions అన్నీ నా సమాధానములు విన్న తరువాత, withdraw చేసుకుంటారని ఆశిస్తున్నాను. ఒక విధముగా ఇది ఒక పార్టీభావముతో ఉండవలసిన అవసరంలేదు. పార్టీలకు అతీతంగా ఈ వ్యవహారమును మనము అందరము కలిసి నడుపుకుంటామని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది అంతయు మన దేశము ముందుకు రావలెనని చేస్తున్నాము గనుక, ప్రతిపక్ష సభ్యులు, ఇతర పార్టీ సభ్యులు అందరు ప్రభుత్వముతో సహకరించి, ఈ కార్యక్రమమును జయప్రదముచేస్తారని ఆశిస్తున్నాను. నా సమాధానములు అన్నీ ముఖ్యముగా ప్రతిపక్ష సభ్యులకు తృప్తి కలిగించాయని నమ్ముతున్నాను. ప్రతిపక్ష సభ్యులు ఒక రూపాయకు, నూరు రూపాయలకు Cut-motions ప్రతిపాదించారు. డిమాండులోనుంచి తగ్గించటానికి ఇవి ఏమంత పెద్ద మొత్తములు కావు. ఈ సంవత్సరము ఏవైనా పొరబాట్లు జరిగితే, వచ్చే సంవత్సరము మరల ఈ Cut-motions ను ప్రతిపాదించవచ్చు, కాబట్టి ఈ సంవత్సరమునకు ఈ Cut-motions అన్నీ withdraw చేసుకోమని వారిని కోరుతున్నాను. అధ్యక్షా, నాకు నియమించిన కాలపరిమితికంటే హెచ్చు కాలము తీసుకున్నాను. గౌరవ సభ్యులు కూడ ఎంతో ఓపికతో కూర్చుని విన్నారు. మీరు నాకు ఇంత కాలపరిమితి ఇచ్చినందులకు మీకు నా కృతజ్ఞతాభివందనలు అర్పిస్తున్నాను.

*శ్రీ కె. సుబ్బారావు (హిందుపూర్-జనరల్) : అధ్యక్షా, రేపు Sri S. K. Dey గారు రాబోతున్నారని పంచాయితీ సమితి అధ్యక్షులకు ఉపన్యసించబోతున్నారని విన్నాము. శాసన సభ్యులమైన మేము కూడ పంచాయితీ సమితులలో పాల్గొనవలసి యుంటున్నది. గనుక, మేము కూడ ఆ సమావేశ

ములో పాల్గొని వారు చెప్పేది వినటానికి అవకాశము యిప్పించమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి : ఆ సమావేశము జిల్లా పరిషత్తుల అధ్యక్షుల Business Committee. పరిషత్తుల Official Secretaries ను కూడ పిలిచాము. వారి official business లో వారికి ఉండే కష్టసుఖములను గురించి చెప్పడానికి, వారు ఏ విధముగ transact చేయవలసిందిన్నీ తెలుసుకోటానికి మాత్రమే ఈ సమావేశము జరగబోతున్నది. గౌరవ సభ్యుల కోరికప్రకారము, సమావేశానికి శాసనసభ్యులుకూడ రావటానికి వీలు అయితే Dey గారిని కలుసుకుని ఏర్పాటుచేస్తాను. శ్రీ ఎస్. కె. డే గారు Community Development Programme ను గురించి కూడ ఉపన్యసిస్తారేమో కనుక్కుంటాను. గౌరవ సభ్యులు కూడా హాజరుకావాలని కుతూహలము వెలిబుచ్చారని కూడా చెబుతాను. కాని ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయముగ treat చేయవద్దని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇతర States లో కూడ Community Development Programme ఏ విధముగ నడుపుతున్నారో, అక్కడ వారియొక్క అనుభవములు ఏమిటో కూడ అడిగి తెలుసుకుందాము. కాబట్టి గౌరవ సభ్యులు కూడ రావచ్చును. వారిని కనుక్కొని వీలు అయితే తప్పకుండా ఏర్పాటుచేస్తాను.

మిస్టర్ స్పీకర్ : Cut-motions అన్నీ withdraw చేస్తున్నారా ?

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, Secret Ballot విషయమై—
(Interruption)

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఇంకేమీ లేదు. ఎవ్వరు మాట్లాడకూడదు అంటే, మీకు మాత్రము exception ఎక్కడిది ?

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అదేనండి. Cut motion withdraw చేసే విషయమును గురించే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు withdraw చేసుకుంటున్నారా ? లేదా ? ఆ విషయము ముందు చెప్పండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : మంత్రిగారు ఇచ్చిన హామీ మీద withdraw చేసుకుంటున్నాము.

*Mr. Speaker :* Very good. Thank you.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మేముకూడ withdraw చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : ఇంతవరకు allow చేసిన cut motions లో మీ పేరు ఉంచే చూద్దాము.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా విషయములను గురించి consider చేసి సమాధానములు చెప్పారు కాని token గా ఒక cut motion తప్ప తక్కినవి అన్నీ withdraw చేసుకుంటున్నాము.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : ఒక cut motion ను token గా మాత్రమే ఉంచుకొన్నాము. మంత్రిగారు చాలా promises చేసినారు. వారి promises అన్నీ పూర్తి చేస్తారనే విశ్వాసముతో తక్కినవన్నీ withdraw చేస్తున్నాము. మేము ఉంచుకున్న cut motion, No. 355.

మిస్టర్ స్పీకర్ : Thank you very much. అదితప్ప, తక్కినవన్నీ withdraw చేసుకొన్నారన్నమాట

*పరిశ్రమల పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి): Planning మీద చాలామంది మిత్రులు మాట్లాడారు. మునిసిపాలిటీల మీద 4, 5 గురు మాత్రమే మాట్లాడారు. అందులోని ముఖ్యమైనఅంశాలు— మొదటిది, హైద్రాబాదు-సికింద్రాబాదు integration గురించి, రెండవది కొన్ని మునిసిపాలిటీలలో water supply గురించి, మూడవది elections to City Municipalities and Town Municipalities గురించి, నాల్గవది Madras Municipalities Act ను replace చేసి క్రొత్త Act పెట్టడం గురించి అయి ఉన్నవి. ఈ నాలుగు points మీదనే సాధారణంగా చాలామంది సభ్యులు జాస్తిగా మాట్లాడారు. హైద్రాబాద్-సికింద్రాబాద్ integration గురించి గోపాలక్రిష్ణయ్యగారు మాట్లాడారు. వారు మాట్లాడకుండా హైదరాబాద్ మిత్రులు ఎవరైనా మాట్లాడిఉంటె బాగుండేదేమో. వారు మాట్లాడితే ఏమైనా ఇబ్బందిగా ఉంటుందేమోనని గోపాలక్రిష్ణయ్యగారిని మాట్లాడమన్నారేమో. ఏమైనప్పటికీ వారు మంచి విషయమే మాట్లాడారు. తప్పకుండా వాటిని ఒకటిగా చేయవలసిన అవసరమున్నది. హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపాలిటీవారు $\frac{3}{4}$th majority తో ఈ విషయమై ఒక resolution pass చేస్తే Act amend చేయకుండానే ఇది చేయడానికి వీలుంటుంది. కనుక ఈ integration కు సికింద్రాబాద్ మునిసిపాలిటీవారు ఒప్పుకొని రాజీగా పోతారేమో, రాజీగా పోతే బాగుంటుందని ప్రయత్నం చేస్తున్నాము. అది జరిగితే జరుగుతుంది. లేకపోతే, amendment ద్వారానైనా వాటిని integrate చేయడానికి సిద్ధంగా ఉన్నాము. త్వరగా అది జరిగేటట్లు చూస్తామని చెప్పుతున్నాను.

శ్రీ వి. కె. నాయక్ (సుల్తాన్‌బజార్) · అధ్యక్షా, జూన్ 26 న elections ఉన్నాయి. ఆ లోపలే ఇది సాధిస్తారా amendment ద్వారానైనా.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Elections తరువాతనే అది చేయవలెనండి. ఎందుచేతనంటే, amendment తెచ్చి అది అమలులో పెట్టాలంటే సంవత్సరం పడుతుంది. అందువల్ల elections అయిన తరువాతనే introduce చేసి తరువాత వేరే elections పెట్టుకోవచ్చును. తరువాత City Municipalities కు బహుశా జూన్ ఆఖరులో elections పెట్టవలెనని అభిప్రాయం ఉన్నది. దాన్ని గురించి వ్యవహారాలన్నీ department వారు చేస్తున్నారు. Town Municipalities గురించి రంగారెడ్డిగారు మాట్లాడారు. Integrated Panchayat Act pass అయినప్పుడు, అవి బహుశా First Grade Panchayats కాబోతాయి అను కొంటాను. City Municipalities కు మట్టుకు, ఇప్పటివరకు partition అదంతా కూడా అయింది. ఆ elections హైద్రాబాదు ఆక్టులో మాదిరి కాకుండా, ఇప్పుడు క్రొత్త Act ప్రకారంగా adult franchise క్రింద, elections తీసుకొని City Municipalities కు గాని, Corporations కు గాని elections వచ్చే జూన్ ఆఖరులోపల ముగిస్తామని చెప్పడానికి సందేహంలేకుండా హామీ ఇస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : Town Municipalities గురించి ఇప్పుడు Hyderabad Act ఉన్నది. మరల Integrated Act వచ్చిన తరువాత elections పెడతామంటే చాలా ఆలస్యమవుతుంది. కాబట్టి 8 సంవత్సరాలైన Town Municipalities కు హైదరాబాద్ Act ప్రకారమే elections జరుపు తామని మాజీమంత్రి సంజీవయ్యగారు వాగ్దానంచేసి ఉండిరి. కనుక అది ఇప్పుడు మంత్రిగారు దయచేసి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : దానిని గురించి ఇంతకుముందు Planning Minister గారు మాట్లాడారు. అవి Integrated Act వచ్చిన తరువాత చేస్తే బాగుంటుందేమో అనుకొంటాను. City Municipalities మట్టుకు City Municipal Administration క్రింద ఉన్నవి. ఇప్పటివరకు Town Municipalities గా ఉన్నటువంటివి first grade పంచాయతీలు కాబోతున్నవి. కనుక ఆ Integrated Act ను అనుసరించి ఒకేసారు చేస్తే బాగుంటుంది. మళ్ళీ elections పెట్టడం మంచిదికాదు అని మా ఆలోచన.

తరువాత water supply గురించి చెప్పారు. ఒంగోలులో water-supply గురించి, ఆదోనిలో water supply గురించి చెప్పారు. ఒంగోలు water-supply గురించి ఇంతకుముందు చెప్పాను. గవర్నమెంటు చేయవలసిన

దానికంటె చురుకుగా చేసిందని మట్టుకు నేను చెప్పక తప్పదు. Second Five Year Plan లో అది లేకపోయినప్పటికినీ, ఒంగోలులో Water Supply Scheme ను sanction చేసి, అక్కడి ప్రజలకు నీటిసౌకర్యము కలుగజేయ వలెనని, ప్రజలకంటె ముందుగా ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నదని చెప్పు తున్నాను. ఆదోని గురించి తిమ్మయ్యచెట్టిగారు మాట్లాడారు. నిజమే, పోయిన సంవత్సరం అక్కడ కరువు ఉండినది. అప్పుడు మూడు public wells కు pumps పెట్టి ఒకమాదిరిగా నీటి supply చేసి ఆ కష్టము తప్పించారు. ఈ సంవత్సరం తుంగభద్ర Low Level Channel లో రెండు పంపులు పెట్టి అక్కడ నల్లచెరువు అనే రిజర్వాయరుకు నింపి దానిద్వారా water supply చేసేదానికోసం ఇప్పుడు 11 అడుగుల నీళ్ళు నిలిపి ఉన్నారు. అందువల్ల కమీషనరుదగ్గరనుండిగాని, chairman దగ్గరనుండిగాని ఈ సంవత్సరం అక్కడ నీటి ఇబ్బందిగురించి తాకీదు రాలేదు. 11 అడుగుల ఎత్తు నీళ్లు ఈ సంవత్సరం అక్కడ ప్రజలకు నీరు supply చేయడానికి సరిపోతుందని అనుకొంటాను. వాళ్ళకొక comprehensive scheme ఒకటి ఉన్నది. దానికి కావలసిన pipes అన్నీ వచ్చినాయి. ఇంజన్లకు orders చేసినారు. దానికి కావలసిన యింకా filterization plant కు కూడా order చేసినారు. బహుశః తొందరగా అదంతా complete అవుతుందని ఇకమీదట ఆదోని మునిసిపాలిటీలో నీటి ఇబ్బంది ఉండదని అనుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : బెజవాడ, గుంటూరు విషయం ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : బెజవాడ విషయంలో కూడా అక్కడ తప్పకుండా శ్రద్ధ తీసుకొంటున్నాము. బహుశః వచ్చేవారము లోపలే మా ఆఫీసర్లను, అక్కడవుండే కమీషనరుగారిని, అక్కడవుండే ఇంజనీర్లను సంప్రదించి అక్కడ ఏవిధముగాచేస్తే బాగుంటుందో ఆవిధంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఈ కాగితాలు ఒక ఆఫీసునుంచి ఇంకొక ఆఫీసుకు పోయేబదులు, అందరినీ ఒక చోట సమావేశపరచి తీర్మానంచేస్తే తొందరగా పని అవుతుందనే ఉద్దేశముతో వచ్చే నెల మొదటి వారములో ఒక Conference పిలుస్తున్నాను. కృష్ణానదిలో నీరు ఉండగా బెజవాడలో త్రాగుటకు నీరు లేదంటే హాస్యాస్పదంగా ఉంటుంది కాబట్టి తప్పకుండ దానిని గురించి ప్రయత్నంచేస్తామని హామీ యిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : డ్రైనేజి కూడ ఇందులోనే వస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అవును. Replacement of the Act గురించి చెప్పారు. అది ప్రింట్ అయినది. గజెట్‌లో ప్రకటించబడినది. కొంత public

opinion వచ్చింది. దానినంతా పరిశీలిస్తున్నాము ఆ Act అంత తృప్తికరంగా లేదు. పంచాయతీ సమితులకు యిచ్చిన మాదిరిగా కొన్ని powers disintegrate చేసి మునిసిపల్ కౌన్సిల్సుకు యివ్వవలెననే ఉద్దేశంకలవాడిని నేను. మునిసిపల్ ఛేంబర్ మీటింగ్ ఉన్నది. దానిలో మళ్ళీ పరిశీలించి మునిసిపల్ పరిపాలన ఏ ఆటంకములేకుండ జరిగేలా కొన్ని పవర్సు యివ్వాలనే ఉద్దేశం ఉన్నది. Public opinion గా కొంత భోగట్టా వచ్చింది. మరల పరిశీలించి తప్పకుండా వచ్చే ఆగస్టులో గాని, సెప్టెంబరులో గాని బిల్లును ఈ అసెంబ్లీలో ప్రవేశపెట్టవలెనని అనుకొంటున్నాను. (శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్యగారు హైదరాబాదు, సికింద్రాబాదు మాస్టర్ ప్లాన్ గురించి మాట్లాడారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఒక ఈ జంటనగరములకే కాదు. ఆంధ్ర ప్రదేశ్‌లోని urban development కు Master Plans తయారుచేస్తున్నారా అని అడిగాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అది కొంచెము కష్టమేమో. ప్రతి మునిసిపాలిటీకి Master Plan తయారుచేస్తాము. దానికి 20 వేల ఖర్చు అవుతుంది. అన్ని మునిసిపాలిటీసుకు ఒకేసారి చేయాలంటే కష్టము. Technical staff లేదు. కొద్దిమంది ఉన్నారు. కొన్ని మునిసిపాలిటీసుకు తయారుచేస్తున్నారు. సంవత్సరానికి రెండు, మూడు తయారు అయితే అయిదారు సంవత్సరాలలో మేజర్ మునిసిపాలిటీలకు, సిటీ మునిసిపాలిటీలకు Master Plans తయారు అవవచ్చును. లేనిచో మునిసిపల్ లిమిట్స్‌కు అవతలకుపోయి ప్లాను లేకుండ ఇండ్లు కడుతున్నారు. ఇది లేకుండ Master Plans తయారుచేయాలి. కాని మనకు కావలసిన technical personnel లేకుండ ఉన్నారు. అందువలన ప్రతి సంవత్సరం ఒకటి రెండు మునిసిపాలిటీస్‌కు మాత్రం తీసుకొని తయారుచేస్తారు అని చెబుతూ Cut-motions అన్నీ withdraw చేసుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ జె. ముత్యాలరావు (గజ్వేల్ - రిజర్వుడు) : గత హైదరాబాదు ప్రభుత్వం చేసిన Municipal Corporation Act ఉన్నది. దానిలో ఒక క్లాజు ఉన్నది. ¾ th majority ఉండాలని అందరికీ తెలును. ప్రజాభిప్రాయము కనుక్కొని చేయవలెను గాని జబర్దస్తీగా తీసుకువచ్చి ఒక క్లాజు పెట్టి నెత్తిన రుద్దితే బాగుండదు. ప్రజా ప్రతినిధులు ఉన్నారు. వారిని కనుక్కొని చేస్తే బాగుంటుంది. అమెండ్‌మెంట్ తేవద్దు అని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చేయాలని కొందరు, వద్దని కొందరు. దాని విషయంలో అభిప్రాయభేదము ఉన్నది. Represent చేసుకోవచ్చును, deputation వెళ్ళవచ్చును.

## *DEMAND No. XXXV - Local Administration.*

*Sri N. Peddanna :* Sir, I beg leave of the House to withdraw my cut motion, namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

తెలంగాణా ప్రాంతంలో మునిసిపాలిటీ ఎన్నికలు జరిగి దాదాపు 7 సంవత్సరములు గడచినను వాటియొక్క కాలపరిమితి గడచిపోయి చాలా కాలము అయినను ఇంతవరకు మునిసిపల్ యెన్నికలు జరుపక జాప్యము చేయుచున్నందుకు.

The motion was by leave of the House withdrawn.

*Srimathi A. Kamala Devi* : Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

హైదరాబాదు గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం ఆయా పంచాయతీ కమిటీలకు ప్రభుత్వం గ్రామ భూ ఆదాయమునుండి నూటికి 15 రూపాయలు ఇవ్వకపోవటము గురించి.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

రాష్ట్రములో పాత పంచాయతీ మునిసిపాలిటీలకు యింకా ఎన్నికలు జరుపకపోవుట గురించి.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

గ్రామ పంచాయతీలకు ఆయా గ్రామ శివారు, గ్రామ కంఠాలందుగల ఫలవృక్షాల, ప్రభుత్వ భూములపై వాటికి అధికారం ఇవ్వకపోవుట గురించి చర్చించుటకు.

The motions were, by leave of the House, withdrawn.

*Sri P. Rajagopal Naidu* : Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Re. 1

For not conducting elections by secret ballot in Panchayat elections.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

For bringing labour tax in Panchayat legislation.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

For bringing taxes on land transfer in Panchayat Legislation.

The motions were, by leave of the House, withdrawn.

*Sri S. Vemayya :* Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

ఉన్న రోడ్లు దుస్థితిగాను గుంటలు, మిట్టలుగాను కొన్ని రోడ్లు ప్రారంభించి పూర్తి చేయకపోవుటకును, కొన్ని రోడ్లకు తోలిన కంకర మాయమగుచున్నను, ప్రభుత్వం తగు శ్రద్ధ వహించనందుకుగాను.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకాలోని తురిమెర్ల, పెదపుత్తేడు రోడ్డు పనులు చాలా సంవత్సరముల క్రిందట ప్రారంభించి ఇప్పటికి పూర్తి చేయనందుకు విచారము తెల్పుటకు.

The motions were, by leave of the House, withdrawn.

*Sri Dharma Bhiksham*: Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

1956 నల్లగొండతాలూకాలో పంచాయితీబోర్డు ఎన్నికల సందర్భంలో దాఖలు చేసుకున్న డిపాజిట్లు ఇంతవరకు అనేక గ్రామాలకు ఇవ్వకుండా ఆపి ఉంచినందులకు.

The motion was, by leave of the House, withdrawn.

*Sri J. Anand Rao*: Sir, I beg leave of the House to withdraw my cut motions namely :

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

తెలంగాణాలో మునిసిపాలిటి ఎన్నికలగడువు గడిచిపోయినా ఇంతవరకు తిరిగి ఎన్నికలు జరపకపోయినందుకు విచారం తెలియజేస్తూ.

To reduce the allotment of Rs. 50,33,400 for Local Administration by Rs. 100

తెలంగాణా ప్రాంతంలో పెద్ద పంచాయితీగ్రామాలకు పంచాయితీ ఎన్నికలు జరపవలసిన గడువు దాటినా—పంచాయితీసమితులు పాత సర్పంచులతోనే ఎన్నికలు చేయించటం—ఇంతవరకు ఆ పంచాయితీ గ్రామాలలో ఎన్నికలు జరపకపోవుటకు నిరసనగా.

The motions were, by leave of the House, withdrawn.

*DEMAND No. XXXVI—Community Development Projects, National Extension Service and Local Development Works*

*Sri P. Rajagopal Naidu*: Sir, I beg leave of the House to withdraw my cut motions namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

For the failure of the Government in reducing the personnel in the block areas in view of the formation of Panchayat samithis.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community development by Rs. 100

For not giving grants to construct school buildings, hospital buildings etc., under local development schemes in non-block areas.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community development by Rs. 100

For not raising the qualifications for the selection of B. D. Os. as they are made gazetted officers.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community development by Rs. 100

For not giving 75% grant for drinking water wells in rural areas under local development grants.

The motions were, by leave of the House, withdrawn.

*Sri G. Yallamanda Reddy*: Sir, I beg leave of the House to withdraw my cut-motion namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

ప్రభుత్వము వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధికై తగుచర్యలు తీసుకొనుటకు యింతవరకు ముందుకు రానందుకుగాను.

The motion was, by leave of the House, withdrawn.

*Sri P. Chokka Rao*: Sir, I beg leave of the House to withdraw my cut motions namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

కరీంనగరం జిల్లాలో వి యల్ డబ్ల్యు. లకు గాను కట్టించబడిన యిండ్లు చాలావరకు అక్కరకు రాకుండ కూలిపోవటం జరిగింది. వాటి గురించి ప్రభుత్వం శ్రద్ధవహించి ఏమి చర్యలు తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

కరీంనగరం జిల్లాలో వి. యల్. డబ్ల్యు. లు చాలా సెంటర్సులో లేరు. ప్రతిరోజు రైతులతో సన్నిహిత సంబంధం గల వి. యల్. డబ్ల్యు. లు లేనందులకు జరుగుచున్న నష్టాన్ని ప్రభుత్వం గుర్తించనందులకు.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

బ్లాకులను నిర్ణయంచేసే సమయంలో ఒక పద్ధతి, సూత్రం లేకుండ తమ యిష్టం వచ్చినట్లు అలాటు చేసే ప్రభుత్వం యొక్క పక్షపాత మరియు మురాతత్వ దృష్టిని గురించి విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

బ్లాకుయొక్క కేంద్రాలను నిర్ణయించే సమయంలో సెంటర్ గ్రామాలను నిర్ణయించటంగాకాక తమ పార్టీవారి గ్రామాలనే అవి బ్లాకుయొక్క ఏమూలకున్నా నిర్ణయించి నిత్యపరిపాలనా వ్యవహారాలలో చాలా చిక్కులకు దారితీస్తున్న ప్రభుత్వ విధానం గురించి.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

ఇంతవరకు రాష్ట్రంయొక్క చాలా బ్లాకులకు సంబంధించిన గ్రామాలు ఆయా బ్లాకుల కేంద్రాలకు అందుబాటులో లేనందులకు రోజువారి కార్యక్రమాలలో యిటు రైతులకు అటు బ్లాకు అధికార్లకు చాలా ఆటంకాలు

మరియు యిబ్బందులు జరుగుచున్నవి. అందుకుగాను గ్రామాలను విడదీసి అందుబాటులో ఉన్న బ్లాకులలో కలుపుటకుగాను.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

కరీంనగరం జిల్లాలో స్మాల్ సేవింగ్సు వసూలు ప్రధానంగా పంచాయితీ మద్దులు, ప్రజలకు యిచ్చే హక్కేమాలికాన తదితర పద్దులను పట్టుకొని జమ చూపించే ప్రభుత్వ విధానం గురించి.

The motions were, by leave of the House, withdrawn.

*Sri Vavilala Gopalakrishnayya:* I beg leave of the House to withdraw my cut motions namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development Projects, N.E.S. and L.D. Works by Rs. 100

To criticise the policy of the Government in not alloting the amount on a statutory basis and granting on peace meal adhoc.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development Projects, N.E.S. and L.D. Works by Rs. 100

To impress upon the Government to allot grants to the road from Sattenapalli to Gujjarlapudi via. Bhimavaram, Abbur, Paidem in Guntur District in this year.

The motions were, by leave of the House, withdrawn.

*Sri K. Ramachandra Reddy:* Sir, I beg leave of the House to withdraw my cut motions namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

తెలంగాణాలో కాలము ముగిసిన పంచాయితీబోర్డుల ఎన్నికలు జరుపనందుకు.

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development Projects, N.E.S. and L.D. Works by Rs. 100

అభివృద్ధి కార్యములను నిర్వహింపడానికి పంచాయితీబోర్డులకు ఇచ్చి, నిర్వహింపజేసి వానికిబదులు వ్యక్తులకు ఇచ్చి పనులను చేయించుచున్నందులకు.

The motions were, by leave of the House, withdrawn.

*Sri N. Peddanna*: Sir, I beg leave of the House to withdraw my cut motions namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

భద్రాచలం, కూనవరం, వరరామచంద్రపురం, ఎన్. ఇ. ఎస్. బ్లాకులు ఏర్పరచనందుకు.

To Reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

తెలంగాణాలో పాతపంచాయితీ ఎన్నికలు జరుపక, క్రొత్తపంచాయితీ బోర్డు ఎన్నికలు జరిపి, అట్టి పాత పంచాయితీ ఎన్నికలు జరుపకుండా జాప్యం చేయుచున్నందుకు.

The motions were, by leave of the House, withdrawn.

*Srimati A. Kamala Devi :* Sir, I beg leave of the House to withdraw my cut motion namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

భువనగిరి తాలూకాలోని ఆలేరు పంచాయితీకమిటీ స్టాఫుకు నల్లగొండ జిల్లాబోర్డు ఇస్తూవస్తున్న వేతనాలను జిల్లాపరిషత్ ఆపుచేస్తూ గావించిన ఆజ్ఞ గురించి చర్చించుటకుగాను.

The motion was, by leave of the House, withdrawn.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

గడువు పూర్తి అయిన గ్రామపంచాయితీ, టౌను మ్యునిసిపాలిటీ మరియు మునిసిపల్ ఎన్నికలను తమ అవసరాలకు అనుకూలంగా బుద్ధిపూర్వకంగా ఎన్నికలను వాయిదా వేస్తూ బ్లాకు సమితి, నాన్ బ్లాక్ ఏరియాలో

పరిషత్తు రిప్రజెంటేషన్, యూనివర్సిటీ సెనెటు ఎన్నికలలో అనర్హులైన ఓటర్లతో గెలిచి అక్రమమైన పరిపాలనకు పూనుకున్న యీ ప్రభుత్వ విధానం విమర్శించుటకుగాను.

The motion was negatived.

Sri Dharmabhiksham demanded a poll and the House devided.

Ayes 24 Noes 84

The motion was negatived.

*Sri J. Anand Rao*: I beg leave of the House to withdraw my cut motion namely:

To reduce the allotment of Rs. 4,49,96,000 for Community Development by Rs. 100

కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రాజెక్టు వ్యవహారాలను సమగ్రంగా పరిశీలించేందుకు అవకాశం కోరుతూ.

The motion was, by leave of the House, withdrawn.

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 50,33,400 under Demand No. XXXV— Local Administration."

The motion was adopted.

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 4,49,96,000 under Demand No. XXXVI— Community Development Projects, National Extension Service and Local Development Works."

The motion was adopted.

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. XXIII— Co-operation - Rs.* 1,95,08,700

*The Minister for Co-operation and Religious Endowments (Sri K. Chandramouli)*: Sir, On the recommendation of the Governor, I move that the Government be granted a sum not exceeding Rs. 1,95,08,700 under Demand No. XXIII - Co-operation.

*Mr. Speaker*: Motion moved.

ఈ డిమాండుకు సంబంధించిన cut motions ను గౌ. సభ్యులు ఇక ప్రతిపాదించవచ్చు.

*DEMAND No. XXIII - Co-operation - Rs. 1,95,08,700*

*Sri S. Vemayya*: I beg to move:

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

నెల్లూరు జిల్లాలో సుమారు 22 సహకార పరపతి సంఘాలను రిజిష్టరు చేయవద్దని జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు కార్యవర్గ తీర్మానాలను సారం రిజిష్టరు చేయకుండా ఆపివేసిన ప్రభుత్వ చర్యలకు అసమ్మతి తెలిపి వాటిని త్వరగా రిజిష్టరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

నెల్లూరు జిల్లా, సర్వేపల్లి గ్రామములో ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీని రిజిష్టరు చేయుటములో జాప్యము జరుగుచున్నందుకుగాను అసమ్మతి తెలుపుటకు.

*Mr. Speaker*: Motions moved.

*Sri N. Peddanna*: I move:

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

భద్రాచలం తాలూకా తుమ్మలేరు, పోచవరం గ్రామ కో-ఆపరేటివ్ సొసైటీలోని కొండరెడ్డిపేరిట సెంట్రల్ బ్యాంకునుండి డబ్బుతెచ్చి ఆసొమ్మును తన సొంతమునకు వాడుకొని, ఆ గిరిజనులను మోసముచేసిన అధ్యక్షునిపై చర్య తీసుకోకుండా వున్నందుకు,

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

భద్రాచలం తాలూకా కూనవరం గ్రామ కో-ఆపరేటివ్ స్టోర్సు సొమ్ము సుమారు 17 వేల చిల్లర ఆ ప్రసిడెంటు అపహరించినప్పటికి, విచారణలో తేలినప్పటికి, ఆ ప్రసిడెంటుపై చర్య గైకొని సొమ్ము వసూలు చేయనందుకు.

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

మన రాష్ట్రంలో హరిజన గృహనిర్మాణ సొసైటీలు స్థాపించి హరిజనులకు గృహనిర్మాణములకు వసతి కల్పించనందులకు.

*Mr. Speaker*: Motions moved.

*Sri Dodda Narasaiah :* I move :

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

గ్రైన్ బ్యాంకులను నష్టపరచి లాభంపొందిన వారినుండి ఇంతవరకు రికవరీ చేయబూనుకోనందుకు

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

టాకాలాంటి సంస్థలకు ఎన్నికలు జరపకుండా పాలకస్థానములో వుండి డబ్బు కాజేసినవారికి అలాగా వుంచుతున్న విషయం గురించి.

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

సహకార సంఘములను సంస్థలను మురా ప్రయోజనాలకు, రాజకీయ ప్రయోజనాలకు కీలకం జేసి నిరుత్సాహ పరచుచున్న విషయం గురించి.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemaiah :* I move :

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

1950-60 లో 2149 ఉద్యోగులు గలరు
1960-61 లో 1439

710 మంది ఏమయినట్లు తెల్పమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

టెంపరరీగా 67 సి. యస్. ఆర్. ఎస్.
352 సీనియర్ ఇనస్పెక్టర్సు
161 జూనియర్ ఇనస్పెక్టర్సు
110 ప్యూన్సు, వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయనందుకు.

*Mr. Speaker :* Motions moved :

*Sri B. Dharma Bhiksham :* I move :

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

కల్లుగీత పారిశ్రామికులు, సహకారసంఘాలు పెట్టుకున్నప్పటికి వడ్డీ వ్యాపారులనుండి డబ్బుతెచ్చి అడ్వాన్సు కట్టాల్సి వచ్చుటచే. వడ్డీ చెల్లించలేక

పోతున్నారు. ఇతర సహకార సంఘాలకు వచ్చునట్లు సబ్సిడి రుణముపై డబ్బు ఇవ్వక ప్రభుత్వం అవలంబిస్తున్న పక్షపాతవైఖరి సహకారోద్యమ వ్యతిరేక ధోరణిని చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 1,95,08,700 for Cooperation by Rs. 100

చేనేత సహకారసంఘాలు సక్రమ పద్ధతుల్లో నడవకపోవటం, సంఘ వాటాధనం మరియు లాభాలు కొందరు స్వార్థపరులద్వారా కొట్టివేయబడు తున్నట్లు వివిధ సంఘాలపై ఫిర్యాదు వచ్చినప్పటికి కఠినచర్య తీసుకోకపోవటం గురించి చర్చించుటకుగాను.

*Mr. Speaker :* Motions moved.

*శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు): అధ్యక్షా, మంత్రిగారు సహకార పద్దును move చేస్తూ వారిచ్చిన note ను స్వల్పవ్యవధే ఉండుటచేత అంతా క్షుణ్ణంగా చదువుకోడానికి వీలులేకుండాపోయింది. Administrative reports up-to-date గా లేకపోవడంవల్ల ప్రభుత్వానికి సూచనలు చేయడానికి గాని, విమర్శచేయడానికి సాధ్యం కాకుండా ఉన్నది. మన library లో ఉన్నదానిని బట్టి చూస్తే 1957-58 administrative report తప్ప మరల వేశే కనబడడంలేదు. ఇకమీదటనైన ప్రభుత్వంవారు up-to-date గా administrative reports యిచ్చినట్లయితే budget సమావేశాలలో ఏదైన చెప్పడానికి వీలుఅవుతుందని మనవిచేస్తున్నాను సహకారసమస్య తీసుకున్నప్పుడు 1901 వ సంవత్సరం ముందునుంచీ కూడ దీనికి పెద్ద చరిత్ర ఉన్నది. మద్రాసుగవర్నమెంటులో ఉన్నప్పుడు ఫ్రెడరిక్ నిక్లస్ అనే ఆయనను 1895-97 సంవత్సరంలోనే Co-operative movement మీద నివేదిక సమర్పించమని కోరడం జరిగింది. దానిని ఆధారం చేసుకొని famine commission 1901 సంవత్సరంలో మరొక report యివ్వడంజరిగింది. మొట్టమొదట 1904 లో సహకార చట్టం వచ్చినట్లు కనబడుతున్నది. దరిమిలా 1912, 32 లలో చట్టాలు వచ్చాయి. 1904 నుంచి తీసుకున్నా దగ్గరదగ్గర 56 సంవత్సరాల చరిత్ర ఉన్నా Co-operative movement ప్రజలకు ఆశించిన విధంగా కాకుండా చాల వెనుకబడిన రీతిగా ఉన్నది. Co-operation విధానము చాల విషయాలలో కన్పించడంలేదు. ఒకటి మాత్రం నేను తప్పకుండా చెప్పవలసిఉన్నది. నా అనుభవంలో యితర department ల కంటె Co-operative department కాస్త మెరుగ్గానేకనబడుతున్నది. కాని Co-operative department లో red-tapism, యితర officials యొక్క interference ఎక్కువగా ఉన్నది. ఉదాహరణకు నెల్లూరుజిల్లాలో పున్నూరులో ఒక సొసైటీ

ఉన్నది. సాలుకు 1000 రూ॥ లు లాభం చూపించి సక్రమంగా జరుగుచున్న సొసైటీ, అధికారుల జోక్యంవల్ల సరిగా జరగకుండా విఫలంఅయింది. గంగపట్నం సొసైటీలో ఎన్నికలు జరగకుండ నిర్ణయమై అక్కడ ఎన్నికలు జరపడానికి వెళ్లిన ఉద్యోగి తాను Police Sub-Inspector ను అని తుపాకిచూపించి భయపెట్టి record అంతా బైటికి తీసుకుపోవడంజరిగింది. ఆయన Co-operative అధికారి అనే విషయంకూడ అక్కడిప్రజలకు తెలియదు. తుపాకిచూపించి భయపెట్టి record అంతా బైటకి తీసుకపోయినాడు అని Deputy Registrar కు చెప్పిన తరువాత ఆ record ను వాపసు చేయడం జరిగింది. అధికారుల యొక్క interference ను గురించి మచ్చుకు గంగపట్టణం సొసైటీలో జరిగినదానిని మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. ఈ విధమైన అక్రమాలు ఉద్యోగస్థులవల్ల కొన్ని చోట్ల జరుగుతున్నాయి. కొన్నిచోట్ల ఉద్యోగస్థులు record అప్పచెప్పలేక అధికారుల చేతులలో వున్న record పీక్కునిపోతున్నా కూడ అసమర్థంగా ఉంటున్న నిదర్శనాలు మనరాష్ట్రంలో ఉన్నాయి. అవి మంత్రిగారికి కూడ తెలుసు. Co-operative Act, Rules. Principle of Co-operation మొదలైనవన్నీ సక్రమంగా ఆశయాలకి తగినట్లుగా లేవని మనవిచేస్తున్నాను. Co-operative Act కు up to-date గా amendments తీసుకువచ్చి, సక్రమమైన పద్ధతిలో దీనిని అమలుజరపాలని కోరుతున్నాను. సర్ ఆస్టిన్ Principles of Co-operation లో ప్రతివ్యక్తికి record చూచుకునే వసతి, సొసైటీలో చేరే అనుకూలత, అప్పులు తీసుకొనడానికి అవకాశం మొదలైనవన్నీ ఉండాలని చెప్పారు. ఈనాడు co operative movement కొంతమంది వ్యక్తుల చేతులలో ఉండి క్రొత్త members ను చేర్చుకోకుండా వారి పెత్తాధికారంగా ఉండడం కూడ మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఎంతోమంది యిబ్బంది పడుతున్నా కూడ క్రొత్త సొసైటీలు పెట్టడానికి వీలులేదు. ఉన్నవాటిలో చేర్చుకోక పోవడము జరుగుతున్నది. ఈ co-operative movement యిప్పుడు మనం చేసుకుంటున్న planning, వ్యవసాయము యివి ఒకదానికొకటి సమన్వయం లేకుండా దేనికది వేరువేరుగా తీసుకోవడం చాల అక్రమంగా కనబడుతున్నది. వీటన్నిటికి తప్పకుండా సమన్వయం కుదరాలని నేను మనవిచేస్తున్నాను. సొసైటీలను register చేయడంలో కూడ చాలా విలంబన జరుగుతున్నది. ఒక్క Field Labour Co-operative Socieiy ని పెట్టాలంటే సంవత్సరాల పర్యంతము ఆలస్యము జరుగుతున్నది. మంత్రిగారు ప్రశ్నల సందర్భంలో త్వరితగతిని చేస్తున్నామని చెబుతారు. త్వరితగతి అంటే నెలలు కావచ్చు, ఏండ్లు కావచ్చు. దానికి మితమే కనబడడం లేదు. ఉన్న సొసైటీలు త్రిశంకుస్వర్గం మాదిరిగా కనబడుతున్నవి. భూములు యిస్తే గాని Society register చేయమని Co-operative Department చెప్పడం, సొసైటీ register చేస్తేనే గాని

భూములు యిచ్చేముందు Revenue Department, Endowment కు సంబంధించిన భూములు అయితే Endowment Department చెప్పడం జరుగుతున్నది. ఈ విధంగా పెళ్ళి కుదిరితే గాని పిచ్చి కుదరదు, పిచ్చి కుదిరితే గాని పెళ్ళి కాదు అనే సామెతగా సొసైటీలు register కావడంలో చాల విలంబన జరుగుతున్నది.

నా అనుభవమునుబట్టి నేను ఒక విషయమును చెప్పగలను. సంవత్సరాల తరబడి రిజిష్టరుగాక కొన్ని సొసైటీలు ఆగిపోతున్నాయి. ఇందుకు ఉదాహరణగా వాకిరెడ్డిపాలెం సొసైటీ వున్నది. అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులో మాత్రం 'ఫిషర్ మెన్ సొసైటీల'కు ప్రాధాన్యత నివ్వాలి అని చెబుతున్నారు. వాటిని పంచాయితీలకు యిస్తున్నామని ఆక్టులో చెప్పారు. కాని practical గా యివి ఏమాత్రం ఫిషర్ మెన్ కు అనుకూలంగా జరగడం లేదని తెలియజేస్తున్నాను. సొసైటీలు నామకార్థంగా వుంటున్నవి. వారికి అప్పులు సక్రమంగా రావడం లేదు. ఎక్కడయినా చెరువులు, గుంటలలో పట్టుకొనడానికి అనుమతికి ఎంతో కాల విలంబన జరుగుతున్నది ఫిషర్ మెన్ సొసైటీలలో 'యీ సొసైటీబాగున్నది; దీనికి అనుమతులను యివ్వవచ్చు'నని కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు వ్రాస్తే యింకేవో ప్రతిబంధకాలు పెడుతుంది రెవిన్యూ డిపార్టుమెంటు. ఇందుకు ఒక ఉదాహరణను పేర్కొంటాను. నెల్లూరు తాలూకాలోని బండ్లపాలెం సొసైటీ వున్నది; యిది బాగున్నది, దీనికి యివ్వాలని తెలిపితే దానికి రెవిన్యూ డిపార్టుమెంటు 'యిది బోగస్ సొసైటీ' అని వ్రాస్తున్నది. దీనితోబాటు గవర్నమెంటుకూడ దీనిలో జోక్యం కలుగజేసుకుంటున్నది. కలెక్టరు వ్రాసిన దానిపై రెవిన్యూ డిపార్టుమెంటు stay order యివ్వవలసి వుండగా, ఒక్కొక్కసారి దీనిని దాటి ప్రభుత్వంనుండి డైరెక్టుగా stay orders వచ్చిన వుదాహరణలు వున్నవి. ఈ విధంగా జరుగుతుంటే యీ ఫిషర్ మెన్ కు ఏమైనా లాభం కలుగుతుందా అని ప్రశ్నిస్తున్నాను. ఫిషర్ మెన్ సొసైటీల యొక్క స్థితి త్రిశంకుస్వర్గముగా నున్నదని యింతకుముందే చెప్పాను. వీటికి సంబంధించి మూడు డిపార్టుమెంటు లున్నాయి. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు సిఫార్సు చేస్తుంది. రెవిన్యూ డిపార్టుమెంటు అవునో, కాదో అంటుంది. ఆ తరువాత ఫిషరీస్ డిపార్టుమెంటు final గా ఏదో చెప్పాలి. ఈ మూడు డిపార్టుమెంటులకు సమన్వయం కుదరకపోవడం కారణంగా చేపలు పట్టుకునే కాలం కాస్తా అయిపోతున్నది. కనుక యీ అధికారాన్నంతా ఒకే డిపార్టుమెంటుక్రింద వుండేట్లుగా చేయవలసిందని మీ ద్వారా మంత్రిగారికి తెలుపుతున్నాను.

కో-ఆపరేటివ్ ప్రిన్సిపుల్ ముఖ్యమైనదే! 'Each for all and all for each' అని చెబుతున్నారు. కాని నిజానికి ఆ విధంగా జరగడం లేదు.

శ్రీ. రమణయ్యగారనే రిటైర్డు ఉద్యోగి ఒకరున్నారు. ఆయన పది సంవత్సరాలనుండి ప్రభుత్వానికి ఎన్నో సూచనలు పంపిస్తున్నారు. పంపుతున్నప్పుడల్లా నాకుకూడా వాటి ప్రతిని యిస్తుండేవారు. ఆఖరికి ఆయన ఒక మాట చెప్పారు— 'All for few and none for each' అని ఈ విషయాన్ని మంత్రిగారు గమనించాలని మీ ద్వారా కోరుతున్నాను.

కో-ఆపరేటివ్ ప్రిన్సిపుల్‌ను, ఆ వుద్యమమును ఉద్యోగులు మనస్సునందుంచుకుని పనిచేయుటకుగాను వారికి చక్కని ట్రెయినింగ్ యివ్వవలయునని మనవిచేస్తున్నాను.

***(Smt. T. Lakshmikanthamma in the Chair)***

తరువాత ముఖ్యమైనది - రైతులను అప్పులబాధనుండి తొలగించడం. తరతరాలుగా అప్పులబాధతో వున్నవారు వున్నారు. అప్పు యివ్వడం, తరువాత పంట వచ్చినప్పుడు కొలుచుకోమంటే నాకు యిప్పుడు అక్కరలేదు, కొద్దిగా తీసుకుంటాను అనడం దానికి విపరీతమైన వడ్డీలు కట్టడం జరుగుతున్నది. చదువు లేనివారవడంవల్ల ఆ రైతులు తాము ఎంతయివ్వాలో, ఎంత వడ్డీ అవుతున్నదో తెలియక బాధపడడం జరుగుతున్నది. దీనిని అరికట్టాలి. ఇందు కొక మార్గము నన్వేషించాలి. దీనికొరకు మంత్రిగారు గట్టి చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాను.

కో-ఆపరేటివ్ ప్రిన్సిపుల్‌న్ను, ప్లానింగ్‌ను దృష్టియందుంచుకుని per capita income అధికంచేసేదానికొరకు ప్రయత్నించవలయునని మేధావులు చెప్పడం జరిగింది. ఇండియాలో పర్ కాపిటా యిన్‌కం 266 రూపాయలు వుంటే - U.S A లో 4246 వుంది. కెనడా - 2826 వుంది. ఆస్ట్రేలియా - 2160 వుంది. డెన్మార్క్ - 2447 సిలోన్ - 300; (మనకంటే అధికంగానే వుంది) ఈ విధంగా చూసినప్పుడు మనమెంత వెనుకబడి వున్నామో తెలుస్తుంది. ముందుకు పురోగమించవలసిన అవసరం ఎంతైనా వుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఈ కో-ఆపరేటివ్ వుద్యమముకొరకు, దాని అభివృద్ధికొరకు కేటాయించబడిన మొత్తాలు సక్రమంగా వినియోగపడుతున్నవో, లేక lapse అవుతున్నవో పరిశీలించవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

1956-57 ఆడిట్ రిపోర్టు ప్రకారం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు, లార్జ్ స్కేల్ కో-ఆపరేటివ్ సొసైటీలకు కేటాయించిన 7 లక్షల 25 వేల రూపాయలు ఖర్చుపెట్టబడలేదు. Plants వగైరాలకు కేటాయించిన మరొక మొత్తం 30 వేల రూపాయలు ఖర్చుపెట్టబడలేదు. అంతే కాదు.

వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ లున్నవి. అవి చాలా దుర్భరపరిస్థితిలో నున్నవని, వీవర్సు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయం అందరికీ తెలిసిందే. వాటికొరకు కేటాయించిన మొత్తాలు - 9 లక్షల 7½ వేల రూపాయలు ఖర్చుపెట్టబడలేదు. ఈ విషయాలన్నీ మీ ముందు ఎందుకు చెబుతున్నానంటే - కేటాయించిన మొత్తాలు యీ విధంగా ఖర్చుపెట్టకపోవడంవలన మనమింకేమి అభివృద్ధిని సాధించగలం ?

అంతేకాదు - ఏజన్సీ ప్రాంతాలున్నాయి గిరిజన ప్రజలు బాధపడుతున్నారని వారికొరకు కొంతడబ్బు కేటాయించడం జరిగింది బడ్జెటు లెక్కలు యితర వివరాలు పరిశీలిస్తే ఆ డబ్బు ఖర్చుపెట్టబడక అలాగే నిలబడిపోయినట్లు తెలుస్తుంది ఈ విషయంలో దర్యాప్తుచేసి మంత్రిగారు తగు చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధికి కేటాయింపబడిన యీ డబ్బును ఖర్చుపెట్టకపోవడం దురదృష్టమని మనవి జేస్తున్నాను.

అప్పుడప్పుడు శాసన సభ్యులు వేస్తున్న ప్రశ్నలకు వచ్చే సమాధానాలను బట్టి చూస్తే ఎన్ని కో-ఆపరేటివ్ సొసైటీలు పనిచేయకుండా వున్నవో, loss లో వున్నవో తెలుస్తుంది. 1956-57 అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు లభించింది. దానిని బట్టి కో-ఆపరేటివ్ సొసైటీలకు ఎంత మొత్తాలు కేటాయించినప్పటికి, ఎంతెంత నష్టాలు వస్తున్నదియో తెలుస్తుంది. **Management** సక్రమంగా లేకపోవడమే యిందుకు కారణం. ఏ ఏ సొసైటీలు ఏ విధంగా నష్టపడ్డాయో, అందుకు సంబంధించిన కొన్ని వివరాలు మీ ముందు వుంచుతాను. సెంట్రల్ నాన్-క్రెడిట్ సొసైటీలవల్ల రు. 4,33,588 లు నష్టంవచ్చింది. సెంట్రల్ బాంక్సు-1102 రూపాయలు నష్టం. ప్రైమరీ ల్యాండుమార్టిగేజ్ బ్యాంకుల వలన రు. 9,39,079 లు నష్టం. అగ్రికల్చరల్ నాన్-క్రెడిట్ సొసైటీల వలన రు. 7,38,512 లు. నాన్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీలవలన రు 3,22,346 లు. నాన్-క్రెడిట్ సొసైటీలవలన రు. 35,75,926 లు. మొత్తం రు. 59,86,333 లు నష్టపడ్డట్లుగా ఆ రిపోర్టు వలన తెలుస్తున్నది

చాలవరకు యీ సొసైటీలు, బ్యాంకులు నష్టదాయకంగా నడుస్తున్నాయనీ, కొంతమంది స్వంతానికి అవి ఉపయోగపడే రీతిగా వున్నాయని తెలుస్తున్నది. ఆ విధంగా కనబడుటలేదా యని నేను ప్రశ్నిస్తున్నాను. ఖచ్చితంగా కనబడుతోంది. దర్యాప్తుచేయించి ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకొని, సక్రమంగా నడిచేటట్లు చేయాలి. వీటిలో చాల దుబాఖా అవుతోంది. ప్రశ్నల సందర్భంలో యీ విషయం వచ్చినపుడు **H.A.C.A.** లు, **T A C.A.** లు, **D.A.C.A.** లు-వీటి విషయంలో ప్రభుత్వం నిర్దుష్టంగా చెప్పలేకపోవడం దురదృష్టమని మనవి చేస్తున్నాను. **Planning** కు **Co-operation** కూ సంబంధంపెట్టి పురోగమించా

లనే ఉద్దేశం ఉన్నది. దీనిని గురించి ఈ మధ్యన మనకు ఒక పుస్తకం ఇచ్చారు. 1958-59 వ సంవత్సరంలో 75,90,000 రూపాయల provision వుంటే 52 వేల రూపాయలు మాత్రం ఖర్చయింది. తెలంగాణా ప్రాంతంలో long term loans కోసం 110 లక్షలు కేటాయిస్తే 70 లక్షలు ఖర్చయింది. అంటే 40 లక్షల రూపాయలు long term loans ఇవ్వబడకుండా నిలచిపోయింది. అమలాపురం కొత్తపేట తాలూకాలలోని కోకోనట్ మార్కెటింగ్ సొసైటీలకు వరుసగా 48,000 రూపాయలు 78 వేల రూపాయలు కేటాయించగా ఏమాత్రం కూడ ఖర్చు చేయబడలేదు. Labour Contract Societies ఉన్నాయి. ఆ సొసైటీలకు కాంట్రాక్టుకు పనులివ్వడంలేదు. చాల తక్కువగా ఇస్తున్నారు. ఇచ్చినా లాభదాయకంగా ఉండేవి ఇవ్వడంలేదు. ఈవిషయం ప్రభుత్వం గుర్తించాలని మరొకసారి వారిదృష్టికి తెస్తున్నాను Plan ప్రకారం Labour Contract Societies కు 40 వేల రూపాయలిస్తే అందులో ఏమాత్రం కూడ ఖర్చు చేయలేదని తెలుస్తోంది. తెలంగాణాలో Rural Credit Societies ను expand చేయడం విషయం ఉన్నది. 1958-59 లో long term loans, short term loans కు వరుసగా 116 లక్షలు, 21 లక్షలు ఇస్తే, ఖర్చయినది రెండు లక్షల రూపాయలు మాత్రమే. 135 లక్షల రూపాయలలో తెలంగాణాకు కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయకపోతే అభివృద్ధిని ఎట్లా ఆశించగలమని నేను ప్రశ్నిస్తున్నాను.

Land Mortgage Bank విషయం ఉన్నది. దీనికి 23 లక్షల రూపాయలివ్వగా 11 లక్షలు మాత్రమే ఖర్చు అయింది. 12 లక్షలు మిగిలిపోయింది. ప్లానింగుకు సంబంధించి co-operatives కు ఇచ్చేదానిని గురించి మనవిచేస్తున్నాను. Labour Contract societies కు ఇచ్చే సొమ్మువల్ల ఎంత లాభపడగలరో తెల్సుకోడానికి ఒక నిదర్శనం ఉన్నది. 1957-58 administration report ఆధారంగా తీసుకొని చెబుతున్నాను. 120 సొసైటీలుంటే, 16,189 మంది సభ్యులున్నారు. ప్రభుత్వం 9,64,000 రూపాయలు విలువగల పని ఇచ్చారు. తెలంగాణా ఏరియాలో Fedaration of Labour Co-operative Societies ఉన్నది. దానిలో 23 మంది సభ్యులున్నారు. దానికి 7,82,000 రూపాయల విలువగల పని ఇచ్చారు. వేల సంఖ్యలో ఉన్న సొసైటీలకు 9 లక్షల రూపాయల పని ఇచ్చారు. P. W. D. లోను, electricity లోను వారే contract ముగించి write off చేసిన మొత్తాలు ఏయే భాగాలలో వస్తాయో చెప్పవలసి వుంటుంది. ఇది చాల అల్పమైనటువంటిది. వీటిచేత సరిగా పనిచేయించడానికి ప్రయత్నించాలని నేను మనవి చేస్తున్నాను.

నీరా కో-ఆపరేటివ్ సొసైటీల గురించి మంత్రిగారు ఒక note ఇచ్చారు. ఈవేళ ప్రశ్నలసంద్భరంలో ఎన్ని నీరా సొసైటీలు ఎవరెవరిపేర్లతో ఉన్నాయో ఒక జాబితా ఇచ్చారు. ఆ జాబితానుబట్టి సొసైటీలకంటె ఎక్కువమంది వ్యక్తులకే ఇట్టి అధికారం ఇచ్చినట్లు స్పష్టమవుతున్నది. నీరాసొసైటీల అభివృద్ధికి గాని, వాటివల్ల ex-tappers బాగుపడడానికి గాని కాకుండ వ్యక్తులకు నీరా తీసుకునే అధికారం ఇస్తున్నారు. వ్యక్తులకు contract కు ఇస్తున్నారు. వారు contract చెల్లించకుండ write off చేస్తున్నారని చెప్పవలసియున్నది. ఈ జాబితా ప్రకారం నల్లగొండజిల్లాలో 99 మంది, వరంగల్లులో 126 మంది, ఖమ్మంలో 88 మంది, కరీంనగర్‌లో 94 మంది...మొత్తం 405 మంది ఈ నీరా shops తీసుకొన్నట్లు స్పష్టమవుతోంది. నీరా సొసైటీలు ఎంతవరకు అభివృద్ధికరంగా ఉంటున్నాయి; నీరా సొసైటీలకు, కాంట్రాక్టుదారులకుకూడ ప్రోత్సాహ మిస్తున్నదా ప్రభుత్వం అనే ప్రశ్నకూడ ఉన్నది. ప్రభుత్వం ఒక నిర్దుష్టమైన plan తీసుకొని వ్యత్యాసాలు లేకుండ చేయాలనే సూత్రాన్ని గమనించి, contract పద్ధతి తీసేసి సొసైటీలకే ఇవ్వాలని నేను గట్టిగా చెబుతున్నాను.

Central Banks ఉన్నాయి. కాంట్రాక్టు సొసైటీలు, Field Labour Co-operative Societies, Fishermen's Co operative Societies ఆధారపడిన సెంట్రలుబ్యాంకు నిర్దుష్టంగా సహాయంచేయడంలేదు. సొసైటీలను రిజిష్టరు చేయడంలోకూడ ఆటంకాలుంటున్నాయి. నెల్లూరుజిల్లాలో 22 సహకార సంఘాలను రిజిష్టరు చేయమని అడిగితే రిజిష్టరు చేయడానికి వీలులేదు, డబ్బు లేదని వాపస్ చేయడం, రిజిష్టరు చేయకపోవడం జరిగింది. సెంట్రల్ బ్యాంకులు వారికి కావలసినవారికే ఇచ్చి, మిగతా వారికి loans ఇవ్వడంలేదని చెప్పవలసి ఉంటుంది. Central Bank loans ఇవ్వమని recommend చేసి, pass చేసినాకూడ డబ్బు ఇవ్వకుండా ఉన్నవికూడ నెల్లూరుజిల్లాలో ఉన్నాయి. Loans ఇవ్వడానికి వీలులేదని ఆపేశారు. కారణం ధాన్యంపై ఇవ్వబడిన loans recover కాలేదంటారు. ఆ recovery కోసమని వీరిని harass చేయడము న్యాయమేనా ? ధాన్యంపై వసూలు కావలసిన మొత్తాన్ని వసూలు చేసుకోవాలి. అంతేకాని ; ఆ సొసైటీలకు డబ్బు ఇవ్వకుండా ఉండడం సబబుకాదు. ఆ సొసైటీలను ఇబ్బంది పెట్టడం బాగుగాలేదని మనవిచేస్తున్నాను. ఆంధ్ర-తెలంగాణాప్రాంతాలలో సెంట్రల్ బ్యాంక్సు loans ఇచ్చుటలో వడ్డీరేటులో తేడాలు ఉన్నాయి. తెలంగాణాలో వడ్డీరేటు హెచ్చుగా ఉన్నది. ఆంధ్రలో తక్కువగ ఉన్నది. వీటిని సమన్వయం చేయడానికి ప్రభుత్వం ఏమిచేస్తుందో చూడాలి. రెండుప్రాంతాలలోకూడ వడ్డీరేటు $4\frac{1}{2}\%$ కంటె హెచ్చుగా ఉన్నది. సెంట్రలు

బ్యాంకునుంచి ప్రైమరీ బ్యాంకులకుగాని, సొసైటీకిగాని అప్పు ఇచ్చేటప్పుడు వడ్డీ రేటును తొలగించాలని మనవిచేస్తున్నాను Rural Banks ఉన్నాయి. వీటికి కూడ area operations ఉండడంవల్ల కొన్ని ఇబ్బందులున్నాయి. ప్రైమరీ సొసైటీలుకూడ రూరల్ బ్యాంకు area లో ఉండడంవలన ఇబ్బందిలేదు కాబట్టి వాటినికూడ ఉండనివ్వాలని మనవిచేస్తున్నాను. Tribal Welfare Financial Corporation ఉన్నది. అది కో-ఆపరేటివ్ సొసైటీక్రిందనే ఉన్నట్లు కనబడుతున్నది. అందులో రెండుసంఘాలు, 9 మంది సభ్యులుఉన్నట్లు కనబడుతోంది. ఇవి సరిగా లేనట్లు స్పష్టంగా తెలుస్తోంది. మంత్రిగారు గమనించి Tribal area లోని కార్పొరేషన్ సక్రమమైన పద్ధతిలో పటిష్ఠంగా పనిచేయునట్లు చూడాలని మనవిచేస్తున్నాను Co-operative Societies ద్వారా రసాయనిక ఎరువులు పంచే విధానం ఉన్నది. నెల్లూరులో వేయి ప్రాథమిక సొసైటీలవరకు వుంటే 22 సొసైటీలకే అనని ఇచ్చి, మిగతా సొసైటీలకు ఇవ్వలేదు. సప్లయిదారు దగ్గర నుంచి సిఫార్సు వస్తే licence ఇస్తామని చెప్పడం సబబుగా లేదు. Marketing Society వారు wholesale business చేయడం బాగానే ఉంటుంది. కాని, చిల్లరవ్యాపారం చేయడం సమంజసంగా కనబడుటలేదని మనవి చేస్తున్నాను.

ఉద్యోగులుకూడ శ్రద్ధవహించి, పనిచేయునట్లు చేయాలి. బడ్జెటులో చూపినదానినిబట్టి దగ్గరదగ్గర 690 మంది టెంపరరీ ఉద్యోగులున్నారు. చిన్న ఉద్యోగులను state-wide గా transfer చేయడం మానేయాలని కోరుతున్నాను వీరిలో Scheduled Castes నుంచి, Tribes నుంచి వచ్చినవారి సంఖ్య అల్పం. Recruitment జరిపేటప్పుడు వీరి సంఖ్యను హెచ్చుచేయడానికి మంత్రిగారు ప్రయత్నించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఇక ఒకటి రెండు సూచనలిచ్చి నేను ముగిస్తాను.

మానేజిమెంటు ఒకటి తిష్టవేసుకుని కూర్చుని మారకుండా ఉండడం సబబుగాలేదు. మానేజిమెంటు అప్పుడప్పుడు మారడానికి చట్టం తీసుకురావాలని మనవి చేస్తున్నాను. Principles of co-operative law లో కూడా మానేజిమెంటు తిష్టవేసుకుని కూర్చోకుండా మారడం బాగానే ఉంటుందని చెప్పడం జరిగింది. నేనుకూడా ఒక బ్యాంకులో సభ్యుడిగా ఉన్నాను. ఈరోజు వరకు లెక్కలు తీసుకోడానికి సదుపాయం లేదు. ప్రతివాడు రికార్డు ఓపెన్ చేసి చూసుకోడానికి, రహస్యం లేకుండా; అందరికి అవకాశం కలుగజేయాలి అని నేను మనవి చేస్తున్నాను. సొసైటీలను నిర్వహించే కార్యవర్గాలలో స్త్రీలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇతరదేశాలలో వున్నట్లు ఆయా దేశాలకు వెళ్ళిన వారి రిపోర్టులనుబట్టిచూస్తే తెలుస్తుంది. ఈ విషయంకూడా గమనించాలని మనవి చేస్తున్నాను. కుటీర పరిశ్రమలను గురించి ఒకటి రెండు మాటలు చెబుతాను.

వాటికి సంబంధించిన మంత్రిగారుకూడ ఇక్కడే వున్నారు. సొసైటీలను రిజిష్టర్ చేయడంలో అసిస్టెంటు డైరక్టరునుంచి నేరుగా కాఫీబోర్డుకు రాకుండా మరల Director of Industries and Commerce కు రావడం. దీనివల్ల చాలా కాలం విలంబన జరుగుతున్నది. అందుకు పెట్టిన form కూడా పొడువుగా వుంది; దానిని simplify చేయాలని మనవి చేస్తున్నాను. ఇండ్ల సొసైటీల విషయంలో కొంతపని పట్టణాలలో జరుగుతున్నా, rural housing అంతగా అభివృద్ధిలో లేదు. అందు చేత Rural Housing Societies ను తప్పక అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను Field Labour Societies కు సంబంధించి వాటిని సర్ చార్జి వసూలుచేయడం నుంచి మినహాయించాలని వాటివద్ద surcharge వసూలు చేయకూడదని కీవ భాగం వేలం వేసే పద్ధతి ప్రభుత్వం విరమించుకోవాలని నేను మనవిచేస్తున్నాను దేవాలయం భూములను సొసైటీలకు కౌలుకు ఇస్తున్నారు. అందులో 5 వేల రాబడి వుంటేనే కాని సొసైటీలకు ఇవ్వవలసిన అవసరం లేదనే సూత్రం ఉన్నది. దానిని సడలించి, 5 వెల రాబడి అనే సూత్రం కాకుండా, సొసైటీలకు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. Transport సొసైటీలను పెట్టి వాటిద్వారా రవాణా సాగించాలని మనవి చేస్తున్నాను. స్త్రీల సొసైటీలవిషయంలో బొంబాయి, మదరాసు రాష్ట్రాలలో పొదుపు ఉద్యమానికి పటిష్ఠంగా పనిచేస్తున్నట్లు నేను కొన్ని రిపోర్టులు చదివాను. - exclusively for women - అట్టి సొసైటీలు బాగా పనిచేస్తున్నాయి. దీనిని గమనించి వాటిని తీసుకురావాలని మనవి చేస్తున్నాను. Health Co-operative Societies కూడా కొన్ని చోట్ల పనిచేస్తున్నాయి. అవి కూడా కొన్ని పెట్టాలని మనవిచేస్తున్నాను. 1942 వ సంవత్సరంలో, మహాత్మా గాంధీజీ హరిజన్‌లో వ్రాస్తూ Cattle Breeding Societies పెట్టాలని ఇప్పుడు మనం తగాదాలు పడుతున్న co-operative farming, joint farming తప్పక తీసుకురావాలని చెప్పారు. దానిని ప్రభుత్వంవారు గమనించాలని మనవి చేస్తున్నాను. Better Living Societies అని పంజాబు, బెంగాలు, యు పి , ఢిల్లీ, బీహారు, ఒరిస్సా రాష్ట్రాలలో వున్నాయి. మనకు లేవు. వాటిని కూడా మంత్రిగారు పరిశీలించి తీసుకురావాలని మనవి చేస్తున్నాను. అర్బన్ సొసైటీలు కొన్ని ఉన్నాయి. అర్బన్ బ్యాంకు ఉంటే పట్టణానికి మాత్రమే confine అయివుంటుంది. కనీసం 3, 5 మైళ్ళ వరకైనా area of operation పెంచితే ఇతరులకు కూడా లాభదాయకంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీలు బొంబాయిలోను, ఒరిస్సాలోను, బెంగాలులోను బాగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ వివరాలు మంత్రిగారు తెప్పించుకొని ఇక్కడకూడా అమలు చేస్తారని ఆశిస్తున్నాను. కో-ఆపరేటివ్ కాలేజి ఒకటి మనకు ఉండితీరాలి. అనధికారులుకూడ co-

operative principles అర్థం చేసుకోడానికి సరైన శిక్షణను ఇప్పించడం అవసరం. అన్నింటికంటె ముఖ్యమైనది, disbursement విషయం, ఇతర దేశాలలో disbursement నాలుగురోజులకంటె లేటుకాదు Disbursement late కానివిధంగా పనిచేయాలని మనవిచేస్తున్నాను.

*శ్రీ యం. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్) అధ్యక్షా, సహకారోద్యమం దేశంలో రాజకీయ పెత్తనానికి ప్రజాస్వామికానికి మూలాంధారమైనది. ఆర్థిక సమానత్వం సాధించాలనే వారందరు సహకారోద్యమానికి ప్రధానమైన స్థానం తప్పనిసరిగా ఇవ్వవలసి ఉంటుంది. ఆ విధంగా ఇచ్చిననాడే సహకారోద్యమం వల్ల ప్రజలందరికి లాభంకలిగి కొనుగోలుశక్తి పెంచుకునేటట్లు ఉత్పత్తిదారులకు అధికంగా లాభం కలిగేటట్లు, దేశంలో సమానంగా ఆర్థిక పంపకం ఉండేటట్లు చేసుకోవడానికి వీలుంటుంది అట్లా కాకుంటే ప్రజాస్వామిక దేశాలు కఠినమైన చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. నియంతృత్వ దేశాలలో అదేపనిగా శాసనాలద్వారా అన్ని వ్యవహారాలను ఆచరణలో పెట్టడానికి పూనుకుంటే ఫలితాలను, విజయాలను సాధించడానికి అవకాశాలు ఎన్నో ఉన్నాయి అని ఇతరదేశాల రిపోర్టులు చదువుతుంటే కనబడుతున్నా, ప్రజాస్వామిక సిద్ధాంతాలపైన విశ్వాసం ఉండి, ఆచరణలో పెట్టడానికి పూనుకునే తత్వంలో ఈ ఉద్యమాన్ని జాగ్రత్తగా పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అట్లా కాకుండా, నియంతృత్వ ధోరణులు ఇందులో వస్తున్నాయని పెద్దలు చెప్పే మాటలను జాగ్రత్తగా గుర్తుకు పెట్టుకొని అటువంటివి రానటువంటి పరిస్థితులను ఏర్పాటు చేసుకోవలసివుంది అందుకనే సహకారోద్యమాన్ని అదేపనిగా అన్ని రంగాలలో పొడిగిస్తాము, సహకారోద్యమం పేరు పెడితే బాగా చలామణి అవుతుంది అనే అసాంఘికశక్తులు ఎన్నెన్నో ఈనాడు ఆర్థికరంగంలో దోపిడీ విధానానికి దారితీయడానికి ఏ ప్రయత్నాలు జరుగుతున్నాయో వాటిపట్ల మనం అశ్రద్ధవహిస్తే మొత్తం సహకారోద్యమానికే తీరని నష్టం కలిగి పెద్ద దెబ్బ తగులుతుందని నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. అన్ని రంగాలలో దీనిని విస్తృతం చేయాలని ఎంత ప్రయత్నము చేస్తున్నామో, అట్లాగే అందులోవుండే సాధకబాధకాలను గురించి జాగ్రత్తగా, ధైర్యంగా మేము తప్పులు ఒప్పుకుంటే ఏమి అవుతుందో అనే ఆలోచన లేకుండా బాధ్యత ఉండేవారు, అధికారంలో ఉండేవారు, అనధికారులు కాని, అధికారులు కాని బాధ్యత వహించవలసిన అవసరము ఈ ఉద్యమంలో చాలా ఉందని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఈ ధోరణిలో ఆలోచించినపుడు ఇంత తీవ్రంగా విస్తృతంచెందుతుండే ఈ ఉద్యమంలో ఎన్నెన్నో సాధకబాధకాలు మనకు కనబడుతున్నాయి ; ఎన్నెన్నో ఇబ్బందులను

సంఘం ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక ఉద్యోగులు ఇందులో జోక్యం కలిగించుకుంటున్నారు. ఇది ఆఫీసర్ల ఉద్యోగం అయిపోతున్నది. ప్రజల యొక్క initiative లేకుండాపోతున్నదని ప్రతివాడు చెప్పడం, చివరకు ప్రధానమంత్రి గారు కూడా చెప్పడం, ఈ పద్ధతిలో అనేక మహాసభలు, నివేదికలు రావడం చూస్తున్నాము. అయితే అధికారం లేకుండా ఏ ధోరణిలో ఈ ఉద్యమంలో స్థానం ఇవ్వగలుగుతామనే ఘట్టంలోనికి మనం వచ్చాము. ఆ విధంగా చూచి నపుడు, అధికారులు ఈ ఉద్యమంలో లేకుండా వుంటే అనధికారులు అన్ని వ్యవహారాలను సరిగా చేయగలుగుతున్నారా, లెక్కలు సరిగా చూస్తున్నారా, లేదా అంటే - అందరూ స్వార్థపరులే, తప్పుడు లెక్కలు పెడుతున్నవాళ్లే అని చెప్పలేము కాని - అనుభవం లేకపోవడంవల్ల అనేక చిక్కులు కలుగుతున్న సంగతి దృష్టిలో పెట్టుకోవలసి ఉంది. అందుకే ఆంధ్ర ప్రదేశ్‌లో వెనుకటి హైదరాబాదు రాష్ట్రంలో వుండే కొందరు పెద్దలు, అనధికారులకు బదులు కొందరు అధికారులు చేరడంవల్ల ఈ రంగంలో పనిచేసే అనేక మంది పెద్దలకు కొంత నిస్పృహ, నిరుత్సాహం, ఆవేశం కలగడం ఈ మధ్య చూస్తున్నాము. దానిని ఏ విధంగా లేకుండా చేయగలుగుతామని మంత్రిగారు కాని వారి డిపార్టుమెంటువారు కాని జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంది. ఒక సహకార సంఘంలో సెక్రెటరీగా వుండే ఆఫీసరు ఎంతసేపు రిజిస్ట్రారు ప్రక్కనే అత డేమి చెబుతాడో చూస్తూ - ఈ ధోరణిలో వ్యవహారంచేస్తూ అక్కడ వుండే సంఘాన్ని నిర్లక్ష్యం చేస్తేమాత్రం ధర్మమైన పద్ధతిగా వుండదు అక్కడ వుండే సంఘాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని అక్కడ అధికారంలో వుండేవారి చేతులలో వుంటూ లెక్క సరిగా పెట్టకుండా నిర్లక్ష్యంచేసిన ఈ ఉద్యమానికి దెబ్బతగులుతుంది. ఈ విధంగా పనిచేస్తుండే అధికారులను వీలైనంతవరకు తగ్గించి, తప్పనిసరి యైనంతవరకు పెట్టుకుని, వారికి సరియైన ప్రోత్సాహం ఇచ్చే పద్ధతిన మనం వాతావరణం సృష్టించవలసిన అవసరం ఉందని మనవిచేస్తు న్నాను. ఎన్నుకోబడిన సంఘం, కమిటీవారితో సరిపోవుటలేదని ఆఫీసర్లను ట్రాన్స్‌ఫరుచేసే పద్ధతి ఎంత తొందరలో మానుకుంటే అంత బాగుంటుంది. కో-ఆపరేటివ్ సొసైటీలలో పనిచేసే ఆఫీసర్లు initiative తీసుకుని పనిచేయ కుండా, 'నా గ్రూపుకు అనుకూలంగా పనిచేయకపోతే నిన్ను తీసివేస్తాను, నిన్ను ట్రాన్స్‌ఫరు చేస్తాను', అని బెదిరించి ఒక insecurity— ఒకవిధమైన అస్థిమితత్వం— 'ఒకవిధంగా నేను పనిచేయగలుగుతాను' అని అతను చెప్పే ధైర్యం, security లేకుండడం— సహకారసంఘాలలో వుండే Accounts section staff కాని technicians కాని క్రొత్త ఎన్నికలు జరుగగానే అక్కడ వుండరు, వారిని తీసివేస్తారు అని చెప్పేపరిస్థితి చాలా ప్రమాదాలకు దారితీస్తుంది. ఈ సమస్యలన్నింటిని ఇదివరలో చర్చించి ఒక సిఫార్సుచేసారు.

ఒక స్పెషల్ కేడర్ సహకారోద్యమంలో అవసరమనే ఆలోచన ప్రభుత్వానికి ఇవ్వబడింది. దురదృష్టవశాత్తు ఆ ప్రభుత్వంలో ఆనాడు వుండే మంత్రిగారు ఈ విషయాన్ని ఇంకా తరువాత ఆలోచనచేద్దామని అని ఒకరకంగా నిర్లక్ష్యం చేసారనే ఆలోచన నాకు ఇప్పటికి అనిపిస్తుంది. ముఖ్యమైన విషయం. అంగీకరించి ఆచరణలో పెట్టదగిన విషయం అనుకున్నదానిని తరువాత చూద్దాం అని నిర్లక్ష్యం చేయడం, ఉపేక్ష వహించడం సరియైన ధోరణి కాదని మనవిచేస్తూ ఈ వివరాలన్నీ క్రొత్త మంత్రిగారు తప్పక పరిశీలన చేయాలని కోరుతున్నాను. సహకారరంగంలో వుండే సెక్రటరీలను గాని ఇతర ఉద్యోగులను అక్కడవుండే ఎన్నుకోబడిన కమిటీలతో సరిపడకపోయినప్పుడు, తగిన కారణా లున్నప్పుడే ఆయన నిర్లక్ష్యంగా వ్యవహారాలు చేస్తేనే అక్కడనుంచి మరొక చోటికి ట్రాన్సుఫరుచేస్తారనే మనస్థైర్యం ఆ అధికారికి కలిగించడం చాలా అవసరం. లేకపోతే efficiency అనేది లేకుండా పోతుంది. సహకారసంఘాలలో పనిచేసే వారందరిని—accounts కు సంబంధించినవారిని కానివ్వండి, టెక్నీషియన్లను కానివ్వండి—ఒక కేడరు చేసి వ్యవహారాలను పరిశీలనచేసే అవసరం చాలాఉందని ఇందుకై అధికారులతోను, అనధికారులతోను కూడిన ఒక కమిటీనిఏర్పాటు చేయాలని ఇదివరకే రీజియనల్ కమిటీవారు నియమించిన సబ్‌కమిటీవారు సలహా ఇచ్చారు. ప్రభుత్వదృష్టిలోఉంది అయితే తరువాత ఆలోచిస్తాం అంటున్నారు కాబట్టి క్రొత్త మంత్రిగారు యీ విషయాలను దృష్టిలో ఉంచుకుని అనధికారులు, అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటుచేసి దీనిని క్షుణ్ణంగా ఆలోచన చేసి సాధక బాధకాలను గుర్తుపెట్టుకుని యీ విధముగా పనిచేసి ఉండేవారికి ఒక permanency, లేక stability రావాలనే ఉద్దేశముతో దీనిని చేయవలసిఉంటుందని మనవిచేస్తున్నాను. అట్లాగే యీనాడు మన co-operative law లో అనేకమైన మార్పులు కావాలి. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ మొత్తం దేశానికి సంబంధించిన అందరి పెద్దలతో కూడిన సంఘం, ప్లానింగు కమిషను వారియొక్క అనుభవాలను, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల యొక్క అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మేము దీంట్లో తగిన మార్పులు చేయాలి. క్రొత్త క్రొత్త కార్యక్రమాలను ముందరపెట్టుకుని సహకార ఉద్యమంతో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం అటువంటప్పుడు ఇది అవసరమని ఆలోచన చేస్తుండి, ఎన్నడో ఒకనాడు నియమించిన రిజిష్ట్రారుకి సంపూర్ణంగా సర్వాధికారాలు—సృష్టికర్త బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాదుల సర్వాధికారాలు ఆ ఒక్కరికే ఇచ్చిన ఈ తత్వాన్ని ఎంత తొందరలో మార్పుచేస్తే అంత బాగుంటుందనే ఆలోచన నేను మనవిచేస్తున్నాను. ఆవిధంగా చేయడానికి law ఎట్లా మార్చాలో పరిశీలించడానికి ఒక కమిటీ వేయాలి. ఈమధ్యనే పత్రికలలో చదివాను. మంత్రిగారు కూడా ఆవిధంగా ఆలోచిస్తున్నందుకు నాకు చాల

సంతోషముగా ఉంది. అటువంటిది తొందరలో ఆచరణలో పెట్టి law ని తొందరగా మార్పుచేయాలి. మొత్తం భారతదేశం అంతా ఎట్లా మార్పు చేయాలనే సంగతి అటుంచి మన రాష్ట్రంలో వివిధ రంగాలలో ప్రజలలోఉండే చైతన్యమును, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏవిధముగా మన ఉద్యమం పెరిగిపోతున్నదో చూడాలి. పెరిగిపోతున్నదానికి అనుగుణంగా మార్పులు చేసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి సమగ్రమైన అనుభవంగలవారందరిని ఒక కమిటీగా ఏర్పాటుచేసి co-operative law మొత్తం విచారణ జరిపించ వలసిన అవసర ముందని మనవిచేస్తున్నాను అంతేకాకుండా మనకు ఏన్నోచోట్ల ఎంతగా డబ్బు ఉన్నా సమర్థులు, అనుభవంకలవారు ట్రెయినింగు అయినవారు మనకు దొరకడంలేదు. ఆఫీసర్లు గాని పనిచేసేటటువంటివారు గాని దొరకడం లేదు. కాబట్టి ట్రెయినింగుకు మనం ప్రాధాన్యము ఇవ్వవలసిన అవసరముంది అని ప్లానింగు కమీషను, రాష్ట్రప్రభుత్వాలు గుర్తించి కొంత మొత్తం కేటా యించినా ట్రెయినింగు సరియైన పద్ధతులలో జరగడంలేదు. ట్రెయినింగు ఎవరు జరిపించాలి రాష్ట్రప్రభుత్వం జరిపించాలా, అనధికార సంఘాలుగా సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనిట్సు ఉన్నాయి, అవి జరిపించాలా అనే దాంట్లో ఒకటి రెండు సంవత్సరాలు ఘర్షణలుపడి సమయం వృథా అయినట్లుగా మాకు డిపార్టుమెంటునుంచి అందిన వివరాలనుబట్టి మాకుకూడా ఆ అభిప్రాయం కనబడ్డది. ఆ విషయాలను ఇదివరకు ఎన్నోసార్లు చెప్పాను ఇప్పుడు మన రాష్ట్రప్రభుత్వంవారే కాకుండా కేంద్ర ప్రభుత్వమువారు రిజర్వుబ్యాంకువారు కూడా కో-ఆపరేటివు ఉద్యమంలో ఏ విధంగా ట్రెయినింగు సౌకర్యాలు కలిగించాలి, అదనంగా మూడవ పంచవర్ష ప్రణాళికకు రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు ఎంతమంది అవసరం, ఏ విధముగా ట్రెయినింగు ఉండాలని ఆలోచన చేస్తున్నాం అన్నారు. వివరాలను చూసి పెద్దఎత్తున సహకార ఉద్యమాన్ని నడిపించడానికి సామర్థ్యం కలిగినవారు కావాలి. ఇందులో ఒక విషయం మరచిపోకుండా ఉండవలసిన అవసరం నాకు కనపడు తున్నది. సహకార ఉద్యమంలో ఏదిచేసినా సరిపోతుంది, ఏది చేసినా సాగి పోతుంది, ఏమిచేసినా ప్రభుత్వంయొక్క అభిమానం, పోషణ, ఆదరణ ఉంటుంది అనే ఒక ఆలోచన ఏనాడైతే పోతుందో ఆనాడు సహకార ఉద్య మం బాగుపడుతుంది. Monopoly ఉందని ఎన్ని తప్పులు చేసినా సరే, లెక్కలలో ఎంత గోలమాలు ఉన్నాసరే మాకు ఏమీ ఫరవాలేదు, మేము మార్కెటింగు సొసైటీలలో ఉండి యితర దుకాణదారులతో, ఇతర వ్యాపారం చేసేవారితో పోటీచేయవలసిన అగత్యం మాకు లేదు, నష్టాలువస్తే write off చేయడానికి వీలుగా రాజకీయ పోషణ, మంత్రుల పోషణ దొరుకుతుంది అనే ఆలోచన ఉంటే యీ ఉద్యమం పెరగడానికి వీలుండదు. చివరకువస్తే సమర్థ

తనుబట్టి యీ ఉద్యమంలో విశ్వాసం కుదురుతుంది గాని ఉపన్యాసంపట్లగాని, మతములో వ్రాసుకున్నట్లుగా సహకార ఉద్యమం గురించి వ్రాసుకున్నంత మాత్రాన గాని జనసామాన్యానికి ఈ ఉద్యమంలో విశ్వాసం కుదరదు. ఒకవేళ కుదిరినా ఎక్కువకాలం నిలువదనే విషయాన్ని స్పష్టంగా మనవిచేస్తున్నాను. అందుకని సమర్థులను ట్రెయినింగు చేస్తే వారు రంగంలో పోటీగా నిలబడి ప్రక్క వ్యాపారం చేసి సొంతలాభంకొరకు exploit చేస్తున్న మనిషికన్న అదనంగా లాభాలను సంపాదించగలుగుతారు. ఆ లాభాలను ప్రొడ్యూసరికి కన్స్యూమరుకి చెందడానికి వీలుంటుందని మనం ఆచరణలో రుజువుపరిస్తేతప్ప విశ్వాసంరాదు. విశ్వాసం నిలవదనే సంగతి దృష్టిలో పెట్టుకున్నప్పుడు training facilities ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యత బాగా తెలుస్తుంది. ఈనాడు డిపార్టుమెంటులు regional basis మీద పెట్టాలా, functional basis మీద పెట్టాలా అనేదిఉంది. ఒకప్రక్క తెలంగాణా ప్రాంతంలో వెనుక ఉండే ఆచారం ప్రకారం regional గా ఉండేది. ఆంధ్రలో functional గా ఉండేది. ఈ రెండింటినీ ఏ విధముగా సమన్వయం చేయాలి. మొత్తం functional గా పెట్టాలా, అనేది చాలా వివరాలతో సంబంధించినవిషయం అన్నిటికన్నాఎక్కువసంఖ్యలో staff ను పెంచుకోవలసిన అవసరం చాలా ఉంది. Staff ను పెంచడంలో ఇదివరకు కేంద్రప్రభుత్వమువారు "1960-61 కి 25% ఇస్తాము, 1959 నుంచి సగానికి సగం డబ్బు ఇస్తాం. మీరు staff పెంచాలి" అని తీర్మానించారు. ఆ విధముగా అచరణలో పెట్టడానికి డబ్బు ఇవ్వడానికి పూనుకొన్నారో లేదో తెలియదు నాదగ్గరున్న సమాచారాన్నిబట్టి ఆ విధముగాచేయలేదు. నేషనల్ డెవలప్‌మెంటు. కౌన్సిలువారు, కేంద్ర ప్రభుత్వమువారు తీర్మానం చేసుకున్నట్లుగా మాత్రమే నాకు తెలుసును. వారు సగానికి సగం ఇవ్వడం మంచిదే, అయితే ప్రతిసారి కేంద్ర ప్రభుత్వంవారు జోక్యం కలిగించుకోవడం సరియైన పద్ధతిగా కనబడదు. Matching grants పద్ధతి కాబట్టి కొంతడబ్బు కేంద్రప్రభుత్వంవారు ఇచ్చి యీ ఉద్యమంలో కలుగచేసుకుంటే రాష్ట్రప్రభుత్వం ముందుకు రావడానికి ఉపయోగపడుతుందని, ఆ హద్దువరకు మనం దీనిని సరియైనదని అనుకున్నాము. ఇద్దరు peons ను పెడితే ఒక peon జీతం మేము యిస్తాం అని చిన్నచిన్న విషయాలలో జోక్యం కలుగజేసుకుని రాష్ట్రప్రభుత్వం పట్ల యీ విధమైన వైఖరి వారు చూపించినట్లయితే మంచిదికాదు. దానిని దృష్టియందుంచుకుని మనం staff ను ఎంతగా పెంచుకుంటే అంత మంచిది.

*(Mr. Speaker in the Chair)*

అధ్యక్షా, staff లేకుండా audit లు కాలేదని చెప్పి ఆడిట్ కొరకు ఇతరులకు అవకాశాలిస్తే ఇబ్బందులువస్తాయని చెప్పే పద్ధతిన దానిని దూరంగా ఉంచి

కో ఆపరేటివు సెంట్రలుబ్యాంకునుంచి చిన్న చిన్న సొసైటీలవరకు పెద్ద పెద్ద Apex Banks లో కూడా లెక్కలు సరిగ్గా ఆడిట్ కాకుండా వారికి దొరకవలసిన గ్రాంట్లు. దొరకవలసిన సౌకర్యాలుఅన్నీ దొరకడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని మనకు అనేకచోట్ల అనేక రిపోర్టులలో కనబడుతున్నాయి. అందుకని staff ను ఎంత అదనంగా పెంచితే అంత మంచిది Audit ఎంత చేయించితే అంత మంచిది రెండు, మూడు సంవత్సరాలుగా మేము కో-ఆపరేటివు డిపార్టు మెంటువారితో ఎన్నిసార్లు చర్చలు చేసినా "రెండు సంవత్సరాలలో చేస్తాం, ఒక సంవత్సరంలో పూర్తిచేస్తాం" అని అన్నారు. వేలకొలది బాకీలు అట్లాగే పడివున్నాయి. ఎన్నో పాత సంఘాలలో లెక్కలు సరిగ్గా ఆడిట్ చేయలేదన్నారు. ప్రత్యేకంగా emergency గా ఏర్పాటు చేసుకుని తొందరగా చేయకపోతే కష్టంగా ఉండగలదు. సహకారసంఘాలను అభివృద్ధి చేయడానికి గాని, కార్యక్రమాలను తీసుకొనడానికి గాని వీలులేకుండా ఉండిపోతుందనే సంగతి వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. నిజానికి ఈనాడు మనం ఆహార సమస్యపట్ల శ్రద్ధ వహిస్తున్నాం. ఆహారసమస్యపట్ల ఎంతో ఆందోళన పెరుగుతున్నది. అది నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు దురదృష్టాన ఆహార సమస్యపట్ల మాటలాడడం, చెప్పడమే జరుగుతుంది గాని. ఆచరణలో వారు ఏ విధంగా చేస్తున్నారని చూసుకుంటే చాల బాధాకరమైన పరిణామాలు. వివరాలు మనముందు కనబడుతూ ఉంటాయి. నిజానికి ఈనాడు rural audit లో ఎన్నెన్నో. ఎన్నెన్నో మార్పులు చేశారు. ఒకసారి Single Society అంటారు. ఒకసారి Multi-purpose Co operative Society అంటారు. ఇది అనగానే switch చేసి ఇంకొకటి పెట్టేవరకు అందులోకి వచ్చేవరకు "అదికాదు, ఇదికాదు" అని ఈనాడు పెద్దలలో పెద్దయెత్తున నేషనల్ డెవలప్ మెంట్ కౌన్సిలు, అటువంటివారు తొందర తొందరలో ఇన్ని నిర్ణయాలు చేయడం, ఇన్ని నిర్ణయాలలో మార్పులు చేయడంకూడా సహకార ఉద్యమానికి సరియైన పద్ధతిన స్తోమతు లేకుండా చేయడానికి కారణం అవుతుంది అని నేను మనవిచేస్తున్నాను. ఏదో ఒక పద్ధతిని తీవ్రంగా బాగా ఆలోచనచేసి, ఒక నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయాన్ని కొంతకాలమైనా ఆచరణలో పెట్టి అనుభవం సంపాదించుకోవలసిన అవసరం మనకు చాలా ఉంది. Rural credit లో డబ్బు సరిపోవడం లేదు. ఇంకా అధికంగా కావాలని అక్కడక్కడ సహకార సంఘములలో సభ్యులను చేర్పించి పది రూపాయలు, పన్నెండు రూపాయలు షేరు హోల్డర్లుగా గ్రామాలలో చేర్పించి "రెండు మాసాలలో మేము మీకు డబ్బు ఇస్తాము" అని చెప్పి ప్రజాసేవకులు ఎంతోమంది ఏ విధమైన దుర్మార్గము లేక, స్వలాభము లేకుండా ఉండేటటువంటివారు ఎంతమందో గ్రామాలలో సహకారసంఘాలు పెట్టి తాలూకా ఆఫీసుల చుట్టూ, జిల్లా ఆఫీసులు చుట్టూ,

ఇతర పెద్దమనుష్యుల చుట్టు తిరుగుతూవుండి గ్రామాలలో సమయానికి అప్పులు ఇప్పించజాలక ఆ డబ్బు అంతా తినేసినారనే అప్రతిష్ఠ కలుగుతూ గ్రామాలకు తిరిగి వెళ్ళిపోవలసిన ఇామకరమైన పరిస్థితులను ఎదుర్కొన లేనటువంటి ఒక అనిశ్చితమైన వాతావరణం ఈనాడు మన సహకారోద్యమం లేవదీస్తుందని నేను మనవి చేస్తున్నందుకు విచారపడుతున్నాను.

ఆంధ్రలో వుండే కో-ఆపరేటివ్ బ్యాంకుకు ఇంచుమించు 17 కోట్ల రూపాయలవరకు అప్పులు తెచ్చుకునే స్తోమత వున్నది. సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు కావలసిన రిజర్వుఫండ్స్ వున్నాయి. కావలసిన డిపాజిట్లు వున్నాయి. కాని తెలంగాణాలో తగినంత ఆర్థికస్తోమతలేదని నేను వేరుగా చెప్పనివసరం లేదు ఈనాడు ఎపెక్సుసొసైటీలకు తగినంత ఆర్థికస్తోమత లేదు. అనిగా వాటికి 8 లక్షలు ఇచ్చారు. ఇంకా 17 లక్షల రూపాయలు ఇవ్వాలనే ఆలోచన వుందని చెప్పారు. అది సరిపోదు. 5 కోట్లు కావాలని కోరితే 3 కోట్లు ఇవ్వటానికి పూనుకొంటున్నామని రిజర్వుబ్యాంకువారు అన్నారు, అవన్నీ ఏవిధంగా ఇవ్వాలి ? ఈ బ్యాంకులయొక్క స్తోమతను ఏవిధంగా పెంచాలనే విషయాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. వెనుక ఒకసారి రాయలసీమలో క్షామ పరిస్థితులు ఏర్పడినపుడు పాత అప్పులను తీర్చే శక్తి అక్కడి సహకారబ్యాంకువారికి లేదు కాబట్టి వారికి ప్రత్యేకంగా కొన్ని సౌకర్యాలను కలిగించటానికి కొంత డబ్బు అధికంగా ఇవ్వటం జరిగింది. అలాగే ఈనాడు తెలంగాణాలో సహకార ఉద్యమంపట్ల కొంత ప్రత్యేకశ్రద్ధ చూపించి అవసరమైతే కొంత డబ్బు ఇచ్చి, అవసరమయితే సెక్యూరిటీగా వున్న డబ్బు దీనికొరకు ఏర్పాటుచేసి అయినాసరే సహకార ఉద్యమంలో బ్యాంకులు తట్టుకొనేవిధంగా వాటిని పటిష్టం చేయాలని కోరుతున్నాను మన రాష్ట్రానికి ఎంత డెబిట్ వున్నది ? ఎంత క్రెడిట్ కావాలి ? తెలంగాణాకు 5 కోట్లు, ఆంధ్రకు 17 కోట్లు సరిపోతుందా ? మనం మాగ్జిమం టార్గెట్స్ ఎంత పెట్టుకోవాలి ? అనే విషయాలను క్షుణ్ణంగా విచారించుకోవలసిన సమయం వచ్చింది. ఎపెక్సు బ్యాంకు అధ్యక్షునివద్ద ఎవరికి చనువు వుంటే, రిజిష్ట్రారువద్ద ఎవరికి చనువు వుంటే, మంత్రులవద్ద ఎవరికి ఎక్కువ పలుకుబడివుంటే, వారిని ఎవరు బ్రతిమాలితే వారికే ఎక్కువ ఇవ్వటం జరుగుతున్నది. ఈనాడు గ్రామాలలోను రైతులు అప్పులు లభించక ఎన్నోబాధలు పడుతున్నారు. వారికి సరైన సమయానికి అప్పులు దొరకటం లేదు. జూన్‌లో దొరకవలసిన డబ్బు మరుసటి జనవరికి దొరుకుతున్నది. షార్టు టరమ్ లోన్స్ కథ ఈవిధంగా వున్నది. ఇక లాంగ్ టరమ్ లోన్సు కథ, లాండ్ మార్ట్ గేజ్ బ్యాంకుల కథ మరింత అధ్వాన్నంగా వున్నది. నాకు అనుభవం వున్నంతవరకు - తెలంగాణాలో ఆరుమాసాలలోగా

లాంగ్ టరమ్ లోన్సు గ్రాంట్ చేశామని చెప్పగలరా ? అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రెండు లాండ్ మార్టుగేజ్ బ్యాంకులను కలుపుతున్నారనీ, రెండు ఎపెక్సు బ్యాంకులను కలుపుతున్నారని వింటున్నాము. రెండు లాండ్ మార్టుగేజ్ బ్యాంకులను కలిపే బిల్లు ఈనాడు రీజినల్ కమిటి ముందు వున్నది అది త్వరలోనే విచారణకు వస్తుందనే నమ్మకం నాకు వున్నది అలాగే ఎపెక్సు బ్యాంకులనుకూడా కలిపి లోన్సు ఇప్పించే సౌకర్యాలు కలిగించటం చాలా అవసరం. సింప్లిఫై చేయటం చాలా అవసరం. ప్రజలలో కారెక్టర్ లేదని ప్రతి దానిని క్రిమినల్ విషయంగా పరీక్ష చేయుటంవల్ల ఏమీ లాభం లేదు. ఇతర దేశాలలో బ్యాంకులకు చెక్ తీసుకువెడితే కళ్ళు మూసుకొని డబ్బు ఇస్తూ వుంటారు. కాని ఇక్కడ ఒక చెక్ తీసుకువెడితే పదిసార్లు సంతకం చేయించు కొని, క్లర్క్ పరీక్షచేస్తే డబ్బు ఇవ్వని పరిస్థితులు నేడున్నాయి. ఇతర దేశాలతో పోటీ చేయాలని మనం అనుకొంటూ వుంటాము. కాని చిన్నచిన్న విషయాలలోనే మనం ఆచరించటానికి, సౌకర్యాలు కలిగించటానికి కావలసిన ధైర్యం సాహసం చూపించటానికి మనం తయారుగా లేమని స్పష్టపడుతున్నది. ఈనాడు తహసిల్ ఆఫీసులో కాని, రిజిస్ట్రారు ఆఫీసులో కాని లాంగ్ టరమ్ లోన్సు కొరకు ఎన్నిసార్లు తిరగవలసివస్తున్నదో? వీటిని రిజిస్ట్రారు పదిరోజులలో చేయాలనే జి వో. లు వున్నాయి వాటిని నేనూ చూశాను. కాని ఆచరణలో జరుగుతున్నదేమిటో ప్రభుత్వం గమనించాలనికోరుతున్నాను. ఇక ఒకటి రెండు విషయాల గురించి క్లుప్తంగా చెప్పి ముగిస్తాను.

హైదరాబాదులో హాకా అనేక సంవత్సరములనుండి పని చేస్తున్నది. 8 సంవత్సరములనుండి ఒకే మేనేజింగ్ కమిటీతో అది పనిచేస్తున్నది. 1955 లో కొత్తగా వచ్చిన హాకా మేనేజింగ్ కమిటీకి ఇన్సిడెంటల్ గా నేను అధ్యక్షుడుగా వున్నాను. అప్పుడు మేము పాస్ చేసిన తీర్మానములోని వివరములను పరీక్ష చేసిన తరువాత ఈ హాకాను లిక్విడేట్ చేయాలని నేను మంత్రిగా వున్నప్పటికీ, మంత్రివర్గముతో సంబంధం లేకుండా, కేవలం వ్యక్తిగతంగా చెప్పాను 'ఈ హాకా నిలవజాలదు. సుమారు 30, 40 లక్షల రూపాయల నష్టంతో నడుస్తు న్నది. అనవసరమైన పనులు, తప్పుడు పనులతో వ్యవహారము జరుగుతున్నది. అది మూసివేస్తేనేగాని క్రొత్తపద్ధతిలో వ్యవహరించటానికి వీలుండదు' అని అప్పటి ప్రభుత్వంతో చెబితే, ఆ ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తూవుండగనే ఆంధ్రప్రదేశ్ అవతరించింది. కాని దానిని ఇప్పటివరకు తేల్చకుండా వుంది ఈ ప్రభుత్వం. అందుచేత తెలంగాణా ప్రాంతానికి ఎపెక్స్ మార్కెటింగ్ ఫెడ రేషన్ అనేది లేకుండావుంటే ఇప్పుడు మార్కెటింగ్ ఫెడరేషన్ అనేదానిని పెట్టి పాత హాకా చెక్కులు లేకుండా చేయటానికి, దానిని లిక్విడేట్ చేయ

టానికి ప్రయత్నించాలని ఈ ప్రభుత్వానికి నేను సలహా ఇస్తున్నాను. క్రొత్త ఫెడరేషన్‌కు కొంత ఉత్సాహంతో క్రొత్త కార్యక్రమాలను నిర్వహించటానికి తగిన స్థోమత కలిగించాలని నేను కోరుతున్నాను.

బోధన్‌లో కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేయుటానికి ప్రయత్నించినపుడు దానికొరకు ఆరున్నర లక్షల రూపాయలు వసూలు అయినా, అది మీకు ఈ సంవత్సరం దొరకదు అని ప్రజలను నిరుత్సాహపరచటం మంచిది కాదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో తప్పనిసరిగా అది జరుగుతుంది అది ఎవరు కాదనజాలరు; ఎవరు అడ్డురాజాలరు. కాని ఈ ప్రణాళికలోనే చివరి సంవత్సరములోనే దానిని రూపొందించటానికి మంత్రిగారు ప్రయత్నిస్తే అది ప్రభుత్వానికి గౌరవప్రదంగావుంటుంది. రైతులు సుఖంగా వుండగలుగుతారు. లేకపోతే చెఱకు పండించే రైతులంతా అక్కడ వుండే ఫ్యాక్టరీ యొక్క పాలసీకి విసుగుచెంది చెఱకును పండించకూడదు అనే తత్వానికి వస్తున్నారనే సంగతి ప్రభుత్వం గుర్తించి తగిన ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను. ఆలస్యంగా పెట్టిన వారికి లాభం కలుగకుండాపోతుంది కనుక దానిపై శ్రద్ధ తీసుకొని మూడవ పంచవర్ష ప్రణాళిక వరకూ కూర్చోకుండా ఈ ప్రణాళిక చివరి సంవత్సరంలోనే దానిని రూపొందించటానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

నీరా, టాడీ కో-ఆపరేటివ్ సొసైటీల గురించి అనేక వివరాలు చెప్పడం జరిగింది. ఇక్కడ ఎన్నోసార్లు చర్చలు జరిగాయి. ఈ సొసైటీలను ఎవరైతే పెట్టుకున్నారో వారికే అదేపనిగా ఎప్పుడూ ఇస్తే బాగుంటుందనే ఆలోచనతో నేను ఏకీభవించలేకుండావున్నాను. 'నువ్వే చేసుకో, నీ యిష్టమైన లెక్కలు వ్రాసుకో. ప్రభుత్వానికి ఇవ్వవలసిన డబ్బు ఇవ్వకుండా వుండండి' అని ప్రోత్సహించడం ధర్మంకాదు. అది ఎవరికీ ఇష్టంకాదని విశ్వాసం కల వారిలో నేను ఒకడిని తెలంగాణాలో ముఖ్యంగా ప్రొహిబిషన్ లేనిచోట ఆక్షన్‌కు వచ్చే అవకాశం అందరికీ వుండాలి. దీనిపైన ఈ హౌస్‌లో గత సంవత్సరం ఎంత చర్చ జరిగినదో మీకు జ్ఞాపకం చేస్తున్నాను. దానిపై ఎంత మంది వ్యక్తులు ఈ సహకార సంఘాల ద్వారా తగిలిగించుకొని లాభపడు తున్నారో ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. వ్యక్తులు లాభపడితే నాకు బాధలేదు. కాని ప్రభుత్వానికి నష్టం కలిగి తద్వారా ప్రజలందరి డబ్బును దుర్వినియోగపరచటం అన్యాయంగా వుంటుందనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను.

ఇక సర్వీస్ కో-ఆపరేటివ్ సొసైటీల గురించి కొద్ది చెబుతాను. డెన్మార్కు, స్కాండినేవియన్ దేశాలలో మాదిరిగా రైతుకు కావలసిన అవసరాలు, అతనికి కావలసిన ఇంప్లిమెంట్సు, అతనికి కావలసిన ఎరువులు, అతనికి కావలసిన

విత్తనాలు, అదను మార్కెటింగ్ చేసుకొనటానికి ఫెసిలిటీస్ కల్గించాలి. 1958 లో రెండు రేంజులకు పెంచి పునరుద్ధరిస్తున్నామని చెప్పటంతో సంతృప్తి కలుగదు. అవి ఆచరణలో సరిగా లేవు. అక్కడ ఈనాడు కావలసిన ఎరువులు దొరకటంలేదు కావలసిన ఇంప్లిమెంట్సు లేవు మార్కెటింగ్ చేసుకోవాలంటే ఏ దిక్కూ లేదు. పచ్చిగావుండి చెడిపోయే కూరగాయలు, పండ్ల గతి అధోగతిగా వుంది. వాటి విషయం పట్టించుకొనే నాధుడు లేడు. వాటిని కోసేవాడు ఎంత కోసితే అంతే దిక్కవుతున్నది. కష్టపడి పండించే రైతు బాధపడుతున్నాడు. అందుచేత సహకార ఉద్యమాన్ని విస్తృతపరచి, దానిని పటిష్ఠంచేసి, ఉత్పత్తిదారులకు, కొనేవారికి కూడ లాభం కలిగేటట్లు చెబుతూ ఈ సమయాన్నిచ్చిన మీకు నా కృతజ్ఞత తెలియజేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ చౌదరి సత్యనారాయణ (షేర్‌మహమ్మదాపురం): అధ్యక్షా, మంత్రి గారు ప్రతిపాదించిన ఈ Co-operation Demand మీద నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. Co-operative సంస్థలు అంటే ఇవి ఒక్కొక్కటి ఒక్కొక్క కంపెనీగా తయారైనవి. ఎందుకంటే, వీటి యొక్క అనుభవములు నాకు చాలా తెలుసును గనుక చెబుతున్నాను మా షేర్‌మహమ్మదాపురంలో Co-operative Bank ఉన్నది. అది open చేసి ఇప్పటికి నాలుగు సంవత్సరములు అయినది. అందులో సుమారు 25 వేల దాకా deposit చేశాము. మా బ్యాంకి పరియాలో ఒక సొసైటీ పెట్టుకున్నాము. సొసైటీకి డబ్బు యివ్వమంటే ఇవ్వరు. సొసైటీ పెట్టుకుని డబ్బు యివ్వమంటే ఎందుకు ఇవ్వరో. అసలు ఈ Co-operative Department ఎందుకు ఉన్నదో అర్థము కావడం లేదు. సరే. సెంట్రల్ బ్యాంకివారు డబ్బు ఇవ్వలేదేమోనని అనుకున్నాము. అయితే ఈ డిపార్టుమెంటు ఏమిచేస్తున్నది? డబ్బు ఇవ్వటానికి వారికి ఉన్న అభ్యంతరము ఏమిటి? అక్కడ స్థానిక డైరెక్టర్లు ఉన్నారు. డబ్బు యిస్తే, వారికి ఏలాంటి ప్రతిబంధకాలు జరుగుతాయోనని అనుకున్నారో, ఏమో, వారు సొసైటీని register చేయనివ్వరు. మేము ఈ డిపార్టుమెంటుకు తెలియజేస్తే వారు register కానివ్వకుండా అనేకమైన ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఏదో Co-operative Societies ద్వారా దేశాన్ని బాగుచేద్దామని అంటే, ప్రజలను దుర్భర ఆర్థికస్థితిలోనికి తీసుకునివచ్చి ఈ Co-operative సంస్థ పెట్టింది. వారు ఏదో డబ్బు యిస్తారు, ప్రజలను బాగుచేస్తారన్నటువంటి ఆశతో, పశువులను అమ్ముకుని కొంత మంది, ఆవులను అమ్ముకుని కొంత మంది, ఈ విధముగ ఏదో విధముగ కష్టపడి డబ్బు తెచ్చి deposit చేశారు. అది జరిగి ఇప్పటికి నాలుగు సంవత్సరములైనప్పటికినీ, సొసైటీని యింతవరకు రిజిష్టరు

చేయకుండా ఉన్నారు. Register చేయకపోగా, డబ్బు కూడ ఇవ్వకుండా నూ విజయనగరం సెంట్రల్ బ్యాంకువారు చేస్తున్నారు.

మరొక విషయము. మా శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకును supersede చేసి ఇప్పటికి అయిదు సంవత్సరములు కావచ్చింది. దానికి ఇదివరకు ఒక Advisory Committee ఉండేది. గత ఏప్రియల్ 30 వ తేదీన ఇది అంత మవుతుందని, మరొక కమిటీని హఠాత్తుగా వేశారు. అయితే అదివరకున్న కమిటీని అంత హఠాత్తుగా ఎందుకు dissolve చేశారో మరొక కమిటీని ఎందువల్ల appoint చేశారో తెలియలేదు. అక్కడ బ్యాంకుల పరిస్థితి ఈ విధ ముగ ఉన్నప్పుడు ఈ Co-operative Societies దేనికోసము స్థాపించవలచు కున్నారు? ఇవి ప్రజలకోస మవునా కాదా? చెప్పండి. ఎందువల్ల రిజిష్టరు చేయరు? లేకపోతే దీనిని ఒక కంపెనీగా పెట్టుకుని వ్యవహరించుకోండి. మాకేమి అభ్యంతరము లేదు. మీ డిపార్టు మెంటువారికైనా ఉపయోగిస్తుంది. ఇది ప్రజలను బాగుచేసే సంస్థ కాదు.

తరువాత మార్కెటింగు సొసైటీల విషయము తీసుకుంటే మా బ్లాకు ఏరియాలో ఒకే ఒక Marketing Society రిజిష్టరు అయినది. ఆ సొసైటీకి **capital** కావాలి, డబ్బు ఇవ్వండి అని అడిగితే, ఎవ్వరు కూడ మాట్లాడరు. బండి కమ్ములు సప్లయి చేయమంటే చేయరు. దానికి కూడ మాట్లాడరు. దానిపైన Central Marketing Society వారితో మాట్లాడితే "మాకు ఇంకా సరకు రాలేదు, రాగానే పంపిస్తాము. మీ సొసైటీ రిజిష్టరు అయినదికదా. మీకు యిచ్చిన license వగైరాలు అన్ని తీసుకునిరండి" అని వారు సమాధా నము చెప్పారు.

తరువాత fisheries వారి వ్యవహారము ఒకటి చెప్పవలసి యున్నది. ఎప్పుడో 1942 వ సంవత్సరములో చేపలు పట్టేవారు కొన్ని సొసైటీలు రిజిష్టరు చేయించుకున్నారు. ఉదాహరణకు అల్లివలస అనే గ్రామము చీపురుపల్లి తాలూకాలో ఉన్నది. అక్కడవాళ్ళందరు చాలా పేదవాళ్ళు. మళ్ళీ సొసైటీని రిజిష్టరు చేయించుకున్నారు. మాకు capital లేదు. అప్పు యివ్వండి. దానిని మేము రెండు సంవత్సరాలలో తీర్చుకుంటాము. మాకు share capital కావాలి అని ఎన్నిసార్లు Central Bank వారిని ప్రాధేయపడి అడిగినాకూడ, మీకు ఆస్తులు లేవు. దేనిమీద ఆధారపడి మేము మీకు డబ్బు యివ్వము? అందువల్ల మీకు డబ్బు యివ్వటానికి వీలులేదు అని డబ్బు యివ్వకుండా నిరాక రించారు. ఆ చేపలుపట్టుకుని జీవించేవారు హరిజనులకంటే నికృష్టమైన జీవనము గడుపుకుని బ్రతుకుతున్నారు. అలాంటివారికి ఆర్థికంగా ఏలాంటి సహాకారము కూడ లభించలేదు. నేను మనవిచేసేది, వాళ్ళకు ఒక్కొక్క వలకు యాభై

రూపాయల చొప్పున అయినా అప్పులు యిస్తే, అది ఒకటి రెండు సంవత్సరములలో తీర్చుకోగలరు. ఎన్నిసార్లు డిపార్టుమెంటువారికి అడిగినా, వాళ్ళు పట్టించుకోవడము లేదు. కాబట్టి ఈ సొసైటీలు పెట్టుకున్నందువల్ల లాభము ఏమిటి అని అడుగుతున్నాను.

మా శ్రీకాకుళంజిల్లాకు బండిపట్టాలు quota allot చేశారు. అందులో కొన్ని శ్రీకాకుళం బ్యాంకు ఏరియాకు ఇచ్చారు. ఆ ఏరియాలోఉన్న పార్వతీపురం, చీపురుపల్లి తాలూకాలో విడిచిపెట్టారు. అక్కడ సప్లయి చేయలేదు. ఇది అసలు విజయనగరం సెంట్రల్ బ్యాంకుకు సంబంధించినది. కాని శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకుకు సంబంధమేలేదు. మాకు quota ఏది అని అడిగితే, మీకు ఇందులో quota లేదని జవాబు చెప్పారు. కాని quota ను Marketing Society కు ఇచ్చి, ఇక్కడ యీ సొసైటీకి యివ్వకపోవడము అన్యాయము. అయితే, అక్కడ ఉన్న రైతులు మాత్రమే కోరారా? వీరికి అక్కరలేదని ప్రభుత్వము భావించిందా? Quotas ఇచ్చేటప్పుడు అన్ని సొసైటీలకు సప్లయి అయ్యేటట్లు చూడాలిగాని, ఒక సొసైటీకు ఇచ్చి, మరొక సొసైటీకు ఇవ్వకపోవడము ఏమిన్యాయమని అడుగుతున్నాను. ప్రభుత్వము ఈ విషయాన్ని గురించి విచారిస్తారని ఆశిస్తున్నాను. మా Block areas లో Co-operative Societies ఉన్నవి. మా బ్లాకులో Agricultural Extension Officer, Co-operative Extension Officer అని ఉన్నారు. వారిలో వారికే distribution జరిగేటట్లు ఇంతవరకు చేశారు. అట్లా కాకుండా, పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ల ద్వారా గ్రామాలలో distribute చేసేటట్లుగా ఏర్పాటు చేస్తే బాగాఉంటుంది. లేకపోతే దుర్భర పరిస్థితులు ఏర్పడుతాయని హెచ్చరిస్తున్నాను. తరువాత co-operative సంస్థల విషయములో ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. కాని సొసైటీలు పెట్టుకున్నవారికి తగిన ఆర్థికసహాయము దొరకకపోవడము చాలా విచారకరమైన విషయము. కాబట్టి ఈ co-operative సంస్థలనుగురించి తగిన సవరణలుచేసి, ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్): అధ్యక్షా, సహకార శాఖామాత్యులు ప్రతిపాదించిన బడ్జటును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలను నేను మనవి చేయదలచుకున్నాను. కాని ఒక్క విషయములో మాత్రము నాకు ఆశాజనకముగ ఉన్నది. మనకు సహకార శాఖకు మంత్రిగారైన చంద్రమౌళిగారు co-operative సంస్థలను గురించి చాలా అనుభవం గడించినవారు. మద్రాసు రాష్ట్రములో ఉండగా కూడా వారు మంత్రిగానే ఉన్నారు. ఈరోజున మనకు ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవయ్యగారి క్రింద

కొన్నాళ్ళు ఈ portfolio ఉంచుకొన్నారు. వారు కూడ కుంచెం [illegible] శాఖను. వారు ఇద్దరూ ఈ సహకార ఉద్యమమునకు ఎక్కువ ప్రోత్సాహమిస్తున్నటువంటివారు కో-ఆపరేటివ్ ఉద్యమమునుగురించి మనము ఎన్నో కలలు కంటున్నాము. నాగపూరు తీర్మానము జరిగిన తరువాత ఈ ఉద్యమమును గురించి చాలా జాగ్రత్తగా పనిచేసుకోవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. అందులో ముఖ్యంగా గ్రామీణ ప్రజలు కో-ఆపరేటివ్ సంస్థలద్వారా ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకోవాలని ఆశించియున్నారు ఈనాడు గ్రామీణ ప్రజల యొక్క ఆర్థికపరిస్థితులుగాని, దేశము మొత్తముమీద ప్రజల ఆర్థికపరిస్థితులు గాని చూస్తే, అవి ఏమాత్రము తృప్తికరముగ లేవు గనుక ఈ ఉద్యమమును మనము జాగ్రత్తగా నడుపుకోవలసియున్నది. ఈనాడు అమలులో ఉన్న Co-operative Societies Act ను సవరించటానికి పూనుకొంటున్నానని, దానికి ఒక కమిటీని కూడ వేయబోతానని యిటీవల ప్రకటించారు. అలాంటప్పుడు దీనిని వాస్తవిక దృష్టితో పరిశీలించాలని కోరుతున్నాను. ఈ యాక్టును సవరించేముందు, ఈ ఉద్యమమును గురించి కొన్ని సూచనలు కూడ చేయవలసియున్నది ఈ ఉద్యమమును నడిపించే ప్రభుత్వోద్యోగస్థుల పట్ల వారికి ఉంటున్న అసంతృప్తిని కూడ ప్రభుత్వం తెలుసుకోవలసిన అవసరమున్నది. Governmental machinery ని కొంతవరకు సంతృప్తి పరచినతరువాతగాని ఈ ఉద్యమమును సక్రమముగాను, తృప్తికరముగాను కొంత బాధ్యతతో నడిపించటానికి వీలుండదని నా అభిప్రాయం ముఖ్యంగా ఉద్యోగస్థుల విషయములో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మన రాష్ట్రానికి ఒక రిజిష్ట్రారు, ముగ్గురు జాయింటు రిజిష్ట్రార్లు ఉన్నారు. ఈ సహకార శాఖలో పనిచేసే ఉద్యోగస్థులు పైస్థాయికి పోవటానికి ప్రమోషన్సు సంపాదించాలని కోరిక ఉంటుందని అందరికీ తెలుసు. ప్రభుత్వానికికూడ తెలుసును నిజానికి ఉద్యోగములో చేరేవారందరికీ ప్రమోషనులు పొందాలని, హెచ్చు జీతము సంపాదించుకోవాలని సహజ లక్షణము ఉంటుంది. అలాంటి కోరికలను సఫలీకృతం కానివ్వకుండా అడ్డుపెట్టేవారిని ఆవిధముగ అడ్డురాకుండా, నిజాయతీతో ప్రవర్తించేటట్లు చేయటానికి ప్రభుత్వము పూనుకోవలసియున్నది. ఆవిధముగా అడ్డురావడమువల్ల ఆ శాఖలో పనిచేసేవారికి చాలామందికి ప్రమోషన్సు దొరకకుండా యిబ్బంది పడుతున్నారు. అందువల్లనే వారిలో చాలా అసంతృప్తికి కారణముగ కనబడుతున్నది. అడ్డుతగిలే విధానము జరగనివ్వకుండా చేస్తే గుమాస్తాపని చేసేవారికి కూడ తగిన educational qualifications ఉంటే, కనీసము జాయింటు రిజిష్ట్రారు ఉద్యోగము అయినా దొరకటానికి అవకాశము ఉంటుంది. గుమాస్తా ఉద్యోగము చేసేవారికి కూడా వారియొక్క సర్వీసు పూర్తి అయ్యేలోగా automatic గా ప్రమోషను తప్పకుండా దొరుకు

తుంది అవే సమ్మానము ప్రభుత్వము కలుగజేస్తే service లో ఉన్నవారు ఎక్కువ ఉత్సాహముగాను, తృప్తికరముగ పనిచేస్తారని, అందువల్ల ఈ ఉద్యమము తప్పకుండా ముందుకు పోగలదని నా దృఢ విశ్వాసము. అవిధముగా కాకపోతే, ఎన్ని సంవత్సరములు పనిచేసినను ప్రమోషను దొరకదనే నిరుత్సాహము కలుగజేయరాదు. Prime Minister Pundit Nehru గారు దేశములోని ముఖ్యమంత్రు లందరికీ ఈ Department ను గురించి ఒక ఉత్తరం వ్రాశారు. ఏమని అంటే, ఈ department విషయములో I. A. S వారిని departmental head గా వేస్తున్నారు. ఆ కారణముచేత department లో పనిచేసేవారికి ప్రమోషన్సు దొరకవని నిరుత్సాహపడతారు. అవిధముగ చేయకుండా డిపార్టుమెంటులో పనిచేసేవారికే ప్రమోషన్సు యివ్వాలని వ్రాశారు. అలాంటి ఆటంకములు లేకుండా చూడాలని వ్రాశారు. Co-operative Department and Agricultural Department, Technical Departments గనుక, ఇందులో Departmental Heads గా I. A. S. వారిని వేయవద్దు అని వ్రాశారు. కాబట్టి ఈ డిపార్టుమెంట్సులో పని చెసేవారికే Departmental Head గా ప్రమోషను దొరుకుతుందని అనుకుంటున్నాను. నెహ్రూపండితులుగారి సలహానుబట్టి ఈ డిపార్టుమెంట్లకు I. A. S. వారు ఉండరని, వారిని ప్రభుత్వమువారు తీసుకువచ్చి వేయరని నేను అనుకుంటున్నాను. ఇటీవలనే Pay Committee సిఫార్సుల ప్రకారము ఈ Co-operative Department లో పనిచేసే ఉద్యోగస్థుల జీతాలను, Pay scales ను revise చేశారు. అందులోకూడ తెలంగాణా వారికి ఆంధ్ర వాళ్ళకు ఇచ్చే Pay scales లో చాలా వ్యత్యాసము లున్నవని ఆందోళనగా ఉన్నది. తెలంగాణాలో Co-operative Senior Inspectorsకు 175 రూపాయలు ఇస్తూంటే, ఆంధ్రలో 90 రూపాయలు ఇస్తూన్నారు. Assistant Registrars కు గాని లేకపోతే Sub-Registrars కు గాని 150 రూపాయలు ఇస్తూంటే, ఇంకొకరికి 200 రూపాయలు ఇస్తూన్నారు. ఇలాంటి వ్యత్యాసాల వల్ల వారిలో నిస్పృహ, నిరుత్సాహము ఉంటుందంటే, అందులో ఆశ్చర్యము లేదు. ఇలాంటి వ్యత్యాసాలు అన్నీ తొలగించాలని మనవిచేస్తున్నాను. ఈ మధ్య Chief Auditor అని ఒకరిని appoint చేశారు. ఇది చాలా ముఖ్యమైన విషయము. Audit Department ను separate చేయాలి. అయితే ఇక్కడ ఉన్న Joint Registrar నే Additional Chief Auditor గా చేసే బదులు, ఇది Separate Department గా చేయడము మంచిది. ఇది Separate Department గా చేస్తే, Accounts Audit చాలా సక్రమముగ ఉంచటానికి వీలు అవుతుంది. ఈ డిపార్టుమెంట్లను separate గా చేసి, ఇందులో ఉన్నవారికే పైకి పోవటానికి ప్రమోషను చేస్తూంటే, పని చేసేవారికి కూడ

ఉత్సాహముగాను, ప్రమోషను వస్తుందని ధైర్యముగాను ఉంటుంది. ప్రభుత్వోద్యోగులలో అలాంటి ధైర్యము కలుగజేయాలి. సక్రమముగాను, నిజాయితీతోను పని చేసేవారికి Registrar వరకు పోవటానికి వీలు అవుతుంది. ఆటంకాలు ఉండవు, automatic గా ప్రమోషను వస్తూందన్న ఆశ వుట్టే బాగా పనిచేస్తారు. కాబట్టి అలాంటి విధానము అవలంబించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను మనదేశములో సహకార ఉద్యమము రాష్ట్రమంతటా పెంపొందింపజేయాలని అనుకుంటున్నప్పుడు, అందులో పనిచేసేవారికి కూడ ఉత్సాహము కలిగించితే, వారుకూడ దేశభక్తులవలె, ఎక్కువ ఉత్సాహముతో పనిచేస్తారు. ముఖ్యంగా Rural Credit విషయము డాక్టరు చెన్నారెడ్డిగారు చెప్పారు. ఆంధ్రలో గాని, తెలంగాణాలో గాని బాగానే ఉన్నదని అన్నారు. అయితే ఈ ఉద్యమము విషయములో ఆంధ్ర అని, తెలంగాణా అని భేదము లేకుండా అందరియందు సమానదృష్టి చూపించాలి. ముఖ్యంగా గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలలో కూడ బీదప్రదేశాలు ఉన్నవి. అందువల్లనే రాష్ట్రమును రెండు భాగాలుగా చేయమని చెబుతున్నాను. Haves and have-nots రాష్ట్రములో ఎక్కడెక్కడైతే ప్రజలు పేదతనముతో suffer అవుతూ ఉంటారో అలాంటిచోట ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. అది తెలంగాణాలో కానివ్వండి, ఆంధ్రలో కానివ్వండి. ఈ రెండు ప్రాంతాలు ఒకే రాష్ట్రముగా చేర్చినప్పుడు అందరినీ ప్రాంతీయభేదము లేకుండా సమాన దృష్టితో చూచి ఆర్థిక సహాయము చేయడము న్యాయ మనిపించుకుంటుంది. రాష్ట్రముకూడ పురోభివృద్ధి చెందటానికి అవకాశము ఏర్పడుతుంది.

అందుచేత, ఇది తెలంగాణా, ఇది రాయలసీమ, ఇది సర్కారులనే బేధం లేకుండా, దేశాన్ని రెండు భాగాలుగాచేసి ఉన్నవారు లేనివారు అనే భావంతో ముఖ్యంగా లేనివారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నది. తరువాత సహకారోద్యమం గురించి ఇతర రాష్ట్రాలు గురించి వేమయ్యగారు చెప్పారు. బెంగాలులో U.P. లో, ఈ ఉద్యమం చాలా బాగున్నదని చెప్పారు. కాని ఈనాడు వాస్తవిక పరిస్థితులు చూసుకుంటే, మద్రాసు, ఉత్తరప్రదేశ్, ఉత్తర దేశాలకంటె ఈ విషయంలో మనం గర్వంగా చెప్పుకోవచ్చు. మన రాష్ట్రంలో ఈ ఉద్యమం చాలా ముందుకు పోయింది. కాని ఈ ఉద్యమం ఇంకా విజృంభించి సక్రమంగా పనిచేయాలి అంటే, దీంట్లో ఉన్న లోటుపాట్లు మనం సరిదిద్దుకోవాలి. కేవలం Act లో ఉన్న లోటేకాదు. ఈనాడు ఉన్న ఆర్థిక విధానాన్ని మార్పు చేయాలి. Private money-lending ఉన్నన్నాళ్ళు ఈ సహకారోద్యమం సాగుతుందని ఎవరైనా చెప్పితే అది చాలా పొరబాటు అని మనవిచేస్తున్నాను. 12 అణాలకు, రూపాయికి వడ్డికి తీసుకొని వచ్చి 4 రూపా

యలకు, 5 రూపాయలకు వడ్డీకి ఇవ్వడానికి అవకాశం కలిగినవాళ్ళు దానిని సంఘములో కొందరు ఉపయోగించుకోవచ్చు. అందుచేత సహకారోద్యమం సక్రమంగా సాగాలంటే, దేశములో ఉన్న ఆర్థికదుస్థితి తొలగాలంటే వెంటనే ఈ private money-lending విధానాన్ని completeగా prohibit చేసి దేశంలో ఉన్న ధనాన్ని అంతా ఒక channel ద్వారా బ్యాంకులద్వారాగాని లేక సహకారబ్యాంకులద్వారా గాని, అంటే ఒకేసంస్థ ప్రజలకుగాని రైతాంగానికి గాని అప్పు ఇస్తున్నది అనే దృష్టిలోకి మనం ప్రజలను తీసుకునివచ్చినప్పుడే, ఈ ఉద్యమం సక్రమంగా జరుగుతుంది. ఈనాడు దేశములో డబ్బు లేకపోలేదు. ఈనాడు గవర్నమెంటు loan కావాలంటే, 5 కోట్లు కాదు, 10 కోట్లు గాని, 15 కోట్లు గాని ఏలాగో వస్తుంది. కాని సహకార బ్యాంకులలో డిపాజిట్లు వేయండి లేకపోతే ఈ ఉద్యమాన్ని అభివృద్ధిచేయండి అంటే, ఎంత మంది ధనికులు ముందుకువస్తున్నారో ఆలోచించండి. అందుచేత ముఖ్యంగా తమ యొక్క అనుమతితోనే ఇక్కడ నేనొక non-official తీర్మానమును ప్రవేశ పెట్టాను ఆనాడు కూడా. మంత్రులు, ప్రభుత్వము కూడా హామీ ఇచ్చారు, తప్పకుండా ఈ private money-lending ను control చేస్తామని. ఈ విషయం గురించే ముఖ్యంగా ఇప్పుడు చంద్రమౌళిగారికి కూడా మనవి చేస్తున్నాను. వారు పట్టుదల, విశ్వాసముగలవారు. నిజముగా సహకారోద్యమము సక్రమంగా పనిచేయాలంటే, సంపూర్ణమైన విశ్వాసము, నమ్మకము ఉండాలి. ఈ చిన్నచిన్న సొసైటీ విషయాలలో కూడా అంటే హరిజన సొసైటీలలో, గిరిజన సొసైటీలలో చిన్నచిన్న బీదలకు వాళ్ళకు ఉన్న కొద్ది ఆస్తిమీద 10 రూపాయలో, 15 రూపాయలో అప్పు ఇస్తే, తిరిగి వస్తుందా అనే అనుమానం ఉంటే, మనము rules ప్రకారం వాళ్ళకు ఒక కాని కూడా ఇవ్వలేము. మేము శ్రీకాకుళంలో 2, 3 సొసైటీలు ఇట్లాంటివి start చేశాము. వాళ్ళు 20, 30 రూపాయలకంటె ఎక్కువ అప్పు తీసుకోరు. వాళ్ళకు ఇచ్చింది సక్రమంగా time లోపల వస్తుంది అనేది మాత్రం రుజువు అవుతుంది. అందుచేతను ఇక్కడ విశ్వాసముతో పనిచేయాలి గాని, ఈనాడు మనం ఇచ్చిన దానికి ఎంతవరకు guarantee ఉన్నది అనేది కాదు. ఈ సందర్భములో ఇంకొక ముఖ్యమైన విషయం మనవి చేస్తున్నాను. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో, తెలంగాణా మినహాయించి తక్కిన 11 జిల్లాలలోనే 91 కోట్ల రూపాయలు short term loans కావలసియున్నదని ప్రభుత్వమే లెక్కలు వేసినారు. కాని ఈనాడు, ఆంధ్రకు, తెలంగాణాకు short term, medium term, long term అన్నీ కలుపుకొని 21 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వబడుతున్నాయి. ఎందుచేత ఇంత తక్కువ ఇవ్వబడుతున్నది? ఈనాడు రైతాంగం పట్ల ఇష్టం లేకపోతున్నదేమో అనిపిస్తుంది. ఈ వేళ ఒకరు 50 వేల రూపా

యల మిల్లు కట్టుకొంటే, వాళ్ళకు 30 వేలు, 40 వేల రూపాయలు అప్పు ఇస్తున్నారు కాని రైతాంగానికి, వాళ్ళకు ఎంత స్తోమత ఉన్నా, వెయ్యి రూపాయలకంటే ఎక్కువ ఇవ్వరు. ఆ వెయ్యి రూపాయలకు కూడా చాలా అడ్డాలు ఉన్నాయి. అందుచేత ముఖ్యంగా సహకార ఉద్యమం సక్రమంగా పనిచేయాలంటే, రైతాంగానికి అప్పులను ఇచ్చే ఇతర channels అన్నిటిని stop చేసి, ఒక్క సహకార channel ద్వారానే ఇప్పించే సదుపాయము కలుగజేయవలసియున్నది ఈనాడు రైతుల దగ్గర డబ్బు లేదని కాదు ఆ ధనాన్ని మా బ్యాంకులో వేసుకుంటాము అనే విశ్వాసము కలుగజేయవలసి యున్నది. అందుచేత ఈ విషయములో ప్రత్యేకమైన శ్రద్ధతీసుకుని సహకార ఉద్యమాన్ని బాగుగా అభివృద్ధిచేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని, శ్రీ చంద్రమౌళిగారిని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

*శ్రీ మురళీధరరెడ్డి (ఆత్మకూర్): అధ్యక్షా, నేను ఈ సహకార డిమాండుపై మాట్లాడే పూర్వము, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను ఈ సహకార డిమాండును బలపరుస్తున్నాను. సహకారం అనే పదము వల్లనే తెలుస్తుంది ఒకరికొకరు సహాయపడాలని, స్వయం సహాయం చేసుకోవాలని. కాని చాలా సహకారసంఘాలలో, వాటికై ఉన్న యజమానులు, అధ్యక్షులు, కార్యదర్శులు అక్కడ ఉన్న డబ్బు కాస్తా వాళ్ళే కాజేసి ఆ సంఘాలను దివాళా తీయించే పరిస్థితులు కల్పించి, సహకారసంఘం అంటేనే ఒక అపఖ్యాతి. ఒక అపనమ్మకము కలుగజేస్తున్నారు. అటువంటివారిపైన ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. ప్రభుత్వము ఏ చర్య తీసుకోకపోవడంవలన చాలామంది అదే పద్ధతిని అవలంబిస్తున్నారు మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతి తాలూకాలో కూడా ఆ విధంగా ఎన్నో వేల రూపాయలు ప్రజలకుసంబంధించిన డబ్బును వాడుకొని దుర్వినియోగం చేసినటువంటి సొసైటీలు, టాకాలు, multi-purpose సొసైటీలు, ఇతర సంస్థలు ఎన్నో ఉన్నాయి. వాటిపైన ఇదివరకు ఎట్టి చర్య కూడా తీసుకోలేదు. వాటిపైన చర్య తీసుకోనందుకు, చాలాసొసైటీలు ఆ పద్ధతిని అవలంబిస్తున్నాయి. కనుక ప్రభుత్వము ఈ సొసైటీల విషయములో కట్టుదిట్టాలు చేసి, ఒక నియమావళిని ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసేటట్లుచూడవలసిన అవసరంఎంతైనా ఉన్నది. అల్లా సరిగా నడవని సంఘాలలో, వాటి అధ్యక్షులను, కార్యదర్శులను తొలగించడానికి తగినరూల్సు చేయవలెను. అట్లుచేయనియెడల ఈ movement కే పెద్దదెబ్బ తగులుతుందని మనవిచేస్తున్నాను. మొత్తం భారత దేశాన్ని ఈ సహకారంద్వారా నడిపించవలెనని ఒకవైపున పదేపదే నాయకులు ప్రచారంచేసే సందర్భములో మనదేశములో ఇటువంటి పరిస్థితులు ఉన్నవి

అంటే చాలా శోచనీయమైన విషయము. ఆంధ్రప్రాంతములో ఈ సహకార సంస్థలు కొంతమట్టుకు బాగా పనిచేస్తున్నట్లు వింటున్నాను. గాని అది చూచే అవకాశము మాత్రము కలగలేదు. కనీసం మనదేశంలోనైనా నలుమూలలు చూచే అవకాశం కల్పించవలసిందని మీద్వారా ప్రత్యేకంగా అడిగినప్పటికినీ, అటువంటి అవకాశం కల్పించలేదు. మరి తెలంగాణా ఆర్థికంగా చాలా వెనుకబడిన ప్రాంతము. దాని దారిద్ర్యము చాలా ఎక్కువగా ఉన్నది. ప్రతి సభ్యుడు డబ్బు ఇస్తే దానిని దేనికో వాడుకోవడం, దానిని సరియైనదానికి వినియోగించక మరల దానిని ఇచ్చేదానికి అవకాశం లేకుండా ఉన్నది. అంతే గాకుండా ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యుడు అన్నట్లు, ఇప్పుడు సహకార సంఘాలద్వారా ఇచ్చేటటువంటి అప్పులు తృప్తికరంగా ఇవ్వడం లేదు. వాళ్ళ requirements కు తగినంతగా ఇవ్వడం లేదు. ఇప్పుడు ఒక రైతుకు, ఎకరాకు 14 రూపాయలు చొప్పున ఇస్తున్నారు. ఎకరాకు 14 రూపాయలు అంటే దానితో ఏమిచేయగలుగుతాడు? కనీసం రైతుకు ఎకరా ఒకటింటికి 50 రూపాయలుగాని, వందరూపాయలుగాని ఇస్తే, రైతుకు ఇంకొకరివద్ద డబ్బుకు పోవలసిన అవసరముండదు. అప్పుడే ఈ సహకారసంఘం ద్వారానే సహాయం పొంది, సహకార ఉద్యమాన్ని అభివృద్ధి పరచడానికి వీలుంటుంది. కనుక దీనికి సంబంధించిన డిపార్టుమెంటువారు, మంత్రులు దీనియందు తగు శ్రద్ధ తీసుకొని, ఒక సంస్థద్వారానే రైతుకు అవసరమైనంత మొత్తమును అప్పు ఇప్పించే విధముగా చేస్తే చాలా బాగుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్: సమావేశాన్ని రేపు ఉదయం 8-30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

*(The House then adjourned till Half Past Eight of the Clock on Friday, the 11th March, 1960)*

★

## APPENDIX

Mr. Speaker, Sir,

I have the privilege of presenting to the House the Demand under Co-operation. I had, as the Minister for Co-operation in the Composite Madras State, the occasion to present a similar demand to the Legislature for some years. In those days, the budget for Co-operation was relatively of a smaller size, it used to be of the order of Rs. 70 to 80 lakhs for the 26 districts of the Composite State. After the Andhra State was formed in October 1953, the demand was to the tune of Rs. 40 lakhs The Budget Estimates for Co-operation in the enlarged State of Andhra Pradesh was Rs 58 20 lakhs for 1956-57. Since then, the demand has been growing progressively and I am now moving in this House, the demand of the order of Rs. 195 08 lakhs. These figures speak for themselves about the enormous expansion and development that has taken place in the field of Co-operation during the last few years.

Co-operation is on the lips of everybody now-a-days and the Governments at the Central and the State levels have recognised co-operation as the only medium for healthy rural development and reconstruction. It would, therefore, be carrying coal to New Castle if I should attempt to introduce to you or dilate upon the ideals of this lofty movement. Co-operation knows no barriers of caste, creed, religion or groups, while this is the theory of it, and while the objective is to bring every village in to the Co-operative fold and every rural family into a co-operative society, it is a matter for great regret that many lamentable things are happening.

The clash and clamour for the capture of power, domination by a few individuals in power shutting out all other groups from admission as members, abuses here and there, discrimination in the grant of loans and extension of the co-operative benefits, the delays in the sanction and disbursement of loans are a few of the serious problems facing Co-operative administration. These matters will be thoroughly gone into and I am confident that the Government would ere-long

evolve suitable remedies and ways and means to get over the difficulties. I appeal to the members of the Legislature to extend their Co-operation, assistance and advice in achieving this end, so that a co-operative commanwealth could be established and the benefits of Co-operation extended to every villager.

Interference with internal administration of societies is normally the least but the Government will spare no pains to take action when short comings of a serious type are brought to notice. The Department functions as a friend, philosopher and guide. Ample and adequate scope for rectification and opportunities for an explanation of the position will always be afforded to the institutions and action is never rushed into. It is only in the end when all efforts this way prove futile and things go beyond the limits of recovery stern action is taken. At the same time, I have emphatically to state that in respect of serious abuses or frauds, deliberate denial of the benefits and facilities for a large section of people on grounds of party factions or politics and discrimination in grant of loans will be sternly dealt with whatever may be the group to which they belong. While this is so the Government will always give due consideration for cases where office bearers have been brought to trouble and vindictively persecuted on account of party politics and afford relief.

I am sure that attempts this way will bring in criticism, criticism will be faced; wholesome and healthy criticism will be always welcome. Steering a movement, touching almost every nook and corner of the State and touching every villager, is no doubt very arduous but pleasant too, pleasant in the sense that honest and useful service will be done to the masses at large.

After the advent of the introduction of Panchayat Raj in our State and the formation of Panchayats and Samithies, the need for effective Co-ordination between the two wheels of democracy namely the Co-operative Society and the Panchayat has become all the more great and keen. It is necessary to associate the Panchayat Samithies and Zilla Parishads fully and effectively in the implementation of all our development programmes. The Department is examining how best

these agencies could be utilised for the implementation of Co-operative Development Schemes and to what extent functions, powers as well as funds could be transferred to these bodies. I am sure this measure would go a long way towards the successful implementation of the Co-operative Plans and programmes.

*New Co-operative Policy :*

Before proceeding to move the demand, let me make a rapid survey of the salient features of the progress so far made and the re-orientation that has taken place recently. As the Honourable Members of the House are aware, the adoption of the resolutions on Co-operative policy by the National Development Council in November 1958 and the resolution on agrarian co-operatives adopted by the Nagpur Congress, marked the beginning of a new era in the Co-operative movement in the country. As the Honourable Members are, doubtless, aware, organisation of co-operatives on the basis of Village Community, their revitalisation so as to ensure their effective functioning as Service Co-operatives which, with the consent of the people, ought to lead to Co-operative farming, securing universal membership and substantial increase in their loan business, the policy in regard to which being re-oriented and related to production plans, expansion of facilities for Co-operative marketing, storage warehousing and processing and of training facilities, organisation of unions at the block and district levels and simplification of laws, rules and procedures to remove rigidity and ensure decentralisation and deligation of powers, are the essential features of the new policy.

*Progress of the Co-operative Plan*:

The progress in the implementation of schemes for Co-operative development during the first three years of the Plan was not appreciable. This was largely due to the fact that the programme itself was small and secondly, the reorganisation of States in 1956-57 was also partly responsible. It has to be said that the core of the Plan for Co-operative development began taking shape only during the third year (1958-59) and that it gained momentum in the fourth year (1959-60) especially in pursuance of the National Development Council's resolution and the new Co-operative policy

adopted thereafter. Against the total Second Plan outlay of Rs 391 lakhs, a sum of Rs. 101.17 lakhs was spent upto the end of 1958-59, while a larger provision of Rs. 126.42 lakhs, inclusive of the supplementary plan accepted as a result of the National Development Council's resolution, is the programme for the current year. The more important of the achievements made so far are as follows:

*Agricultural Credit Societies:*

Against the plan targets of 775 large-sized societies and 2500 small societies, 548 large-sized societies and 3,375 small societies were organised upto 31-12-1959, on which date there were 13,191 primary agricultural credit societies, covering 78.1 per cent of the villages.

2,000 existing and 1,000 newly organised small societies are being revitalised with necessary financial assistance.

The total membership in primary agricultural credit societies rose from 7.50 lakhs representing a coverage of 14 3 percent of rural families at the commencement of the Second Plan to 13.72 lakhs as on 31 12-1959, representing a coverage of 27 2 per cent. A target of 15.50 lakhs, representing a coverage of 30 9 per cent of rural families, is expected to be reached by the end of the current year.

Short, medium and long term loans issued through co-operatives amounted to Rs. 14.61 crores during 1958-59 as against Rs. 8 25 crores issued during 1955-56. The target for the current year is Rs. 24.10 crores and this will nearly be reached.

*State Participation:*

Government contributed a total sum of Rs. 154.36 lakhs to the share capital of Agricultural Credit Co-operatives at all levels, resulting in an increase from Rs. 3.98 crores during 1955-56 to Rs. 12.64 crores during 1959-60, in the credit limits obtained from the Reserve Bank of India for financing seasonal agricultural operations and marketing of crops. A further sum of Rs. 92.50 lakhs is being contributed in the current year.

*Co-operative Marketing* :

Besides substantial contribution to share capital of primary, district and apex marketing societies, Government, upto the end of 1958-59, provided financial assistance towards the construction of 47 main godowns by marketing societies and 136 auxiliary godowns by large-sized societies and the installation of 2 rice mills, 11 groundnut decorticators, 6 oil presses, 3 cotton gins and 3 sugarcane crushers by selected marketing societies. During the current year, similar assistance is being provided towards construction of 50 main godowns at mandi centres and 41 auxiliary godowns in central villages by marketing co-operatives, of 97 additional godowns by large-sized societies and of one large godown at Vijayawada by the Andhra State Co-operative Marketing Federation and towards the setting up of 15 rice mills, 11 groundnut decorticators, 7 oil presses, one Termeric plant, one Jute baling press and one sugarcane crusher. This net work of main and auxiliary godowns and processing plants provide the much needed storage, marketing and processing facilities to the large number of small and medium agricultural producers.

Central banks have undertaken a phased programme of opening branches at the headquarters of marketing co-operatives not only for the convenience of the village societies in the area, but also for securing the fullest co-ordination between the central banks and their branches, marketing societies and village societies for the purpose of linking of credit with agricultural production on the one hand and with marketing on the other. During the current year, 25 branches to start with are being opened.

*Training & Education* :

In addition to the 4 existing training Institutes for the training of subordinate personnel and 20 peripatetic units for the training of members and office bearers, the starting of one more Institute at Vijayawada is under consideration while Government have sanctioned 10 additional units for the training of members and office bearers.

*Administrative Staff*:

Towards strengthening of the administrative machinery to cope with increased work consequent on the large expansion programme, Government have created 16 additional general Deputy Registrars Circles and one Land Mortgage Bank Circle (in Telangana), besides employing adequate additional staff for audit and other items of out door work. The scheme for separation of audit from administration with a view to increasing efficiency and ensuring prompt audit, which was accepted in principle years ago but deferred on account of financial considerations, has been given effect to in the entire state from 1-12-1959. A proposal to constitute Regional Offices with Joint Registrars in charge, with adequate delegation of powers, is under the active consideration of Government.

After having recapitulated the important physical achievements, let me now turn to certain aspects of the development that has taken place or is taking place, on which the State may justly take pride.

*Service Co-operatives :*

I am happy to mention that action has already been initiated for the effective functioning of service co-operatives, as one step leading to co-operative farming. New model by-laws providing for all the function's envisaged in the National Development Councils resolution have been communicated and these are being adopted. These new by-laws provide for admission of all persons even in Telangana area, where admissions uptil now is confined to persons with landed properties and for the issue of short-term loans on the basis of production plans and without insisting on mortgages. This provision, together with an amendment of the rules, which is under way, providing for the right of appeal against refusal of admission, is expected to facilitate early achievement of the goal of universal membership in both the regions. I am glad to say that the much criticised defect relating to delays in the issue of loans has been to some extent overcome through adopting certain measures viz., preparation of loan applications in advance, frequent meetings of the Executive Committees of central banks, constitution of smaller loan committees and empowering Presidents of central banks to sanction loans upto a limit, sanction of

cash credit to good working societies and discontinuance of the procedure of routing loan applications in Telangana through Departmental officers.

*Experiments & Pilot Projects :*

With a view to expanding co-operative credit in the context of intensive programmes for agricultural production, an experiment in Channelling all institutional short-term credit through one agency, viz., co-operative, was undertaken from 1-5-1958, in six select blocks Based on the encouraging results of this experiment, it is now proposed to extend the scheme to medium and long term loans and for introducing this scheme in one block in each district. Government are also proceeding with arrangements for implementing Pilot Projects in ten select villages in one select block in each district under which the full credit requirements of agriculturists, based on their production plans, are proposed to be met by co-operatives. In addition, the "Package Programme" sponsored by the Ford Foundation for intensified agricultural production is proposed to be worked in one of the paddy growing districts in this State and under this programme co-operatives will have a vital role to play.

*Apex and Central Banks:*

The Andhra State Co-operative Bank and Hyderabad Co-operative Apex Bank have been, through the 26 central banks affiliated to them, playing a notable part in the programme for expansion of rural credit by providing funds needed by the primary co-operatives in an increasing measure. It is gratifying to note that as on 30-6-1959 the total owned funds of these banks stood at Rs. 4.91 crores, while their total deposits amounted to Rs. 8 crores. For financing seasonal agricultural operations and marketing of crops, the Andhra and the Hyderabad Banks are enjoying credit limits from the Reserve Bank of India to the extent of Rs. 9.64 crores and Rs. 3.00 cross respectively. The Andhra State Co-operative Bank has additional credit limits, on Government guarantee, of Rs. 140 lakhs from the State Bank of India for financing the scheme of distribution of fertiliser, Iron and Steel and electric motors by marketing co-operatives and of Rs. 57 lakhs from the Reserve Bank of India for financing weavers'

co-operatives. Recognising the growing demand for medium term loans in the scheme of increased agricultural production through sinking of wells and minor land impr ovements, the co-operatives are providing such credit in an increasing manner. With financial assistance from the Reserve Bank, medium-term loans to the extent of Rs. 125 lakhs in Andhra and Rs 10.96 lakhs in Telangana were issued upto 30-6-1959, while in the current co-operative year further sums of Rs. 70 lakhs in Andhra and Rs. 30 lakhs in Telangana are proposed to be issued.

The question of merger of the two apex banks is under consideration and a draft bill for the purpose is being finalised.

In some of the Central Banks, especially those in Telangana, the existence of bad debts in excess of the reserves, is stifling their growth. Government are examining the question of assisting these banks to get over the position.

*De-Officialisation of the Movement in Telangana:*

I may, in passing, mention that the constitution of the apex and central banks in Telangana is somewhat different from that in Andhra, it provided for the existance of ex-officio directors, official chairman, etc. For instance, the Hyderabad Apex Bank has three ex-officio directors while the central banks all along had Collectors as their official chairmen. The Finance Minister is the Chairman of the Hyderabad Co-operative Land Mortgage Bank while Collectors or Deputy Collectors have been functioning as ex-officio chairmen of the Primary land mortgage societies. In the case of Taluqa Agricultural Co-operative Associations also, the Tahsildars have been the ex-officio presidents. For the healthy growth of co-operation, de-officialisation of the movement is necessary and this has been accepted by the Government and is being given effect to through adopted of new by-laws under which elected non-official representatives constitute the entire Boards of management. . The position in respect of the apex banks will be set right with their proposed merger.

*Land Mortgage Banks:*

In tune with the large number of irrigation and electricity extension projects, the land mortgage banks are providing long term credit in an increasing measure, with a shift in emphasis on loans for for land improvement and development purposes. It is gratifying to note that the apex co-operative land mortgage banks have been taking steps to minimise delays in the sanction of loans through convening more frequent meetings of the Executive Committees, arranging quicker registration of documents with the co-operation of the departments concerned and empowering co-operative Sub-Registrars to forward loan applications upto certain limits direct to the Central Land Mortgage Banks. The central Land Mortgage Banks have also agreed to adopt a more liberal basis of accepting valuation of hypotheca with due reference to the prevailing market rates.

*Debentures :*

During 1958-59, the Andhra Central Co-operative Land Mortgage Bank successfully floated debentures to the tune of Rs. 105 lakhs, Rs. 70 lakhs under ordinary debentures and Rs 35 lakhs under rural debentures. A further series of rural debentures for Rs. 20 lakhs has been floated recently. The special feature about these rural debentures is that they are calculated to mobilise rural savings for financing local land development and improvement projects. I am happy to say that the responses from the rural community to this scheme has been fairly encouraging.

Pending its merger with the Andhra counterpart, the Hyderabad Co-operative Land Mortgage Bank has not floated any debentures. It continued to borrow funds from Government. Every year, Government are providing a temporary accommodation of Rs. 42 lakhs to the Andhra and Hyderabad banks. At this was not adequate, the Andhra Co-operative Land Mortgage Bank has obtained a cash credit accommodation of Rs. 50 lakhs from the State Bank of India on Government guarantee.

*Full Finance Scheme in Musi Project :*

It is proposed to implement a full finance scheme of providing all the short, medium and long term loans

required by agriculturists in the Musi medium irrigation project through village co-operatives and land mortgage societies in the area. The scheme envisages provision of long-term credit to the tune of Rs. 75 lakhs. over a period of three years, to bring 30,000 acres of land under wet cultivation and of short-term credit of Rs. 8, 16 and 24 lakhs in the first three years successfully. The scheme is under examination by the Reserve Bank of India.

As the Hon'ble members are aware, a bill for the merger of the two Apex Land Mortgage Banks was already introduced in the House and the Andhra Pradesh Regional Committee, to which it was referred, has suggested certain modifications. The bill is now being finalised and it will soon come up again before the House.

*Marketing :*

According to the new co-operative policy, there is a great need for more intensive development of co-operative marketing and processing. This is essential not only to support the intensive programme for increased production but also in view of the role co-opervtive marketing societies are expected to play in connection with the proposed scheme for State Trading in food grains. It is for this reason that a large share in the co-operative budget has been allocated to development of co-operative marketing and processing.

While district co-operative marketing societies are already functioning in all the districts in Andhra, two such institutions have been recently registered in Karimnagar and Nizamabad districts in Telangana. The apex and district marketing societies are continuing to play a notable part in the supply of fertiliser and other agricultural requisites such as pumpsets, motors, Iron and Steel etc., and in the export of agricultural produce such as onions, chillies, etc.

*Co-operative Farming :*

There has been a considerable argument about co-operative farming. Co-operative movement does not just mean credit societies. This is only a helpful and essential part of the movement and we certainly want these credit societies, but we also want co-opera-

tive work to grow in many ways, in as many ways as possible. Otherwise, we cannot take advantage of modern technology. Small units in land and cottage industry lack the resources for development. They must function together, otherwise they cannot make much progress. Co-operation should therefore, spread in every possible direction, among small owners of land, in cottage industry, producers' co-operative, consumers' co-operative and so on. Finally come the co-operatives doing joint farming. The development of Co-operative farming cannot be regarded as a series of isolated experiments or projects. A radical change in the structure of society and organisation of economic activity on co-operative lines can be brought about only by generating correspondingly powerful social forces. Initial steps for the development of co-operative farming include preparing the people and educating them to undertake joint activity through self governing institutions such as village panchayats and through the widening of co-operative effort in general. As village panchayats gain in power and effectiveness and the coverage and scope of service co-operatives are progressively increased, a suitable atmosphere will be created for transition to Co-operative farming.

As the members of the House might be aware, the Government of India, in pursuance of the Nagpur Congress resolution, appointed a working group headed by Sri S. Nijalingappa to recommend measures for promoting a programme for co-operative farming. The group has presented its report which is under consideration of State and Central Governments. This Government too have examined this question through a committee constituted under the Chairmanship of Sri K. N. Anantharaman, member, Bord of Revenue. The committee has presented its report, making certain recommendations regarding the types of co-operative farming to be undertaken, the pattern of assistance and the measures to promote organisation and development of co-operative farming societies. This report also is under the consideration of Government.

Co-operative farming societies so far established have largely taken shape as tenant farming societies i.e., land colonisation or field labourers' societies and better farming societies such as irrigation societies. We have 63 land colonisation and 1000 field labourers'

co-operatives, which have a total membership of over 1.02 lakhs and are holding an extent of 1.07 lakhs acres of land. In addition, there are 4 Collective, 6 Joint and 36 better farming societies. An organised attempt in this field was first made in 1958-59 when 3 Joint farming and 8 Collective farming societies were established on an experimental basis. The Tokalapalli and the Bujabalapatnam Collective Farming societies in the Kollair lake area, covering over 1000 members and 2300 acres of land and the joint farming Society at Sankuchakrapuram in the West Godavari district in which 59 land owners have voluntarily pooled their lands and are carrying on cultivation jointly, require special mention. A provision of Rs. 1.94 lakhs has been set apart in the current year's budget towards organising and assisting 12 more co-operative farming societies. In the light of the recommendations now made by the Central Working Group and the State Committee, it is proposed to draw up a co-ordinated programme based on scientific approaches.

*Unions* :

There has been some controversy about the suggestion of the Government of India to establish supervising unions at the block and district levels. The Government of India have now modified the suggestion and said that while the existing arrangements for supervision may continue, the unions may be organised for the purpose of organisation, education and propaganda. This question is under the examination of the Co-operative bodies.

*Handloom Industries*:

Handloom Industry is another important field which is tackled on cooperative lines with success. Weavers cooperatives have now in their fold nearly 60 percent of the total looms in the State. The schemes drawn up for the development of this industry include supply of equipment and appliances to improve the techniques, opening of additional depots and emporia and grant of rebate to the extent of Rs. 35 lakhs each year to increase sales, under-taking housing schemes for the weavers etc. Establishment of Co-operative Spinning Mills is a notable achievement. The first mill at Guntakal is steadily progressing, the Neta Co-ope-

rative Spinning Mill at Hyderabad is expected to go into production shortly and the foundation has been laid by our Prime Minister for another Mill at Chirala. The calendering plant at Mangalagiri, the erection of which is nearing completion, is another special achievement in this field.

*Dairying:*

The scheme to establish medium-sized diary (Pasteurisation) plants in major municipal towns is another important co-operative activity for the development of dairying. Such schemes have already been implemented in Kurnool and Guntur while similar schemes, on a larger scale have been taken up at Nellore, Warangal and Chittoor.

*Sugar Factory:*

Let me also make a passing reference to certain other fields of Co-operative activity, not covered by the present demand, in which notable results have been achieved. I am sure my colleague, the Honorable Minister for Large Industries and Housing will furnish the Honourable members with greater details of them. We organised four new Co-operative sugar factories, composed of sugarcane growers one each at Amdalavalasa, Chodavaram, Palakol and Chittoor, towards the share capital of which Government have contributed or are contributing Rs. 20 lakhs each. These factories are expected to go into production-2 in 1960-61 season and the other two in 1961-62 season. In pursuance of the centre's liberalised policy, this Government have recommended for the licencing of four more Co-operative Sugar Factories, one each at Nizamabad, Bhimasinghi, Burugupudi and Bhimadole.

*Housing:*

A net work of 291 urban and rural housing co-operatives, covering all important cities, municipal and major Panchayat towns, are playing a useful role in providing loans for construction of houses. A sum of Rs. 50.66 lakhs in the current year and Rs. 88 lakhs during 1960-61 is provided for this purpose.

*Pregramme for 1960-61 :*

Having outlined the progress made so far as well as the important aspects of the Co-operative development programmes, Let me now indicate broadly the programme drawn up for the year 1960-61, the last year of the Second Five Year Plan. In the context of the new co-operative policy, it is inevitable to have a large programme during 1960-61, if the objectives envisaged are to be fulfilled and the base figures, fo the Third Five Year Plan, as assumed, have to stand. Of the total demand for Rs. 195.08 lakhs, a sum of Rs. 138.12 lakhs is for Plan schemes, broadly classified as follows :

| | | (Rs. in lakhs) |
|---|---|---|
| Credit | .. | 49.63 |
| Marketing | .. | 12.37 |
| Training | .. | 14.17 |
| Farming | .. | 1.89 |
| Handlooms | .. | 53 91 |
| Dairying & others | .. | 6.15 |
| | Total | 138.12 |

The non-plan provision of Rs. 56.96 lakhs represents the cost of normal staff of the Department at Headquarters and in the districts, provision for non-developmental subsidies such as registration concessions, scriptory grants to Harijan Societies, etc. In addition to the above provisions under the present demand, additional provision to the extent of Rs. 153.60 lakhs has been made under capital outlay and loans and advances for the Plan schemes relating to development of marketing, farming, handlooms, dairying, housing, etc. These demands will be presented to the House separately.

*Important Targets :*

The plan schemes drawn up for 1960–61 include the following important items of development.

(a) Organisation of 3000 new small societies so as to cover all the remaining uncovered villages, revitalisation of 3,000 more small societies and organisation of 25 credit unions in the backward districts.

(b) Increasing membership of primary agricultural credit societies to 20 lakhs representing a coverage of 40 per cent of rural families and issue of short, medium and long term loans to the tune of Rs. 31.95 crores;

(c) Construction of 39 main and 100 auxiliary godowns and setting up of 20 additional processing plants;

(d) Starting of 10 additional units for the training and education of members, so as to have two units functioning in each district;

(e) Organisation of 10 more co-operative farming societies;

(f) Provision of financial assistance to 9 labour contract and forest coupe societies and to the Federation of labour co-operatives;

(g) installation of two tobocco-re-drying plants, etc., etc.

*Demand Moved:*

I now move that the House may take up for consideration the demand for Rs. 1,95,08,700 under Co-operation. I request that the Honourable Members, while speaking on the Demand, may make constructive suggestions for securing rapid but sound development of the movement.